అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో: కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో: సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో: పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో: జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:04 సంచిక :368 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 01 - సెప్టెంబర్- 2025


## పాక్‌కు సపోర్ట్ చేసిన

# చైనాతో స్నేహమేంటి

### జిన్‌పింగ్‌తో మోదీ భేటీపై కాంగ్రెస్ ఫైర్

- భారత్, చైనా సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం నెలకొందన్న మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఫైర్
- మోదీ ప్రభుత్వం వెన్నుముక లేనట్లు ప్రవర్తించిందని విమర్శ

ఢిల్లీ : చైనాలోని తియాంజిన్?లో ఆ దేశ అధ్యక్షుడు జిన్?పింగ్, ప్రధాని మోదీ? మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలపై కాంగ్రెస్? విమర్శలు గుప్పించింది. భారత్?-చైనా సరిహద్దుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని మోదీ ప్రకటించడాన్ని తప్పుబట్టింది. చైనా బెదిరింపుల వల్ల ఇలా అన్నారని అనుకోవాలా? లేదా మోదీ సర్కార్ వెన్నెముక లేనితనం అని నిర్వచించాలా? అని ప్రశ్నించింది. "2020 జులైలో గల్వాన్? లోయలో చైనా దురాక్రమణకు పాల్పడింది. ఆ సమయంలో మన వీర జవాన్లు 20 మంది దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. దీనిని ఖండించాల్సిన మన ప్రధాని మోదీ, 2020 జూన్? 19న చైనాకు



క్లీన్ చీట్? ఇచ్చారు. వాస్తవానికి లద్ధాఖ్?లోని మన భూభాగం నుంచి చైనా వెనక్కు వెళ్లాలని మన ఆర్మీ చీఫ్? డిమాండ్ చేశారు. కానీ దీనిని సాధించడంలో మోదీ సర్కార్? పూర్తిగా విఫలమైంది. పైగా ఇప్పుడు చైనాతో సయోధ్యకు సిద్ధమైంది. ఈ విధంగా చైనా ప్రాదేశిక దురాక్రమణను చట్టబద్ధం చేసింది."
– జైరాం రమేశ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎక్స్? పోస్ట్?
పాక్?కు సాయం చేసిన చైనా మిగతా..2లో

## అభ్యర్థుల కోసం మోదీ

# 'ప్రతిభా సేతు' పోర్టల్

### 125వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రకటన




ఢిల్లీ : యూపీఎస్సీ అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా ప్రతిభా సేతు పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా యూపీఎస్సీ అభ్యర్థులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. 125వ మన్ కీ బాత్ సందర్భంగా ఈ విషయాన్ని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో స్వదేశీ వస్తువులు, ఆకస్మిక వరదలు, క్రీడలపై ప్రధాని మోదీ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. 'యూపీఎస్సీ పేరు వినే ఉంటారు. దేశంలో అత్యంత కఠినమైన పరీక్షల్లో ఒక్కటైన సివిల్ సర్వీసెస్ పరీక్షలను యూపీఎస్సీ నిర్వహిస్తుంది. అత్యంత ప్రతిభావంతులైన వేలాది మంది అభ్యర్థుల స్వల్ప తేడాతో తుది జాబితాలో చోటు కోల్పోతుంటారు. ఫలితంగా వారు వేరే పరీక్షల కోసం మళ్లీ సిద్ధం కావాల్సి ఉంటుంది. దీని వల్ల సమయం, డబ్బు రెండు కోల్పోతారు. అలాంటి వారి కోసం కొత్తగా డిజిటల్ పోర్టల్‌ను ప్రారంభించాం. దాని పేరు ప్రతిభా సేతు. ప్రతిభా సేతులో యూపీఎస్సీ నిర్వహించే పరీక్షల్లో అన్ని దశలు దాటి తుది జాబితాలో చోటు దక్కని వారి డేటా ఉంటుంది. ఈ పోర్టల్‌లో 10వేల మందికిపైగా ప్రతిభావంతులైన డేటా ఉంది. ఈ పోర్టల్ ద్వారా ప్రైవేటు సంస్థలు అభ్యర్థుల సామర్థ్యాన్ని తెలుసుకొని ఉద్యోగాలు ఇవ్వొచ్చు. మిగతా..2లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

# బీఆర్ఎస్ నేత కేటీఆర్ సవాల్

- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టాలని డిమాండ్
- 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు కోసం పోరాడాలని పిలుపు
- బీసీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శ
- తెలంగాణ సాధనలో కేసీఆర్ దీక్షను గుర్తు చేసిన కేటీఆర్
- బీసీ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు అని స్పష్టీకరణ




హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓ కీలక సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు కేంద్రం ఆమోదం పొందేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం శాసనసభలో పంచాయతీ రాజ్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. "ప్రధానికి ఐదుసార్లు లేఖ రాశానని ముఖ్యమంత్రి చెబుతున్నారు. అపాయింట్‌మెంట్లు అడగడం కాదు, చిత్తశుద్ధిని చాటుకోవాలి. నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే, రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ బిల్లు పాసయ్యే వరకు నిరవధిక నిరాహార దీక్షకు దిగాలి"

## నిజాంను మించిన శ్రీమంతుడు కావాలనేదే

# కేసీఆర్ కోరిక

- తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లను దోచుకునేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు.
- కేసీఆర్‌కు ధనాశ, దురాశ కలగడం మూలంగానే లొకేషన్ మార్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



హైదరాబాద్ : కాళేశ్వరం కమిషన్ నివేదిక పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం అసెంబ్లీలో నిర్వహించిన చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లను దోచుకునేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. ఆనాడు మహారాష్ట్రతో చర్చ జరిగింది కేవలం ప్రాజెక్టు ఎత్తు గురించే అని గుర్తుచేశారు. కావాలనే హరీష్ రావు పదే పదే తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు ఉన్నాయని చెప్పినా మీరెందుకు వినలేదని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టుకు మిగతా..2లో

## సెప్టెంబర్ 17న హైదరాబాద్

# విమోచన దినోత్సవం




- ఈసారి వేడుకలు మరింత ఘనంగా నిర్వహిస్తామని కేంద్రం ప్రకటన
- మన్ కీ బాత్'లో ఆపరేషన్ పోలోను గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ
- సర్దార్ పటేల్ చొరవతోనే నిజాం పాలన నుంచి విముక్తి
- తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరింది
- ప్రధాని వ్యాఖ్యలపై బండి సంజయ్, కిషన్ రెడ్డి హర్షం

# సెప్టెంబర్ నెలలోనూ 109 శాతం అత్యధిక వర్షాలు

### ఉత్తరాఖండ్, దక్షిణ హరియ్యాణా, ఢిల్లీ, ఉత్తర రాజస్థాన్‌లకు భారీ వర్షసూచన

### దక్షిణ, ఈశాన్య, తూర్పు, వాయవ్య భారత్‌లలో తక్కువ వర్షాలే- ఉత్తరాఖండ్‌లో నదులు ఉప్పొంగే ముప్పు



ఢిల్లీ : దేశంలో సెప్టెంబరు నెలలోనూ సాధారణం కంటే ఎక్కువ వర్షాలే కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. సాధారణంగా ఏటా సెప్టెంబరులో 167.9 మిల్లీమీటర్ల వర్షపాతం కురుస్తుంటుంది. అయితే ఈసారి అదే నెలలో సాధారణం కంటే 109 శాతం ఎక్కువ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని ఐఎండీ పేర్కొంది. మిగతా..2లో

# ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ షూటర్ల సత్తా

### తమిళ నిర్మాత, సూర్య 2డీ సంస్థ సీఈఓ రాజశేఖర్ కుమార్తె ఆంత్రాకు రెండు పతకాలు

### వ్యక్తిగత విభాగంలో కాంస్యం, టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం కైవసం

### వ్యక్తిగత విభాగంలో మూడు పతకాలూ తమిళనాడు అమ్మాయిలకే

### 2028 ఒలింపిక్స్‌లో స్వర్ణమే లక్ష్యమని తెలిపిన ఆంత్రా తండ్రి




ప్రముఖ తమిళ నటుడు సూర్యకు చెందిన '2డీ ఎంటర్‌టైన్‌మెంట్' నిర్మాణ సంస్థ సీఈఓ, నిర్మాత రాజశేఖర్ పాండ్యన్ కుమార్తె ఆంత్రా రాజశేఖర్ అంతర్జాతీయ షూటింగ్ లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కజకిస్థాన్‌లో జరిగిన 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఏకంగా రెండు పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేసింది. ఈ పోటీల్లో ఆమె ఒక స్వర్ణం, ఒక కాంస్యం గెలుచుకుంది. మిగతా..2లో






- ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం
- స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యం కావాలని పిలుపు
- ఆహ్వాన లేఖను పంపిన ఆస్ట్రేలియన్ హైకమిషన్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం దక్కింది. విద్యారంగంలో సంస్కరణల ద్వారా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు మిగతా..2లో

# ఇంటింటికీ స్మార్ట్ రేషన్ కార్డులు..

## తెనాలిలో స్వయంగా అందించిన మంత్రి నాదెండ్ల

- తెనాలి నియోజకవర్గం నందివెలుగులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా 1.46 కోట్ల కుటుంబాలకు కొత్త కార్డుల పంపిణీ లక్ష్యం
- సెప్టెంబర్ 15లోగా ఇంటింటికీ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామన్న మంత్రి నాదెండ్ల
- క్యూఆర్ కోడ్, పోర్టబులిటీ సౌకర్యాలతో ఆధునిక సాంకేతికతతో కార్డులు
- అభివృద్ధి, సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ముందుందని తెలిపిన కేంద్ర మంత్రి పెమ్మసాని
- ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల హామీని అమలు చేస్తున్నామని వెల్లడి




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 1.46 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని నందివెలుగు గ్రామంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి మంత్రులు స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 15వ తేదీలోగా ప్రతి ఇంటికీ స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్డుల ద్వారా రాష్ట్రంలోని సుమారు నాలుగు కోట్ల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు.

మొదటి పేజి తరువాయి

## మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం

ప్రవాస భారతీయులతో సమావేశమయ్యే అవకాశం ఏర్పడుతుంది. తద్వారా ఏపీ అభివృద్ధి ప్రాధాన్యతలు.. ముఖ్యంగా విద్యారంగం, నైపుణ్యాలు, పెట్టుబడులు, ఆక్వాకల్చర్, మౌలిక వసతులపై ఆస్ట్రేలియాతో చర్చించేందుకు ఈ పర్యటన దోహదం చేస్తుంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేత కేటీఆర్ సవాల్

అని కేటీఆర్ స్పష్టం చేశారు. గతంలో తెలంగాణ సాధన కోసం కేసీఆర్ ఢిల్లీ వెళ్లి, లక్ష్యం నెరవేరే వరకు తిరిగి రానని ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. "అదే తరహా పట్టుదలను రేవంత్ రెడ్డి కూడా ప్రదర్శించాలి. బీసీ బిల్లు సాధించే వరకు ఢిల్లీలోనే ఉండాలి" అని అన్నారు. 2004లోనే దేశంలో తొలిసారిగా ప్రత్యేక ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ కావాలని కేసీఆర్ డిమాండ్ చేశారని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన, చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపామని వివరించారు. బీసీ రిజర్వేషన్లపై ఐదుసార్లు మాట మార్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ఎలా నమ్ముతారని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ తీసుకురావాలని డిమాండ్ చేశారు. "42 శాతం బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌కు మేము పూర్తిగా మద్దతు ఇస్తున్నాం. కానీ చట్టాలు లొసుగులు లేకుండా ఉండాలి. లేదంటే న్యాయ సమీక్షలో అవి నిలబడవు. కేవలం ప్రకటనలు కాదు, నిబద్ధత ముఖ్యం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ షూటర్ల సత్తా

కజకిస్థాన్‌లోని షిమ్కెంట్ నగరంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఆంత్రా అద్భుత ప్రదర్శన కనబరిచింది. 'ట్రాప్ ఉమెన్ యూత్' వ్యక్తిగత విభాగంలో పోటీపడిన ఆమె కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. విశేషమేమిటంటే, ఇదే విభాగంలో స్వర్ణం, రజతం కూడా భారత క్రీడాకారిణులకే దక్కాయి. తనిష్కా సెంథిల్ కుమార్ స్వర్ణం గెలవగా, నీలా రాజా బాలు రజత పతకం సాధించారు. ఈ ముగ్గురూ తమిళనాడుకు చెందిన వారు కావడం గమనార్హం. ఇక టీమ్ ఈవెంట్‌లోనూ భారత అమ్మాయిలు సత్తా చాటారు. ఆంత్రా, తనిష్కా, నీలా కలిసికట్టుగా పోటీపడి 'ట్రాప్ ఉమెన్ యూత్ టీమ్' విభాగంలో భారత్‌కు స్వర్ణ పతకాన్ని అందించారు. ఈ విజయంపై ఆంత్రా తండ్రి రాజశేఖర్ పాండ్యన్ ఆనందం వ్యక్తం చేశారు. ఆరు దేశాల నుంచి వచ్చిన షూటర్లతో గట్టి పోటీని ఎదుర్కొని తమ కుమార్తె పతకాలు సాధించడం ఎంతో గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ పాండ్యన్ మాట్లాడుతూ, "నా కుమార్తెలలో ఒకరైనా నా ఇష్టమైన షూటింగ్‌ను కెరీర్‌గా ఎంచుకోవాలన్నది నా కల. కేవలం 17 ఏళ్ల ఆంత్రా నా కలను నిజం చేసింది. 12 ఏళ్ల వయసు నుంచే ఆమె షూటింగ్‌లో శిక్షణ తీసుకుంటోంది. భవిష్యత్తులోనూ ఇదే క్రీడలో కొనసాగాలని నిర్ణయించుకుంది" అని తెలిపారు. రాబోయే జాతీయ ఛాంపియన్‌షిప్‌తో పాటు, ఇతర పోటీలకు ఆంత్రా సిద్ధమవుతోందని, 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవం

సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఈసారి అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో చారిత్రక 'ఆపరేషన్ పోలో'ను గుర్తుచేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోయిన హైదరాబాద్ సంస్థానాన్ని ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అతి తక్కువ సమయంలోనే 'ఆపరేషన్ పోలో' ద్వారా భారతదేశంలో విలీనం చేశారని సంజయ్ గుర్తుచేశారు. ఆదివారం ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' ప్రసంగం అనంతరం కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా స్పందించారు. "సెప్టెంబర్‌లో వచ్చే హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటాం. ఆపరేషన్ పోలోలో పాలుపంచుకున్న వీరులందరినీ స్మరించుకుందాం" అని బండి సంజయ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతకుముందు, తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజల స్వేచ్ఛ కోసం సర్దార్ పటేల్ నేతృత్వంలో జరిగిన ఆపరేషన్ పోలోను, సాయుధ బలగాల ధైర్యసాహసాలను కొనియాడారు. "1947 ఆగస్టులో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ ప్రజలు మాత్రం 1948 సెప్టెంబర్ 17 వరకు వేచి చూడాల్సి వచ్చింది. నిజాం, రజాకార్ల అరాచకాలు రోజురోజుకు పెరిగిపోయాయి. త్రివర్ణ పతాకం ఎగరేయడం, 'వందేమాతరం' పలకడం కూడా ప్రాణాల మీదకు తెచ్చేది. పేదలు, మహిళలు తీవ్ర అణచివేతకు గురయ్యారు," అని ప్రధాని నాటి పరిస్థితులను వివరించారు. పరిస్థితి చేయిదాటిపోతోందని గ్రహించిన సర్దార్ పటేల్, ఈ విషయాన్ని తన చేతుల్లోకి తీసుకుని 'ఆపరేషన్ పోలో'కు రూపకల్పన చేశారని మోదీ తెలిపారు. రికార్డు సమయంలో మన సాయుధ దళాలు హైదరాబాద్‌ను నిజాం చెర నుంచి విడిపించి, భారతదేశంలో విలీనం చేశాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ ప్రసంగానికి సంబంధించిన వాయిస్ రికార్డును కూడా ప్రధాని వినిపించారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు ఎంతగానో అభినందిస్తున్నారని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కాగా, సెప్టెంబర్ 17వ తేదీని ఏటా 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా జరపాలని కేంద్ర ప్రభుత్వం గత ఏడాదే నిర్ణయం తీసుకుని, గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

## ఇంటింటికీ స్మార్ట్ రేషన్ కార్డులు.. తెనాలిలో స్వయంగా అందించిన మంత్రి నాదెండ్ల

గుంటూరు జిల్లాలో 5.85 లక్షల మందికి, ఒక్క తెనాలి నియోజకవర్గంలోనే 83 వేల మందికి ఈ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ సౌకర్యంతో కూడిన ఈ కార్డును స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు సరుకులు తీసుకున్న వివరాలు వెంటనే ప్రభుత్వానికి చేరుతాయని, దీనివల్ల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. పోర్టబులిటీ విధానం ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని మనోహర్ తెలిపారు. దీపం-2 పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని నిలబెట్టుకుంటున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా పార్టీలకు అతీతంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ దుష్ట ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. రేషన్ పంపిణీకి సంబంధించి ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫోన్ చేయవచ్చని సూచించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ రేషన్ కార్డులను అమలు చేయడం గర్వకారణమన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. రూ.4 వేల పెన్షన్, తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు, అన్నదాత సుఖీభవ ద్వారా రూ.3,175 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. అమరావతి, పోలవరం పనులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఎన్నికల ముందు నందివెలుగు గ్రామానికి రావడానికి రోడ్లు అధ్వానంగా ఉండేవని, ఇప్పుడు తాము వేసిన రోడ్లతో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.

## నిజాంను మించిన శ్రీమంతుడు కావాలనేదే కేసీఆర్ కోరిక

మహారాష్ట్ర అభ్యంతరం చెప్పలేదు. 148 మీటర్ల ఎత్తులో కట్టుకోమని మహారాష్ట్ర కూడా చెప్పింది. అయినా వినకుండా ప్రాజెక్టు లొకేషన్‌ను మార్చారు. కేసీఆర్‌కు ధనాశ, దురాశ కలగడం మూలంగానే లొకేషన్ మార్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. లక్ష కోట్లు కొల్లగొట్టాలని ప్రణాళిక వేసుకున్నారు. పొగతాగడం ఆరోగ్యానికి హానికరం అని రాసినట్లే.. ప్రాజెక్టు కడితే హానికరం, నిరుపయోగం అని అధికారులు పదే పదే చెప్పారు. అయినా కూడా వినకుండా దోచుకోవడమే లక్ష్యంగా చేసుకొని కట్టారని అన్నారు. నిజాం ప్రభువు కంటే శ్రీమంతుడు కావాలనేదే కేసీఆర్ కోరిక అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రాణహిత-చేవెళ్లలో నీళ్లు ఉన్నాయని ఉమా భారతి చెప్పారని స్పష్టం చేశారు.

## ఇకనైనా మేల్కొందాం!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ నుంచి దిగు మతులపై 50 శాతం టారిఫ్‌లు విధించడం, భారత ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బగా మారింది. రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకు శిక్షగా ఈ టారిఫ్‌లు విధించారు. మునుపటి 25 శాతం టారిఫ్‌లను రెట్టింపు చేయడం ద్వారా, అమెరికా-భారత్ వాణిజ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతులు సుమారు 87 బిలియన్ డాలర్లు ఉంటుంది. ఇందులో 55 శాతం వరకు ప్రభావితమవుతుందని ఎక్స్‌పోర్టర్ సంఘాలు అంచనా వేస్తున్నాయి.

స్థానిక రిజర్వేషన్లు అమలు చేయడానికి చట్టమే ఆమోదించాలా! ప్రత్యామ్నాయం లేదా?

పలు రంగాలపై తీవ్ర ప్రభావం

ట్రంప్ టారిఫ్‌లు భారత్‌లోని పలు రంగాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా లేబర్-ఇంటెన్సివ్ రంగాలు అత్యంత ఎక్కువగా దెబ్బతింటాయి. టెక్స్‌టైల్స్, అప్పారెల్ రంగాలకు అతి పెద్ద దెబ్బ తగులుతుంది. భారత్ నుంచి అమెరికాకు టెక్స్‌టైల్ ఎగుమతులు సుమారు 12 బిలియన్ డాలర్లు, ఇందులో మిలియన్ల మంది కార్మికులు పని చేస్తున్నారు. టారిఫ్‌లు 5.8 శాతం నుంచి 55.8 శాతానికి పెరగడంతో, కంపెనీలు లాభాలు తగ్గి, కార్మికుల ఉద్యోగాలు కోల్పోవచ్చు. ఉదాహరణకు, తిరుపూర్, బెంగళూరు ప్రాంతాల్లోని చిన్న ఫ్యాక్టరీలు ఇప్పటికే ఆర్డర్లు తగ్గుతున్నాయని రిపోర్టులు చెబుతున్నాయి. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) అంచనాల ప్రకారం, ఈ రంగంలో 5-7 లక్షల ఉద్యోగాలు ప్రమాదంలో ఉన్నాయి. జెమ్స్ అండ్ జ్యువెలరీ రంగానికి కూడా పెద్ద మొత్తంలో నష్టం జరగనుంది.

## పాక్‌కు సపోర్ట్ చేసిన చైనాతో స్నేహమేంటి

మొదటి పేజి తరువాయి

"ఆపరేషన్ సిందూర్ తరువాత పాక్ నేరుగా భారత్?పై దాడులకు దిగింది. ధీటుగా స్పందించిన భారత్?, పాక్?ను చావుదెబ్బ కొట్టింది. అయితే ఆ సమయంలో చైనా బహిరంగంగా పాకిస్థాన్?కు మద్దతు నిలిచింది. ఆయుధాలతోపాటు సాంకేతిక సహకారాన్ని అందించింది. దీనిని జిన్?పింగ్?తో భేటీ సందర్భంగా మోదీ ప్రస్తావించకపోవడాన్ని జైరాం రమేశ్ తప్పుపట్టారు. "ఆపరేషన్ సిందూర్? సమయంలో పాకిస్థాన్?కు చైనా ఫుల్? సపోర్ట్?గా నిలిచింది. ఈ విషయాన్ని 2025 జులై 4న డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్?, లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్? చాలా స్పష్టంగా చెప్పారు. ఈ అపవిత్ర కూటమిపై ప్రతిస్పందించడానికి బదులుగా, మోదీ సర్కార్? నిశ్శబ్దంగా ఉండిపోయింది. ఇప్పుడు చైనా పర్యటనలో ఉన్న మోదీ, కనీసం దానికి గురించి మాట్లాడలేదు. చైనా దుర్మార్గపు చర్యలను ఖండించాల్సిన మోదీ, అలా చేయకుండా, చిరునవ్వుతో జిన్?పింగ్?తో కరచాలనం చేశారు" అని జైరాం రమేశ్ విమర్శించారు.

### ఆ చైనా ప్రాజెక్టుతో భారత్?కు ఎంతో నష్టం!

"చైనా యార్లుంగ్ త్సాంగ్పో నదిపై భారీ జలవిద్యుత్? ప్రాజెక్టు నిర్మించనున్నట్లు ప్రకటించింది. దీని నిర్మాణం పూర్తయితే భారత ఈశాన్య రాష్ట్రాలపై చాలా దుష్ప్రభావం పడుతుంది. దీనిపై కూడా మోదీ ఒక్క మాట మాట్లాడలేదు. చైనా ఉత్పత్తులు భారత్?లోకి ఎలాంటి నియంత్రణ, అడ్డంకులు లేకుండా వచ్చి పడుతున్నాయి. దీని వల్ల మన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్?ఎంఈ) తీవ్రంగా నష్టపోతున్నాయి. వీటిపైనా మోదీ సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.?

### ఇదేనా దౌత్యం అంటే?- మోదీపై ఆప్? విమర్శలు

మరోవైపు ప్రధాని మోదీ చైనా పర్యటనపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్?) విమర్శలు గుప్పించింది. చైనా ఆక్రమించిన భూమిని తిరిగి భారత్?కు అప్పగించాలని మోదీ కోరాలని డిమాండ్ చేసింది. "రక్తం, నీరు కలిసి ప్రవహించలేవు అని ప్రధాని మోదీ అన్నారు. ఆ మాటలను నేను మళ్లీ గుర్తు చేయాలని అనుకుంటున్నాను. చైనా గల్వాన్? లోయలో మన సైనికులపై దాడి చేసింది. మన సైనికులను చంపి, మన భూభాగాన్ని స్వాధీనం చేసుకుంది. ఆ భూమి ఇప్పటికీ చైనా అధీనంలోనే ఉంది. కానీ మోదీ సర్కార్ దీనిని అంగీకరించడం లేదు. మొదట మోదీ, మన భూమిని మనకు అప్పగించమని చైనాను అడగాలి. కానీ మోదీ అలా చేయడం లేదు. అమెరికాతో కలిసి ఉండలేకపోతున్నాం కనుక, చైనాతో కలిసి ఉండాలని ప్రయత్నిస్తున్నారు. ఇదేనా అంతర్జాతీయ దౌత్యం అంటే?" అని ఢిల్లీ ఆప్? అధ్యక్షుడు? సౌరభ్? భరద్వాజ్? విమర్శించారు.

### పాజిటివ్ డైరెక్షన్‌లో భారత్?- చైనా సంబంధాలు

ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణపై దృష్టి కేంద్రీకరించారు. అందుకే 'పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వం ఆధారంగా చైనాతో ద్వైపాక్షిక సంబంధాలు ముందుకు తీసుకెళ్లడానికి భారత్? కట్టుబడి ఉందని ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్?పింగ్?కు స్పష్టం చేశారు. సరిహద్దు నిర్వహణపై కూడా భారత్, చైనా ప్రత్యేక ప్రతినిధుల మధ్య ఏకాభిప్రాయం ఉందని మోదీ స్పష్టం చేశారు. గతేడాది కజాన్?లో జరిగిన చర్చల తర్వాత భారత్?, చైనా సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం నెలకొంది అని పేర్కొన్నారు. గల్వాన్ ఘర్షణల తరువాత భారత్?-చైనా ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించడానికి ఇరువురు నేతలు విస్తృత చర్చలు జరిపిన సందర్భంగా ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. తరువాత షాంఘై సహకారం సంస్థ (ఎస్?సీఓ)కు చైనా విజయవంతంగా అధ్యక్షత వహించినందుకు జిన్?పింగ్?కు అభినందనలు తెలిపారు.

## సెప్టెంబర్ నెలలోనూ 109 శాతం అత్యధిక వర్షాలు

మొదటి పేజి తరువాయి



అయితే ఈశాన్య భారత్, తూర్పు భారత్, దక్షిణ భారత్, వాయవ్య భారత్‌లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షాలే పడొచ్చని తెలిపింది. దేశంలోని మిగతా ప్రాంతాల్లో సాధారణ స్థాయిలో, సాధారణాన్ని మించిన స్థాయిలో వానలు పడే అవకాశాలు ఉన్నాయని చెప్పింది. ఆదివారం ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్రా ఈ వివరాలను వెల్లడించారు. సెప్టెంబరులో ఉత్తరాఖండ్, దక్షిణ హరియాణా, ఢిల్లీ, ఉత్తర రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చన్నారు ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్రా. దీనివల్ల ఆకస్మిక వరదలు సంభవించి, కొండచరియలు విరిగిపడి జనజీవనం స్తంభించే ముప్పు ఉంటుందని ఆయన తెలిపారు. చాలావరకు నదుల జన్మస్థానం ఉత్తరాఖండ్ రాష్ట్రంలోనే ఉందని, భారీ వర్షాల వల్ల ఈ నదులు ఉప్పొంగి సమీపంలోని నగరాలు, పట్టణాల్లో వరదను సృష్టించే ముప్పు ఉందన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని మహానది ఎగువ పరివాహక ప్రాంతానికి భారీ వర్ష సూచన ఉందని మృత్యుంజయ్ మోహపాత్రా చెప్పారు.

### సెప్టెంబరులో టెంపరేచర్స్ ఇలా ఉండొచ్చు

భారత్‌లో 1980 సంవత్సరం నుంచి ఏటా సెప్టెంబరులో కురిసే వర్షపాతం క్రమంగా పెరుగుతోందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్రా తెలిపారు. అయితే 1986, 1991, 2001, 2004, 2010, 2015, 2019 సంవత్సరాల సెప్టెంబరు నెలల్లో తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. సెప్టెంబరులో పశ్చిమ మధ్య భారత్, వాయవ్య భారత్, దక్షిణ భారత్‌లలోని చాలా ప్రాంతాల్లో నెలవారీ సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిలో, సాధారణం కంటే తక్కువ స్థాయిలో ఉండొచ్చని ఆయన తెలిపారు. తూర్పు మధ్య భారత్, తూర్పు భారత్, ఈశాన్య భారత్, వాయవ్య భారత్‌లోని పలు ప్రాంతాలు, పశ్చిమ తీర ప్రాంతాలలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువ స్థాయుల్లో ఉండొచ్చన్నారు.

### భారత్‌లో ఆగస్టులో 268.1 మి.మీ వర్షపాతం

ఆగస్టు నెలలో భారతదేశంలో మొత్తం 268.1 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసిందని ఐఎండీ తెలిపింది. ఇది సాధారణం కంటే 5 శాతం ఎక్కువ. గత 3 నెలల్లో (జూన్ - ఆగస్టు) మన దేశంలో అత్యధికంగా 743.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వ్యవధిలో సాధారణం కంటే 6 శాతం ఎక్కువ వానలు పడ్డాయి.

### దక్షిణ భారత్‌లో గత మూడు నెలల్లో ఇలా

దక్షిణ భారతదేశంలో ఆగస్టు నెలలో ఇప్పటివరకు 250.6 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసిందని ఐఎండీ వెల్లడించింది. సాధారణం కంటే ఇది దాదాపు 31 శాతం ఎక్కువ. 2001 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఏటా ఆగస్టు నెలల్లో దక్షిణాదిలో కురిసిన 3వ అత్యధిక వర్షపాతం ఇదే. 1901 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఆగస్టు నెలల్లో దక్షిణాదిలో కురిసిన 8వ అత్యధిక వర్షపాతం ఇదే. దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ఏడాది జూన్ 1 నుంచి ఆగస్టు 31 మధ్యకాలంలో (గత 3 నెలల్లో) మొత్తం 607.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఏటా ఇదే మూడు నెలల వ్యవధిలో నమోదయ్యే సాధారణ వర్షపాతం (556.2 మిల్లీమీటర్లు) కంటే ఇది దాదాపు 9.3 శాతం ఎక్కువ.

### వాయవ్య భారత్‌లో కుండపోత వర్షాలు

భారత్‌లోని వాయవ్య ప్రాంతంలో ఆగస్టులో 265 మి.మీ వర్షపాతం కురిసిందని ఐఎండీ పేర్కొంది. 2001 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఆగస్టు నెలలో ఈ ప్రాంతంలో కురిసిన అత్యధిక వర్షపాతం ఇది. 1901 తర్వాత ఆగస్టులో కురిసిన 13వ అత్యధిక వర్షపాతం ఇది. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఆగస్టు 31 వరకు ప్రతినెలా వాయవ్య భారత్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతమే నమోదైంది. జూన్‌లో 111 మి.మీ, జులైలో 237.4 మి.మీ, ఆగస్టులో 265 మి.మీ వర్షం కురిసింది. జూన్ 1 నుంచి ఆగస్టు 31 మధ్య మొత్తం 614.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ మూడు నెలల వ్యవధిలో వాయవ్య భారత్‌లో సాధారణంగా 484.9 మి.మీ వర్షపాతమే నమోదవుతుంటుంది. అయితే ఈఏడాది మాత్రం 27 శాతం ఎక్కువ వానలు కురవడం గమనార్హం.

ఎక్కువగా ప్రభావితమైంది హిమాలయ రాష్ట్రాలే

వాయవ్య భారత్‌లో భారీ వర్షాల వల్ల హిమాలయ రాష్ట్రాలే ఎక్కువగా ప్రభావితం అయ్యాయని ఐఎండీ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. కుండపోత వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. నదులు పొంగిపొర్లడంతో సాగునీటి ప్రాజెక్టులు నిండిపోయాయి. దీంతో ప్రాజెక్టుల సమీపంలోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు అయ్యాయి. ఫలితంగా అక్కడ నివసించే లక్షలాది మంది నిరాశ్రయులు అయ్యారు. వేల హెక్టార్లలో వ్యవసాయ భూములు నీటమునిగాయి.

## అభ్యర్థుల కోసం మోదీ 'ప్రతిభా సేతు' పోర్టల్

మొదటి పేజి తరువాయి

ఈ పోర్టల్ ద్వారా ఇప్పటికే వందలాది మంది అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### స్వదేశీ వస్తువుల ఉపయోగించాలని మోదీ పిలుపు

అమెరికా సుంకాల వేళ ప్రధాని నరేంద్ర మోదీ స్వదేశీ మంత్రాన్ని ఎత్తుకున్నారు. రానున్న రోజుల్లో వరసుగా పండుగలు ఉండటంతో ప్రతిఒక్కరు స్వదేశీ వస్తువులనే వినియోగించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు జీవిత ప్రయాణంలో వినియోగించే ప్రతీది స్వదేశీగా ఉండేటట్టు చూసుకోవాలని సూచించారు. 'ఈ సమయంలో దేశం మొత్తం గణేశ్ ఉత్సవాలను జరుపుకుంటోంది. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో మరిన్ని వేడుకలు జరుపుకోనున్నాం. ఈ పండుగల నడుమ స్వదేశీ మంత్రాన్ని మరవద్దు. భారత్‌లో తయారైన వస్తువులనే బహుమతులుగా ఇవ్వండి. దేశంలో ఉత్పత్తి అయిన వస్త్రాలనే ధరించండి. భారత్‌లో తయారైన వస్తువులతోనే ఇళ్లను అలంకరించండి. జీవిత ప్రయాణంలో వినియోగించే ప్రతీది స్వదేశీగా ఉండేటట్టు చూసుకోండి. స్వదేశీ అని గర్వంతో ఎలుగెత్తి చాటండి. ఇదే



స్ఫూర్తితో మనం ముందుకెళ్లాలి. మన మంత్రం వోకల్ ఫర్ లోకల్. మన మార్గం ఆత్మనిర్భర్ భారత్. మన లక్ష్యం వికసిత్ భారత్' అని నరేంద్ర మోదీ అన్నారు.

### భారీ వర్షాలు, వరదలపై ఆందోళన

ఇక దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, వరదలపై ప్రధాని మోదీ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తులు దేశాన్ని పరీక్షిస్తున్నాయని అన్నారు. పలు రాష్ట్రాల్లో భారీ వరదలు కారణంగా చాలా మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అనేక మంది నిరాశ్రయులయ్యారని అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ సైన్యం, ఎన్?డీఆర్ఎఫ్, ఎస్?డీఆర్ఎఫ్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగించారని కొనియాడారు. అలాగే వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ముందుకు దూసుకెళ్తున్న జమ్మూకశ్మీర్

జమ్మూకశ్మీర్‌లో ప్రకృతి విపత్తు సంభవించినా అనేక విషయాల్లో ముందుకు వెళ్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఇటీవల శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో నిర్వహించిన ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ గురించి ప్రస్తావించారు. దేశ్యాప్తంగా 800 మందికి పైగా అథ్లెట్లు ఇందులో పాల్గొన్నారని, పురుషులతో సమానంగా మహిళా అథ్లెట్లు కూడా ఇందులో ప్రతిభ చూపారన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా కశ్మీర్‌లోని పుల్వామాలో తొలి డే అండ్ నైట్ మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. దేశం మార్పువైపు పయనిస్తోందనడానికి ఇవి ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు.

## పచ్చి మిరపకాయలు తింటున్నారా?



పచ్చి మిరపకాయలు కేవలం రుచికి కారంగా మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి ఎ, సి విటమిన్లతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు చర్మాన్ని ఆరోగ్యంగా, కంటి చూపును మెరుగుపరుస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో పచ్చి మిరపకాయలను ఆహారంలో తగిన మోతాదులో చేర్చుకోవడం ద్వారా అద్భుతమైన ప్రయోజనాలను సులభంగా పొందవచ్చంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! యాంటీఆక్సిడెంట్లు : పచ్చి మిరపకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ సమ్మేళనాలు వృద్ధాప్య ఛాయలను తగ్గించి, అనేక దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని పేర్కొన్నారు. పచ్చి మిరపకాయలలో ఎ, బి2, బి3, బి6, బి9, సి, ఇ విటమిన్లు ఉంటాయని, విటమిన్ సి అనేది బలమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉండి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్‌ను నుంచి రక్షణ కల్పిస్తుందని అధ్యయనంలో పేర్కొంది. క్యాన్సర్ నివారిణిగా : ఇందులో శక్తివంతమైన సహజ రసాయనాలు ఉంటాయని, ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. అంతేకాకుండా శరీరంలోని హానికరమైన కణాల పెరుగుదలను క్యాప్సైసిన్ ఆపుతుందని, కొన్ని రకాల కణాలను నాశనం చేస్తుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. రొమ్ము, కడుపు, పెద్దప్రేగు క్యాన్సర్ కణాలపై ఈ ప్రభావం కనిపించిందని పేర్కొన్నారు.

### ఇలా చేస్తే గుండె జబ్బుల ముప్పు తగ్గుతుందట!

బరువు అదుపులో : పచ్చి మిరపకాయలు జీవక్రియను వేగవంతం చేసి, ఎక్కువ కేలరీలు ఖర్చయ్యేలా చేస్తాయని, ఇందులో ఉండే క్యాప్సైసిన్ అనే సమ్మేళనం కొవ్వును కరిగించడంతో పాటు కొవ్వు నిల్వలు ఏర్పడకుండా నిరోధిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇవి కడుపు నిండిన అనుభూతిని ఎక్కువసేపు కలిగించడం వల్ల అతిగా తినకుండా ఉంటామని, తద్వారా ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి తోడ్పడుతుందని వివరించారు. గుండె ఆరోగ్యానికి : పచ్చి మిరపకాయలు రక్త ప్రసరణను మెరుగుపరచడం, రక్తం గడ్డకట్టడాన్ని నివారించడం, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇవి రక్తనాళాలలోని ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయని, తద్వారా గుండె సమస్యల ప్రమాదం తగ్గుతుందని పేర్కొన్నారు. షుగర్ అదుపులో : కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియను నెమ్మదించడంతో పాటు ఇన్సులిన్ ఉపయోగాన్ని మెరుగుపరుస్తుందంటున్నారు. దీనివల్ల శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకుంటుందని, తద్వారా రక్తంలో గ్లూకోజ్ అదుపులో ఉంటుందని పేర్కొన్నారు. మిరపకాయల ద్వారా బరువు తగ్గడం అనేది ఇన్సులిన్ మెరుగైన నియంత్రణ ఫలితంగా కూడా ఉంటుంది. ఇది బరువు నిర్వహణకు మద్దతతో పాటు ఊబకాయం, మధుమేహం, హృదయ సంబంధ రుగ్మతలు వంటి వ్యాధుల చికిత్సకు సానుకూల ప్రభావాలను కలిగి ఉంటుందని %చీఫ్ఙశీఞశ్రీ అధ్యయనంలో పేర్కొంది. నొప్పిని తగ్గిస్తుంది : పచ్చి మిరపకాయల్లో సహజ యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయని, ఇవి కొన్ని సూక్ష్మజీవుల నుంచి రక్షణ ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇవి సహజ నొప్పినివారిణిలా పనిచేస్తాయని, ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఉపశమనం కలిగించవచ్చని పేర్కొన్నారు. పచ్చి మిరపకాయలను మితంగా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. కానీ, అధికంగా తీసుకుంటే అలర్జీలు లేదా జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తవచ్చని హెచ్చరిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కొత్తపల్లి ఎఫ్ఎన్ కెనాల్ మరమ్మతులు చేపట్టాలి

## నష్టపోయిన పంటపొలాలను పరిశీలించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి




**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు,వరద ఉధృతికి,కోతకు గురైన రోడ్లను, ఫతేనహర్ కెనాల్, చెరువు కాల్వలను,నీట మునిగిన పంట పొలాలను ఆదివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎం పద్మా దేవేందర్ రెడ్డి పరిశీలించారు. భారీ వరదలకు కొత్తపల్లి ఫతేనహార్ కెనాల్ తెగిపోయిందన్నారు. భారీగా ఇసుక మేటలు పొలాల్లోకి వెళ్లి తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. దెబ్బతిన్న కెనాల్ ను నేటి వరకు ఏ అధికారులు సందర్శించలేదని విమర్శించారు. తక్షణమే అధికారులు పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ ను పద్మాదేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. పద్మ వెంట బిఆర్ఎస్ నాయకులు టి సోములు, జి విష్ణువర్ధన్ రెడ్డి,కుమ్మరి జగన్,పి విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీనివాస్, మనోహర్,దుర్గయ్య, కిష్టగౌడ్,తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# కరచర్ల నర్సింలు గౌడ్ - భరత్ గౌడ్ లను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు




**అక్షరవిజేత,పాపన్నపేట :** ఏడుపాయల మాజీ ఛైర్మన్ కరచర్ల నర్సింలు గౌడ్ మాతృమూర్తి మాజీ సర్పంచ్ భూదేవి మరణం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లిహన్మంతరావు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం నాగసానిపల్లి లోని వారి నివాసానికి మైనంపల్లివెళ్లి కరచర్ల నర్సింలు గౌడ్- భరత్ గౌడ్ లను పరామర్శించారు. నాగసానిపల్లి గ్రామంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను హన్మంతరావు పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి చర్యలు చేపట్టాలని కోరారు. మైనంపల్లి హన్మంతరావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ప్రభాకర్ రెడ్డి,పి ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, బెజగం రవీందర్, రవి, సిరాజ్, పాపన్నపేట నరేందర్ గౌడ్, తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# వరదల వల్ల నష్టపోయిన వారిని ఆదుకుంటాం

## ప్రభుత్వానికి నివేదించి నష్టపరిహారం ఇప్పిస్తా
## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు




**అక్షరవిజేత,పాపన్నపేట :** వర్షాలు వరదలతో అతలాకుతలమవుతున్న ప్రజలకు- రైతులకు అండగా ఉండి నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. ఆదివారం పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ తదితర గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. మైనంపల్లి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, పి ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఉచిత వైద్య సేవలు,వాలంటరీ రక్తదానం,అన్న ప్రసాదం వితరణ ఘనంగా నిర్వహించిన ఓ సిటీ గణపతి ఉత్సవ కమిటీ




**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** ఓరుగల్లు అనగానే గుర్తొచ్చే పేరు ఓ సిటీ ఆదివారం రోజున ఓసిటి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు బన్ను హాస్పిటల్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాలంటరీ రక్తదానం జరిగింది అన్నప్రసాద వితరణ మహా అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య విషయంలో అన్ని రకాల ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకొని అన్న ప్రసాదం స్వీకరించి తిరిగి వెళ్ళిన కాలనీ వాసులు భక్తులు. ఈ కార్యక్రమాన్ని అన్ని విధాల సక్రమంగా నిర్వహించిన ఓ సిటీ కాలనీ ప్రెసిడెంట్ సొల్లేటి శ్రీధర్ రెడ్డి, దొంతల సంతోష్ దయ్యాల ప్రభాకర్, తోట కరుణాకర్, గిరిధర్ కుమార్ మిల్స్ కాలనీ పోలీస్ అధికారులు, మెడికవర్ హాస్పిటల్ , బన్ను హాస్పిటల్ సిబ్బంది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతు ఈ కార్యక్రమం మహా ఘనంగా భక్త మహాశయులకు ఎటువంటి ఆటంకం లేకుండా విజయవంతం జరగడానికి సహకరించిన వారందరికీ ఉత్సవ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# బస్సు ఢీకొని భార్య మృతి రక్తస్రావంలో విలవిల్లాడిన భర్త

## గాయపడిన బాధితుడిని స్వయంగా ఆసుపత్రికి చేర్చిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

**అక్షర విజేత ఖమ్మం:-** ఒక క్షణం ఆలస్యం, ఒక వాహన నిర్లక్ష్యం %-% ఒక చిన్న కుటుంబాన్నే శోకసంద్రంలో ముంచింది. ఆదివారం సాయంత్రం రఘునాధపాలెం మండలం వెంకటాయపాలెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం భయంకర దృశ్యాలకు వేదిక అయింది. ఏన్కూర్ మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు తన భార్య లక్ష్మితో కలిసి టూవీలర్‌పై స్వగ్రామానికి బయల్దేరారు. అయితే వెనకనుంచి అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో కుటుంబం జీవితాలు క్షణాల్లో మారిపోయాయి. బస్సు టైరుకింద కొట్టుకుపోయిన లక్ష్మి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. రక్తపు మడుగు లో విలవిల్లాడుతూ పడిన వెంకటేశ్వర్లు, కళ్లముందే శ్వాస ఆపేసిన తన భార్యను చూసి వేదనతో కేకలు వేస్తూ కన్నీటి భరితంలో మునిగిపోయారు. ఆ దృశ్యం చూసిన ప్రత్యక్ష సాక్షులు సైతం క్షణం మాటరాలేక స్థబ్ధులయ్యారు. ఇదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఘటనను గమనించారు. ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా వాహనం ఆపి గాయపడిన వెంకటేశ్వర్లను సాంత్వనపరచారు. వెంటనే



పోలీసులకు సమాచారమిచ్చి, 108 అంబులెన్స్‌కు కాల్ చేసి, గాయపడిన బాధితుడిని తనే స్వయంగా ఆసుపత్రికి చేర్చారు. రక్తంతో తడిసిన ఆయనకు ప్రథమ చికిత్స అందేలా క్షణక్షణం పర్యవేక్షిస్తూ, ధైర్యం చెప్పడం మానవీయతకు నిదర్శనమైంది. ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని సేకరించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. “ఒకరి నిర్లక్ష్యం వల్ల అమాయక కుటుంబాలు ఎన్ని ప్రాణాలు కోల్పోవాలి?” అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ 2025 అవార్డు అందుకున్న కొర్ర కిషన్ నాయక్

## శ్రీ విఘ్నేశ్వర ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎక్సలిసివే వరల్డ్ బుక్ అవార్డు

**అక్షరవిజేత. దేవరకొండ :** సమాజంలో సమాచార హక్కు చట్టం పై ప్రజలు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం మరింత పెరిగిందని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. హైదరాబాదులో శనివారం నాడు సుందరయ్య విజ్ఞాన కళాభవన్లో శ్రీ విఘ్నేశ్వర ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ అడిషనల్ డీసీపీ తేజావత్ రామదాసు సినీ హీరోలు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం కొత్త తండా కు చెందిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ చేసిన సేవలను గుర్తించి బ్రహ్మాండ సినిమా హీరో చేతుల మీదుగా ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ 2025 అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజల




కోసమే రూపొందించబడిన ఆర్టిఐ పై ప్రజలలో మరింత మేలుకొలుపును పెంపొందించే దిశగా ముందుకు వెళుతున్న క్రమంలో ఇలాంటి అవార్డు ను అందించడం శుభ తరుణమని వారన్నారు. ఈ అవార్డు అందుకోవడంతోపాటు మరింత బాధ్యత పెరిగిందని ప్రజలు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టంలో ప్రశ్నించే అధికారం ఉందని ప్రజలు ప్రభుత్వ అధికారులు పనితీరులోనీ ప్రజల స్వంతమైన చట్టపరమైన అంశాలను ప్రజలు ఉపయోగించుకోవాలని వారు కోరారు. రానున్న రోజులలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అవగాహన కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నామని ప్రజలు సమాజం పట్ల బాధ్యత కలిగిన యువకులు ముందుకు రావాలని వారు తెలిపారు.




# భూ వివాదంలో గొడ్డలతో దాడి

**ఒకరు మృతి, మరో నలుగురు పరిస్థితి విషమం.**
**అధికార పార్టీకి చెందిన నేత అండదండలతోనే హత్య అంటూ ఆరోపణ**





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో భూవివేదంలో గొడ్డెళ్ళతో దాడిలో ఒకరి మృతి మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకెళ్తే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం పరిధిలో ఓ భూవివాదంలో గొడ్డలితో దాడి చేసిన ఘటన, ఈ నేపథ్యంలో బాలరాజ్ (36) అనే వ్యక్తి దాడి జరగడంతో ఇబ్రహీంపట్నంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ దాడి చేయడంతో మరో నలుగురు పరిస్థితి విషమంగా ఉంది, వీరంతా దండుమైలారం గ్రామానికి చెందిన వారే ఇరువర్గాల మధ్యన ఘర్షణలో గాయపడ్డ వాళ్ళు మంజుల, ప్రమీల, పావని మరొక వ్యక్తికి పరిస్థితి విషమంగా ఉంది, మృతుడి సోదరుడు ధనరాజ్ ఈ విషయంపై గతంలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈసీ శేఖర్ గౌడ్ ఇతర కాంగ్రెస్ నేతల ప్రమేయంతోనే ఈ ఘటన జరిగిందని తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి వద్దకి మృతదేహాన్ని సొంత గ్రామం దండుమైలారం తరలించే క్రమంలో మృతుడి బంధువులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

# జన్మదినం సందర్భంగా పలు గణేష్ మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు



బాణాల లక్ష్మణ్






**అక్షర విజేత ఖమ్మం :** సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్, బీసీల ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాణాల లక్ష్మణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని పలు గణేష్ మండపాల వద్ద ఈరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను బాణాల అనిత లక్ష్మణ్ దంపతులు నిర్వహించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు యువకులు పలు ప్రాంతాల్లో కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు,పేరునా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నానని, తన పట్ల మీరు చూపిస్తున్న ప్రేమ,ఆప్యాయతలకు తగ్గట్టుగా మరింత కష్టపడి పనిచేస్తానని , మీరు తలెత్తుకుని గర్వ పడేలా నా ప్రతి చర్యా ఉంటుందని, మీ అందరి ఆశీర్వాదం, దయ తో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి మీ చేత శభాష్ అనిపించుకుంటానని అన్నారు.

# అమ్మోరు తోట కాలనీలో అన్నవితరణ కార్యక్రమం.

## గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహణ.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నందివనపర్తి గ్రామం అమ్మోరు తోట కాలనీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహిస్తుంటారు. నవరాత్రుల ఉత్సవాల భాగంగా ప్రతిష్టించిన గణనాథుడి మండపం వద్ద గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మూడేడ్ల వెంకటరెడ్డికి శాలుతో కాలనీ వాసులు సత్కరించారు. ఈ సందర్భంగా మాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం, క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెర్ర శ్రీశైలం, షాహిద్, భూపతి రామకృష్ణ, పెరుమల్ల విక్రమ్, వంశీ, శెట్టిమళ్ళ శ్రీకాంత్, శ్రీనాథ్, పంబాల మధుకర్, శివాజీ, తెలగమళ్ళ రాజేందర్, ప్రశాంత్, కర్ణాకర్, శివ, అఖిల్(మిట్టు), గుండె మధు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జింకలగుడిశ గ్రామ సమస్యలను పరిష్కరించాలి

## సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు డిమాండ్

## గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమస్యల సర్వే పరిష్కారం కోసం రాస్తారోకో నిరసన.





**అక్షర విజేత వైరా:-** జింక గుడిసె గ్రామ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం సిపిఎం వైరా మండలపార్టీ , గ్రామ శాఖ ఆధ్వర్యంలో జింకలగుడిశ గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వే చేయడం జరిగింది . అనంతరం వైరా మధిర రోడ్ పై జింకలగుడిస గ్రామం వద్ద సమస్యలపై రాస్తారోకో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎక్కువ మంది కడు నిరుపేదలు ఉన్న గ్రామం, అభివృద్ధిలో కూడా వెనకబడి ఉన్న గ్రామం జింకలగుడిశ. ఇట్టి గ్రామంలో అనేక ప్రజా సమస్యలు సర్వే బృందం దృష్టికి వచ్చాయి అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు , వితంతు, వికలాంగు పెన్షన్లకు అర్హులై ఉండి రాని వారు చాలామంది ఉన్నారని సర్వేలో తేలింది. వికలాంగు డైన షేక్ లాల్ పాషా రేకుల కింద నివసిస్తున్నాడు. అతనికి ఇందిరమ్మ ఇల్లు రాలేదు, అదేవిధంగా వితంతువైన షేక్ హుస్సేన్ బి రేకులు కింద నివాసం ఉంటుంది. ఆమెకు ఇందిరమ్మ ఇల్లు రాలేదు. వీరే గాక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, వితంతు, వికలాంగు పెన్షన్లు రాని అర్హులైన వారు చాలామంది ఉన్నారని అన్నారు. ప్రాధాన్యత పరంగా చూస్తే గ్రామంలో వికలాంగులు, వితంతవులకు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వ కుండా ఆర్థికంగా ఉన్నవారికి పార్టీ అనుకూలంగా ఉన్నవారికి మంజూరు చేశారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ అధికారులు గ్రామంలో సందర్శించి అర్హులను గుర్తించి అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక వర్షం వచ్చినప్పుడు ఇండ్ల మధ్యలోంచి డ్రైనేజీ నీటి ప్రవాహం కారణంగా అనేక ఇల్లు వరద తాకిడికి గురవుతున్నాయని అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదేవిధంగా గ్రామంలో సీజనల్ వ్యాధులు మూలంగా టైఫాయిడ్ మలేరియా జ్వరాల బారిన పడ్డారని అన్నారు. గ్రామంలో వెంటనే పారిశుధ్యం మెరుగుపరచాలని , గ్రామంలో హెల్త్ క్యాంపులు పెట్టి ప్రజలందరికీ ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గ్రామంలోని సమస్యలు పరిష్కారం జరగాలంటే జింకలగుడిశ గ్రామాన్ని గ్రామపంచాయతీ గా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గ్రామంలో గల ప్రజా సమస్యలన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలందరినీ సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, సిపిఎం మండల నాయకులు షేక్ బిలాల్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి షేక్ ఖాసిం, షేక్ లాల్ భాష, షేక్ కరీం, చిన్న అలావలి, షేక్ రైమాబి, షేక్ చాంద్బి, షేక్ సైదాబీ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీ నుంచి ప్రజల దృష్టి మరల్చే బీజేపీ కుటిల నీతిని ఎండగట్టి తీరుతాం

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

## తీవ్రంగా కండించిన శ్రీజ్యోతి భీంభరత్

**అక్షర విజేత,చేవెళ్ల :** బీహార్ ఎన్నికల్లో 65 లక్షల మంది ఓట్లను దొంగిలించిన వాస్తవాన్ని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సాక్ష్యా ధారాలతో దేశ ప్రజలకు వివరిస్తున్న నేపథ్యం లో ఆయన కు మద్దతుగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు సునీత రావు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త ప్రజానీకానికి దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఓట్ చోరీ నీ వివరించడానికి ఇచ్చిన పిలుపు మేరకు శాంతి యుతంగా అవగాహన, మరియు కేంద్ర ఎన్నికల సంఘం కుటిల నీతి కి వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమానికి భయపడిన బీజేపీ కేంద్ర రాష్ట్ర నాయకులు తమ కుట్రను ప్రజలకు ప్రజాస్వామ్య పద్ధతిలో తెలియ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నుంచి తెలంగాణా ప్రజల దృష్టి మళ్లించడానికి, రాష్ట్రం లో శాంతి భద్రతలు భంగం కలిగే అదే రోజు పోటీ ధర్నా కార్యక్రమాలు చేపట్టిన బీజేపీ కుట్రను రంగారెడ్డి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ఖండించారు. శాంతి భద్రతల సాకు చూపి తనను ఇతర నాయకులను అక్రమ గృహ నిర్బంధం చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని , రాజ్యాంగాన్ని కాపాడే కాంగ్రెస్ కి, ప్రజాస్వామ్యాన్ని , రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే బీజేపీ నియంత పోకడలకు మధ్య జరిగే ధర్మ పోరాటమని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి వాళ్ల హక్కులను కాపాడే కాంగ్రెస్ కు, గుప్పెడు దోపిడీ దారుల కు దేశ సంపదను తాకట్టు పెట్టే బీజేపీ కి జరుగుతున్న పోరాటంగా జ్యోతి భీమ్ భరత్ అభివర్ణించారు. బీజేపీ చేస్తున్న ఓట్ చోరీ నీ తమ అధినేత రాహుల్ గాంధీ సాక్ష్యా దారాలతో ప్రజల ముందుకు తెచ్చి సిగ్గులేని బీజేపీ దొంగతనాన్ని ప్రజలకు బట్టబయలు చేసి, దేశ ప్రజలను జాగురూకులను చేస్తున్న పోరాటానికి, తనతో సహా తెలంగాణ మహిళా కాంగ్రెస్ చివరి వరకు పోరాడుతుందని తెలిపారు, ప్రజాపోరాటం నుంచి వచ్చిన తనకు అక్రమ నిర్బంధాలు కొత్తేమీ కాదని వీటికి తాను భయబడకుండా కార్యకర్తలను, ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ను సమాయత్తపరుస్తానని, అందుకు ప్రజాస్వామ్య వాదులు కూడా వచ్చి తనలాంటి వారిపై శాంతి భద్రత ల పేరుతో జరుగుతున్న అక్రమ గృహ నిబంధాలను వ్యతిరేకించి, బీజేపీ చేస్తున్న కుట్రను ఎండగట్టాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ పత్రికా ముఖంగా తన గృహ నిర్బంధం నుండి పిలుపునిచ్చారు.




# పాపన్నపేటలో మార్కండేయ గణేష్ మండపం వద్ద అన్నదానం





**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేటలోని మార్కండేయ గణేష్ ఉత్సవ మండలి వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వళ్ళందేశి ఉదయ్ కిరణ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పద్మశాలి కులస్తులు కోడుపాక శివశంకర్, తూర్పు నాగేశ్వర్, పడిగే కృష్ణ, మధునాల అరవింద్, బీకొండ సాయికిరణ్, పల్లె సంగమేశ్వర్, కొడుపాక వెంకటేశం, పల్లె రాములు, బికొండ సంతోష్,పల్లె లక్ష్మణ్, తూర్పు రాజు, వళ్ళందేశి శివకుమార్, అచ్చుకట్ల మహేష్, పల్లె రాజు, పడిగే శ్రీకాంత్, కోట యాదగిరి, వళ్ళందేశి మునిందర్, దాసరి యాదయ్య, జూకంటి సంగయ్య పద్మశాలీలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మట్టి గణపతి మహా గణపతి ౦ డాక్టర్ దేశబోయిని నర్సింలు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ హరి పంతులు, ఆలయ కమిటీ, గ్రామస్థుల ఆధ్వర్యంలో మట్టి గణపతిని ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షకు కృషిచేస్తున్న నిర్వహకులను సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ దేశబోయిని నర్సింలు నిర్వహకులను ప్రతినిధులతో కలిసి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం రసాయనాలు రంగులు లేని మట్టి గణపతులను పూజించాలని ప్రజల్లో చైతన్యం చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతుల వల్ల పర్యావరణానికీ హానికలిగే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా చెరువులు కలుషితమై జలచరాలకు ప్రమాదం ఉందని అదేవిదంగా మానవాలికీ అనేక రోగాలు వచ్చే అవకాశమున్నారు. మట్టి గణపతులను ఏర్పాటుచేసుకోవడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు అన్విష్ త్రిపాఠి,బెల్దే కృష్ణమూర్తి,ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి అర్థం లక్ష్మణ్,బేతి మల్లారెడ్డి,ఉప్పరి నర్సింగరావు,బెల్దే నరేశ్,మురికి శివశంకర్,జర్నలిస్టు దొడ్డచారి,మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ వాగులో స్నానానికి వెళ్లిన యువకుడు మృతి





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆదివారం ఆసిఫాబాద్లోని పెద్దవాగులో స్నానానికి వెళ్లిన జైనూర్కు చెందిన మహబూబ్ 17 గల్లంతయ్యాడు ముగ్గురు స్నానానికి వెళ్లగా ఇద్దరిని ట్రాక్టర్ డ్రైవర్ కాపాడగా మహబూబ్ మాత్రం గల్లంతయ్యాడు రెండు గంటలు గాలింపు తర్వాత అతని మృతదేహం లభ్యమైంది స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం కోసం ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# రైతులను ఆదుకొని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

## మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



**అక్షరవిజేత,పాపన్నపేట :** ఇటీవల అకాల వర్షాలు వరదలతో పంట పొలాలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు వరదలకు నష్టపోయిన పంట పొలాలను పాపన్నపేట మండలం ఎల్లాపూర్ తదితర గ్రామాల్లో ఆదివారం పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని శశిధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శశిధర్ రెడ్డి వెంట పాపన్నపేట మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన 7వ వార్డు మెంబర్ మాల శ్రీనివాస్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మాజీ వార్డ్ మెంబర్ మాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా పూడూర్ మండల పరిధిలోని ఎంకేపల్లి గ్రామంలోని 7వ వార్డు మాజీ మెంబర్ మాల శ్రీనివాస్ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంచాలని అన్నారు. వినాయకుణ్ణి పూజిస్తే ప్రజల కష్టాలు తొలగిపోతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి ఉండాలని, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు డి మల్లేష్, బి నవీన్, టి ఎల్లయ్య, ఎన్ శేఖర్, ఎం ఆనంద్, ఎం బన్నీ, టి రాజు, బి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపురం గ్రామ శాలివాహన బాలోత్సవ్ గణేష్ కమిటీ గణపతి పూజ

## పాల్గొన్న శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ.





**అక్షర విజేత కొణిజర్ల:** బస్వాపురం గ్రామంలోని బాలోత్సవ్ గణేష్ కమిటీ మరియు బసాపురం గ్రామ కులస్తుల ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ బృందం ఆ గ్రామానికి వెళ్లి గణపతిపూజలొపాల్గొన్నారు. విఘ్నేశ్వరుడికి పూలమాల కానుకలు సమర్పించి కులస్తులందరికీ విఘ్నాలు తొలగిపోయి అందరు సుఖసంతోషాలతో ఉండాలని గణపతిని ప్రార్థించి ప్రసాదములు స్వీకరించారు ఈ కార్యక్రమంలో బస్వాపురం గ్రామ శాలివాహన గణేష్ బాలోత్సవ కమిటీ సభ్యులు కుల పెద్దలు మహిళా సోదరీమణులు మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దరిపల్లి కిరణ్ శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీఅధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ గౌరవాధ్యక్షులు కె. రాధాకృష్ణ పరశు రాములు హనుమంతరావు ప్రసాద్ ఆర్ ఎమ్ పి చిరంజీవి రమేష్ రాజు సర్వయ్య సైదారావు కృష్ణ తదితరులు పాల్గొని కులస్తుల ఐక్యంగా అన్ని రంగాలలో ముందుండాలని కోరారు హాజరైన వారికి బాలోత్సవ్ గణేష్ కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పట్టణంలోని బాలాజీ నగర్ 3వ వార్డులో అన్నదాన కార్యక్రమం



**అక్షరవిజేత, జనగామ:** జనగామ పట్టణంలోని బాలాజీ నగర్ 3వ వార్డులో బాలాజీ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలో బాగంగా ప్రతి సంవత్సరం ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసూలు పాల్గొన్నారు.

# పట్టణంలోని బాలాజీ నగర్ లో వైభవంగా కుంకుమార్చన పూజా కార్యక్రమం



**అక్షరవిజేత, జనగామ:** జనగామ పట్టణంలోని బాలాజీ నగర్ లో వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభంగా నిర్వహిస్తున్నారు.భక్తి శ్రద్ధలతో భక్తులు ప్రతి రోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఆదివారం 5వ రోజు మహిళలు సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వినాయకుడి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీర్వచనం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఊరేళ్ళ లో కులమతాలకతీతంగా బొజ్జ గణపయ్య నవరాత్రి ఉత్సవాలు

## కులమతాలకతీతంగా ప్రజాసేవే నా లక్ష్యం: బిఆర్ఎస్ యువ నాయకుడు మహమ్మద్ ఆసిఫ్



**అక్షర విజేత. చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ ఊరెళ్ళ వార్డులో బొజ్జ గణపయ్య నవరాత్రి ఉత్సవాలు కులమతాలకతీతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువ నాయకుడు మహమ్మద్ ఆసిఫ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. విగ్నేశ్వరుని ఆశీస్సులతో ఆసిఫ్ రాజకీయంగా ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడిన ఆసిఫ్,కులమతాలకతీతంగా అందరితో కలిసి ప్రజాసేవ చేయడం తన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ వార్డు సభ్యులు లలిత, గ్రామస్తులు శ్రీకాంత్, పవన్, కృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చేబర్తి మట్టి గణపతి బృందానికి రామకోటి సంస్థ సన్మానం

## మట్టి గణపతిలో అంబేద్కర్ బృందం అందరికీ ఆదర్శం

## సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



**అక్షర విజేత గజ్వేల్:** మట్టి గణపతే శ్రేస్కారమణి ప్రచారాన్ని నిర్వహించి భక్తులను చైతన్య పరుస్తూ పలు గ్రామాల్లో పర్యటించి మట్టి గణపతిని ప్రతిష్టించి పూజిస్తున్న కొందరిని ఎంపిక చేసి సత్కరిస్తున్నారు. గజ్వేల్ లోని రామకోటి సంస్థ అందులో భాగంగా ఆదివారం రోజు మర్కూక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ భక్త బృందం వారు భారీ మట్టి గణపతిని ప్రతిష్టించిన సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు కమిటీ వారికి శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ మట్టి గణపతిని ప్రతిష్టించి ఎందరికో ఆదర్శ ప్రాయంగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ కూడా మట్టి గణపతిని వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు.పిఓపి విగ్రహాల వల్ల ఎన్నో నష్టాలు ఉన్నాయని తెలిపారు. భక్తులందరికి భద్రాచల తలంబ్రాలను అందజేశారు. మమ్మల్ని గుర్తించి ప్రోత్సాహించడం సంతోషంగా ఉందని రామకోటి రామరాజును చేబర్తి అంబేద్కర్ యూత్ గణేష్ బృందం వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ గణేష్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి శైలేష్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

ఎంపీటీసిల ఫోరం మాజీ అధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలేష్ పై సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని మర్కూక్ ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లడుతూ క్షేత్ర స్థాయిలో 18నెలలుగా గ్రామ పంచాయతీలకు తమ సొంత డబ్బును పారిశుధ్యం,వీధి దీపాలకు ఖర్చు చేస్తూ ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటు పనిచేస్తున్న కార్యదర్శి సస్పెండ్ చేయటం తగదన్నారు. గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలేక కార్యదర్శుల ప్రాణాలతో చెలగాటం,అడుతుందన్నారు.ప్రజల ఆగ్రహాన్ని తగ్గించడానికి పంచాయతీ కార్యదర్శిని బలిపశువును చేశారని ఆరోపించారు. డెంగ్యూ మరణాలకు ప్రధాన కారణమైన వైద్యాధికారులపై ,పై ఆదికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదని మండిపడ్డారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 8 (మద్గుల్ చిట్టెంపల్లి ) గుడుపల్లికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలుచేస్తుందని ప్రతి నిరుపేద ఇండ్లు లేని కుటుంబలకు ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం ద్వారా ఇళ్ళు నిర్మించి ఇస్తామని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ సహాయ సహకారంతో వికారాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని ప్రజల కోసం పరితపించే నాయకుడు ప్రసాద్ కుమార్ అని అన్నారు .వికారాబాద్ కు శాసనసభ్యులుగా ఉండటం ప్రజల అదృష్టం అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్, వార్డు నాయకులు మల్లయ్య, వెంకటయ్య గౌడ్, బంధయ్య రామకృష్ణ రెడ్డి, రాములు లాలయ్య, నర్సిములు,జమిల్, ఈశ్వర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి మండల టాపర్ కి సన్మానం




**అక్షర విజేత, ఏర్గట్ల :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్గట్లలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో మండల టాపర్ గా నిలిచిన ఆస్నిహ భానుకు గోర్డీశ్వర సంస్థ వాళ్లు 5000 రూపాయల నగదు బహుమతిని అందించడం జరిగింది. శనివారం మధ్యాహ్నం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ నగదు బహుమతిని సంస్థ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సభ్యులు వెంకటేష్, నాజర్, చేతుల మీదుగా విద్యార్థిని తల్లికి ఈ బహుమతిని అందించడం జరిగింది. సంస్థ అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ చదువులో రాణించినప్పుడు గొప్ప అవకాశాలు వస్తాయని గొప్ప పేరు లభిస్తుందని, ఇలాంటి సంస్థల ఆధ్వర్యం ద్వారా మంచి గుర్తింపు లభిస్తుందని, అందుకే ప్రతి ఒక్క విద్యార్థులు చదువుపై చక్కని దృష్టి పెట్టి మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణా చారి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ టెక్నాలజీతో బాధితులకు సెల్ ఫోన్లు అందజేత

16 ఫోన్ల విలువ 1,90,000వేల రూపాయలు

గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్,




**అక్షర విజేత గజ్వేల్:** గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన 16ఫోన్లను సిఈ ఐఆర్ టెక్నాలజీతో రికవరీ చేసి పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం రోజు ఇన్స్పెక్టర్ రవికుమార్ ఎస్ఐ రఘుపతి సంబంధిత బాధితులకు 16 ఫోన్ల విలువ 1,90,000 వేల రూపాయల ఫోన్లనుఅందజేశారు.గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, మాట్లాడుతూ సెల్ ఫోన్ పోయిందా అయితే టెన్షన్ పడకండి వెంటనే సీఈఐఆర్ సిఈ ఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా ఎక్కడైనా పోగొట్టుకున్నా ఎవరైనా దొంగిలించినా ఆ బాధ వర్ణనాతీతం.ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది.అదే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్). సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పడిపోయిన దొంగలించబడిన ఫోన్లు దొరికిన సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. పోయిన ఫోన్లు మళ్లీ దొరకదు అనుకున్నాము కానీ పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి గజ్వేల్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెల్ఫోన్ అందుకున్న బాధితులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలను ఇంకెంత కాలం మోసం చేస్తారు?

**అక్షర విజేత :** ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చకుండా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయటం అసాధ్యమని ప్రభుత్వాన్ని నడిపే ప్రతి ఒక్కరికీ తెలుసు. కేంద్రంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వం. దాని ప్రమేయం లేకుండా పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం అసాధ్యమనీ తెలుసు. ఏ రాష్ట్రంలోనైనా రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీంకోర్టు గతంలో చెప్పిన విషయమూ తెలుసు. రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేసే అధికారం క్యాబినెట్ కు లేదనీ కూడా తెలుసు. రాష్ట్రపతి వద్ద రెండు బిల్లులు పెండింగులో ఉండగా ఆర్డినెన్ ను గవర్నర్ ఆమోదించరనీ కూడా తెలుసు.. పైగా ఇవన్నీ తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలుగా బీసీ రిజర్వేషన్లపై డ్రామాలు ఆడుతున్నది. రాజ్యాంగబద్ధంగా కల్పిస్తామని ఒకసారి, ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని మరోసారి, పార్టీ పరంగా కల్పిస్తామని ఇంకోసారి చెప్తూ వచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు ప్రత్యేక జీవో ద్వారా కోటా పరిమితి ఎత్తివేసి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఊదరగొడుతున్నది. పూటకో మాటతో ప్రజలను గందరగోళంలోకి నెడుతున్నది. 50 శాతం రిజర్వేషన్ల కోటా పరిమితిని సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒకటి రెండు రోజుల్లోనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసే అవకాశం ఉన్నది. కోటా పరిమితిని సడలించడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం చెప్తున్నది. అయితే మూడు దశాబ్దాల క్రితమే సుప్రీంకోర్టు తీర్పుతో అమల్లోకి వచ్చిన రిజర్వేషన్ సీలింగు సడలించే రాజ్యాంగ హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రభుత్వ జీవో న్యాయ సమీక్ష ముందు నిలబడుతుందా? అన్నది మరో ప్రశ్న. ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా సొంత జీవో లతో కోటా పరిమితికి మించి రిజర్వేషన్లు అమలు చేయలేదు. కానీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఆర్డినెన్స్ ద్వారా బిల్లును అమలు చేయాలని క్యాబినెట్లో నిర్ణయించింది. ఆదివారం అసెంబ్లీలో ఆర్డినెన్స్ ను ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్రపతి, గవర్నర్ వద్ద పెండింగులో ఉన్న బిల్లులపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకూడదని, తీసుకున్నా అవి రాజ్యాంగ పరంగా, న్యాయపరంగా చెల్లుబాటు కావని న్యాయనిపుణులు చెప్తున్నారు. ఈ విషయం తెలిసి కూడా బీహార్ ఎన్నికల కోసం తెలంగాణలోని బీసీలను మోసం చేసే ఎత్తుగడ లు కాంగ్రెస్ నేతలు చేస్తున్నారని బీసీ సంఘాల నేతలు ,బీసీ ప్రజలు మండిపడుతున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల్లోనే రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం ఇవి కేంద్రం వద్ద పెండింగులో ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అనేక సార్లు ఢిల్లీ వెళ్లినా వాటిని ఆమోదించాలని కోరుతూ ఒక్కసారి కూడా ప్రధానిని కానీ, కేంద్ర మంత్రులను కానీ కలిసిందిలేదు. ఇండియా కూటమి ద్వారా పార్లమెంటులో ఒత్తిడికి కూడా ప్రయత్నించ లేదు. బీసీ బిల్లుల ఆమోదానికి చేపట్టాల్సిన న్యాయ పరమైన ప్రక్రియను చేపట్టకున్నా కేంద్రం మాత్రం వెంటనే ఆమోదించి 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేయడం గమనార్హం.

**లీగల్ ప్రావిజెన్స్ ఆటంకం కలిగిస్తాయి:**

రిజర్వేషన్ల కోటా పరిమితిని సడలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఉత్తర్వులపై హైకోర్టులో చిన్న పిటిషన్ వేసినా కోర్టు ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేస్తుందని న్యాయ నిపుణులు చెప్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటున్నదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. పార్టీ పరమైన రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు వెళ్లాలని తొలుత అనుకున్నా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఎదురుదెబ్బ తాకే అవకాశం ఉందని,బీజేపీ చేతికి ఆయుధం ఇచ్చినట్టు అవుతుందని ఏఐసీసీ హెచ్చరించడంతో ప్లాన్ మార్చినట్టు ఢిల్లీ కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. ఉత్తర్వుల ద్వారానే ముందుకు వెళ్లాలని, అవి ఎలాగూ న్యాయ సమీక్షకు నిలబడవు కాబట్టి ఎన్నికలు వాయిదా పడతాయని, ఈ లోగా బీహార్ ఎన్నికలు పూర్తవుతాయని ప్రభుత్వం భావిస్తున్నది. లిడాక్టర్.కోలాహలం రామ్ కిశోర్ . 9849328496.



# గణేష్ మండపాలలో పూజలు, అన్నప్రసాదం కార్యక్రమాల్లో పాల్గొన్న కొంటాం దీపిక










**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ 150వ వార్డు కార్పొరేటర్ కొంటాం దీపిక పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించారు. యెర్కల్ బస్తీ, ఎల్ శంకర్ నగర్ (వెస్ట్ మర్రెడ్పల్లి), సుమన్ హౌసింగ్ కాలనీ, బండిమెట్, మోండా మార్కెట్, కమ్మరిగూడ, ఈస్ట్ మర్రెడ్పల్లి, సెకండ్ బజార్, గాస్మండి ప్రాంతాల్లో వినాయక మండపాలను దర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాదం కార్యక్రమాల్లోనూ పాల్గొని స్థానికులతో కలసి భక్తి శ్రద్ధలతో గణనాధుని ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమాల్లో డివిజన్ అధ్యక్షుడు జిత్తు, ప్రశాంత్, రాహుల్, నర్సింగ్, హరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణించిన ఉపాధ్యాయుడు కుర్రెముల యాదగిరి



**అక్షరవిజేత, జనగామ :** మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తి లో కొనసాగుతూనే వివిధ సంస్థ లతో అనుబంధం పెంచుకొని బహుముఖ ప్రజ్ఞా శాలిగా రాణించిన లయన్ కుర్రెముల యాదగిరి అభినందనీయులని 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ డా. చంద్రశేఖర్ ఆర్య అన్నారు. ఆగస్టు 30 వరకు ఉపాధ్యాయునిగా పని చేసి మండలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆదివారం జనగామ లో సాయిరామ్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన యాదగిరి అభినందన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లా గవర్నర్ తో పాటు పాల్గొన్న పూర్వ జిల్లా గవర్నర్లు డా. డి. లవకుమార్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాస రావు, కన్న పరశురాములు జిల్లా క్యాబినెట్ కార్యదర్శి ఆర్. ప్రకాశం, కోశాధికారి చల్లా రఘునాథ్ రెడ్డి ఇతర వక్తలు మాట్లాడుతూ యాదగిరి సారు ఉద్యోగం చేస్తూ నే పరపతి సంఘాల ద్వారా బంధు మిత్రులు స్నేహితులలో పొదుపు గురించి ప్రోత్సహించారు. లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టి అవసరార్థులను ఆదుకోవడంలో ప్రధాన భూమిక పోషించారు. వృత్తి పరమైన సంఘ నాయకునిగా రాణించి టి పి టి ఎఫ్ సంస్థ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుని వరకు ఎదిగారు, సామాధికంగా గౌడ అఫిషయల్స్ అండ్ ప్రొఫెషనల్స్ "గోపా" రాష్ట్ర ఉపాధ్యాయుని స్థాయికి ఎదిగారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోదనతో పాటు వారికి కావలసిన వస్తుసేకరణలో శ్రద్ధ చూపి సహరించి విద్యార్థుల అభిమానం చూరగొన్న యాదగిరి అభినందనీయులని వక్తలు ప్రశంసించారు. గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్, జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్, ఆర్య వైశ్య మహా సభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ గుప్త, ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌ. అధ్యక్షుడు ఫజ్జురి గోపయ్య, న్యాయవాదుల సంఘ నాయకులు ప్రసాద రావు, లయన్స్ నాయకులు రేవూరి రమణా రెడ్డి, టి. వెంకట్ రెడ్డి, డా. కిరణ్ కుమార్, సి . ఉపేందర్ రెడ్డి, కుమార్, క్రిష్ణ జీవన్ బజాజ్, కె. రాజశేఖర్ రెడ్డి, డా. అజిత్, సుభాష్, రాజమౌళి, పరపతి సంఘాల నాయకులు ఎన్. ప్రభాకర్ రెడ్డి, కాసర్ల పరశురాములు, దూడల రమేశ్, రాపాక లక్ష్మణ్ , అంబటి రాజయ్య, వి. విజయ కుమార్, టి. రామచంద్రం తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు. కుర్రెముల యాదగిరినీ మాచర్ల ప్రభాకర్ సభకు పరిచయం చేశారు తాను పని చేసిన నిడిగొండ, పెద్దమదురు, కోలుకొండ, చించనకోట, మండలగూడెం తదితర ప్రతి పాఠశాలలో సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల అభిమానం అధికారుల మన్ననలు చూరగొన్నారని తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, స్నేహితులు, లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు పొదుపు సంఘాలు, సామాజిక సాంస్కృతిక సంస్థ ల సభ్యులు పాల్గొని కుర్రెముల యాదగిరి మాధవి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కుమారులు నితిన్ వేదశ్రీ దంపతులు, నిఖిల్, రాహుల్ లు యాదగిరి అత్త మామ లు కారుపోతుల యాదగిరి కమలమ్మ దంపతుల మార్గదర్శనం లో "షష్టిపూర్తి" పూజ కార్యక్రమం వేదపండితులచే ఉదయం 7 గం. ల నుండి 12 గం. ల వరకు శాస్త్రోక్తంగా సాంప్రదాయం ప్రకారం జరిపించారు. సన్మాన గ్రహీత కుర్రెముల యాదగిరి మాట్లాడుతూ తన ఉద్యోగ విరమణ సందర్భం పురస్కరించుకొని మా పిల్లలు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన షష్టిపూర్తి వేడుకలో పాల్గొని మా దంపతులను ఆశీర్వదించిన లయన్స్ పెద్దలు, ఉద్యోగ సహచరులు, బంధు మిత్రులు, కుర్రెముల కుటుంబీకులు, సంఘాల నాయకులు సంస్థ ల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఖైరిగూడ ఓపెన్ కాస్ట్ లో పులి సంచారం కలకలం



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం బెల్లంపల్లి ఏరియా ఖైరిగూడ ఓపెన్ కాస్ట్ లో శనివారం అర్ధరాత్రి పులి సంచారం కలకలం రేపింది ఆదివారం స్థానికుల కథనం ప్రకారం ఓపెన్ కాస్ట్ లోని చెక్ పోస్ట్ వద్ద పులి కదలికలను చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు పులి సంచారం సమయంలో బయట ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు పులి సంచారంపై ఫారెస్ట్ అధికారులు స్పందించాల్సి ఉంది

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేసిన సంఘటన బాధాకరం ద్వేష సంస్కృతిని వ్యాప్తి చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా పెట్టుకుంది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పై అవమానకరమైన పదాలు ఉపయోగించడం మహిళల అనే గౌరవం లేకుండా నీచంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ రెబ్బెన మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజు మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం ఆదేశానుసారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్రాజ్ రాంబాబు మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి మల్లేష్ ట్రెజరరీ మండల మధుకర్ మండల కార్యదర్శి ముంజల వెంకన్న సందీప్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

# బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి జన్మదినం సందర్భంగా పూజలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని గుమస్తా కాలనీ దుర్గాదేవి ఆలయం లో ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి జన్మదినం సందర్భంగా ఆలయ అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు అర్చన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు అమందు విజయ్ కృష్ణ మాట్లాడుతూ చిన్న వయసు నుంచి రాజకీయాల్లో వెలుగు వెలిగి జిల్లా అధ్యక్షులు గా నిత్యం కార్యకర్తలకు అండగా దినేశ్ ఉంటున్నారని అన్నారు. అమ్మవారి ఆశీస్సుల తో రాబోయే రోజుల్లో దినేశ్ ఉన్నత స్థానం లో ఉండి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి బోడికే బాపూరావు, కోశాధికారి ధాత్రిక వేణుగోపాల్, లవంగ సదా శివ, అనిల్ కుమార్, సంతోష్, హరీష్, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్న ఎమ్మెల్యే మాజీ ఎంపీని సస్పెండ్ చేయాలి

తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు రాథోడ్ జీవన్ నాయక్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబూరావులు చిచ్చు పెట్టాలని చూస్తున్నారని తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు రాథోడ్ జీవన్ నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీలను 1976 పార్లమెంట్ చట్టం ద్వారా ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు లంబాడి, సుగాలిలను ఎస్టీ జాబితాలో చేర్చారన్నారు. వాస్తవాలు తెలవకుండా కొందరు స్వార్థ రాజకీయాల కోసం కొందరు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు వెంటనే స్పందించి ఇద్దరు నేతలను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఓల్డ్ బోయినిపల్లి 119 డివిజన్‌లో వినాయక పూజలు, అన్నదానంలో పాల్గొన్న బీజేపీ నేతలు







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయినిపల్లి 119వ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి సందర్శించారు. ఈ సందర్భంగా ఎల్‌బి నగర్, భవాని నగర్, స్వర్ణదామానగర్, జయశంకర్ నగర్, అంజయ్య నగర్, లహరి గ్రీన్స్ అపార్ట్మెంట్, హస్మత్‌పేట, హరిజన బస్తీ, రాజరాజేశ్వరి నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీలో జరిగిన వినాయక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో గణనాధుని పూజలు చేసి, స్థానికులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు హరిజిత్ సింగ్, సాయి రమేష్, అలాగే వివిధ కాలనీల అధ్యక్షులు, మండపాల నిర్వాహకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తులను బీసీలకు పంచిపెట్టే దమ్ము రేవంత్ సర్కార్ కు ఉందా!



అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బీసీ బిడ్డల రిజర్వేషన్లను ముస్లింలకు పంచి పెట్టె రేవంత్ సర్కార్ కు ముస్లింల వక్ఫ్ భూములను బీసీ బిడ్డలకు పంచె దమ్ము ఉందా అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్ పైన ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన బీసీ కుల గణన లెక్కలు ఒక తప్పుల తడక అన్నారు. ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం హిందూ బీసీలు 46.25 శాతం అని, ముస్లిం బీసీలు 10.8 శాతం అని తేల్చి ముస్లింలను బీసీ వర్గంలో చేర్చి బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది బీసీ డిక్లరేషన్ బిల్ కాదు ఇది ముస్లిం రిజర్వేషన్ బిల్ అన్నారు.మతపరమైన ఈ రిజర్వేషన్లను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని స్పష్టం చేసారు. మతం ఆధారంగా ఇచ్చే రిజర్వేషన్‌ను ఎప్పటికీ అంగీకరించలెమని 42 శాతం మొత్తం రిజర్వేషన్ బీసీలకే రావాలని డిమాండ్ చేసారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే.నిజంగా ప్రేమ ఉంటే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా ఏ తుంగలో తొక్కరో సమాధానం చెప్పాలన్నారు. సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున లక్ష కోట్ల సంక్షేమ నిధి ఎక్కడ? పోయిన సంవత్సరం బడ్జెట్ లో కేవలం 9200 కోట్లు మాత్రమే పెట్టి బీసీలను మోసం చేసినందుకు క్షమాపణ చెప్పాలన్నారు. బీసీలకు 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఎన్ని ఇచ్చారో ప్రభుత్వం లెక్కలు చెప్పాలని? వెంటనే బీసీలకు వడ్డీ లేని 10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఫీ రియంబర్స్ మెంట్ విడుదల చేయక బీసీ బిడ్డలు చదువుకు దూరం అవుతున్నారని వెంటనే ప్రభుత్వం ఫీ రియంబర్స్ మెంట్స్ విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ప్రేమ ఉంటే ముందు ముస్లింలను 10 శాతం సీ రిజర్వేషన్ నుండి తొలగించాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని లేదంటే ఏ స్థానిక ఎన్నికల కోసం కాంగ్రెస్ ఈ డ్రామాలు ఆడుతున్నారో అదే స్థానిక ఎన్నికల్లో బీసీ బిడ్డలు కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు.

# బంజారాహిల్స్ డివిజన్‌లో గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బంజారాహిల్స్ డివిజన్ పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్‌బీటీ నగర్, ప్రేమ్ నగర్ బస్తీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సందర్శించారు. శివాజీ యూత్ ఆల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ మరియు శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాధుని ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# కరీంనగర్ డెయిరీ పాడి రైతులకు నగదు ప్రోత్సాహకం




**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని అనంతారం ఒబులా పూర్,వేల్జి పూర్,గుడెపుపల్లి, వల్లంపట్ల, కంది కట్కూర్, వంతడుపుల, రంగం పేట,గాలిపల్లి,తాళ్ల పల్లి,పత్తికుంట పల్లి, రేపాక,సోమారం పేట, ఇల్లంతకుంట, పెద్దలింగాపూర్,వివిధ గ్రామాలకు చెందిన కరీంనగర్ డెయిరీ పాడి రైతులకు డెయిరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా నగదు ప్రోత్సాహకం అందించారు. ఈ కార్యక్రమానికి అగ్రహారం మేనేజర్ జి.రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతుల అభ్యున్నతి కోసం కరీంనగర్ డెయిరీ పలు సంక్షేమ పథకాలు అందిస్తుందని దానిలో భాగంగా మేలు రకమైన సంకరజాతి పశువుల నుండి వచ్చిన సార్టడ్ సెమన్ ద్వారా పుట్టిన ఆడ దూడలకు 135 మంది రైతులకు ఒక్క పాడి రైతుకి 50 కిలోల దూడల దాన,500 చొప్పున వివిధ గ్రామాలకు చెందిన పాడి రైతులకు 67,500 రూపాయలు నగదు అలాగే పాడి రైతు భరోసా స్కీంలో చేరిన పిల్లలకు స్కాలర్ షిప్ 29 మంది విద్యార్థులకు గాను ఒక్కరికి 800 రూపాయల చొప్పున 23,200 రూపాయలు,బహువార్షిక పశుగ్రాసం సాగు చేసుకున్న 36 మంది పాడి రైతులకు 61500 పారితోషకం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.సి.సి అసిస్టెంట్ మేనేజర్ రాజిరెడ్డి,రూట్ సూపర్వైజర్లు సి.హెచ్ వెంకట్ రాంరెడ్డి,కత్తి బాలయ్య,గుర్రం సతీష్ రెడ్డి,వెటర్నరీ అసిస్టెంట్లు ఎం.డి ఆరిఫ్,ఎం.వంశి,బి.సి.యు ఇల్లంతకుంట పరిది లోని వివిధ గ్రామాల అధ్యక్షులు,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ సాధనపై గజ్వేల్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

## కేంద్రం నిర్లక్ష్యం తెలంగాణ ఎంపీల మౌనం బాధాకరం



**అక్షర విజేత గజ్వేల్:** భారత్ జయహెూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి ఆధ్వర్యంలో బిసి,ఎస్ సి ,ఎస్ టీ సంఘాల నాయకులు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. పార్లమెంటులో చర్చ జరగకపోవడం ఆందోళనకరం చిప్పల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసినప్పటికీ పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశంపై కనీసం చర్చ జరగకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. తెలంగాణ ఎంపీలు కూడా నోరెత్తకపోవడం బాధాకరమని విమర్శించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోసం బిల్లును ఆమోదించాలి. మాల మహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే బిల్లును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాజకీయ అవకాశాల్లో 42% రిజర్వేషన్ అమలు చేయాలి. ముదిరాజ్ సంఘం గజ్వేల్ మండల అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రధాన రాజకీయ పార్టీలు టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. పోరాటం కొనసాగుతూనే ఉంటుంది బిసి సీనియర్ నాయకులు నక్క రేగొండ మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే వరకు అన్ని సంఘాలతో కలసి పోరాటం చేస్తామని తెలిపారు. ఎస్ టీ సంఘం నాయకుడు ప్రవీణ్ కూడా ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు. యువత, విద్యార్థులు ఉద్యమంలో భాగమవ్వాలి. సీనియర్ నాయకులు నాగులు మాట్లాడుతూ దళిత, బహుజన విద్యార్థి, యువజనులు అందరూ ఈ పోరాటంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం కేంద్రంపై ఒత్తిడి తేవాలి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో చర్చించి 42 శాతం రిజర్వేషన్ త్వరగా అమలు అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మనోహర్, రాజు, రవి, ప్రభాకర్, స్వామీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన బిజెపి

## బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య క్రిష్ణ గౌడ్.



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ బీజేపీ నాయకుల అక్రమ గృహ నిర్బంధని కండించిన బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య క్రిష్ణ గౌడ్. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మాతృమూర్తి గురించి కాంగ్రెస్ నాయకులు చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం నాంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో నిరసన కార్యక్రమానికి వెళుతుండగా ఉదయం 7 గంటల సమయంలో స్థానిక పోలీసులు ఇంటి వద్దనే హౌస్ అరెస్టు చేయడం జరిగింది. బీహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పైన అనుచిత మైన, అవమానకరమైన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మరొక్కసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని మహిళల పట్ల గౌరవం లేని కాంగ్రెస్ నాయకులు, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరికాదని, తక్షణమే రాహుల్ గాంధీ దేశ మహిళలకు క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ నాయకుల్లో చేసిన వ్యాకలను వెనుకకు తీసుకోవాలని గౌండ్ల కావ్య క్రిష్ణ గౌడ్ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నమని తెలిపారు

# ఉపాధ్యాయులకు ప్రమోషన్ల ఘనత కాంగ్రెస్ పార్టీదే

## నుడా చైర్మన్ కేశ వేణు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉపాధ్యాయులకు ప్రమోషన్ల ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నుడా చైర్మన్ కేశ వేణు అన్నారు. కేర్ డిగ్రీ కళాశాలలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా పదోన్నతులు పొందిన బిసి ఉపాధ్యాయులకు ఆదివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నుడా చైర్మన్ కేశ వేణు హాజరై మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు లేని సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు ఇస్తున్నామని తెలిపిందన్నారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు దశల వారీగా విడుదల చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ నిజమైన ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వమని తెలిపారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ బిసి లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పేర్కొన్నట్లు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు మోహన్,గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ,గౌరవ సలహాదారులు రమణ స్వామి, కొట్టూరు రమేష్, సత్యనారాయణ, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, రామకృష్ణ, శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు నడింపంతా ఆధ్వర్యంలో కుంకుమార్చన



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆర్మూర్ పట్టణంలోని దయానంద్ నగర్ కాలనీలో మున్నూరు కాపు నడింపంతా ఆధ్వర్యంలో ప్రముఖ వేద పండితులు గోపికృష్ణ పంతులుచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు సంఘ సభ్యులు, కాలనీవాసులు మహిళలు పెద్ద మొత్తంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నడిమి పంత అధ్యక్షులు తెడ్డు బాల్ రెడ్డి, పెద్ద కాపులు పోల లింగం, భాశెట్టి దయాల్, టక్కర్ దినేష్, కుంట చిన్నారెడ్డి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సహకరించే ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు




**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో ఇటీవల బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ని ఆయన తల్లి గురించి అసభ్యకరనినాదాలువినిపించబడ్డాయి. ఇది వ్యక్తిగత అవమానం మాత్రమే కాకుండా, మన భారతీయ సంస్కృతిలో తల్లిని గౌరవించే విలువలకు అవమానం అని ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ ర్యాలీ నిర్వహించి రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నిరసనతెలుపుతూ దిష్టిబొమ్మను గణపురం కూడలి వద్ద దహనంచేయడంజరిగింది .ఈకార్యక్రమంలో బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బిజెపి జిల్లా కార్యదర్శి జిట్టమైన సాంబయ్య ,బిజెపి మండల ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి, బిజెపి జిల్లా నాయకులు దుగ్గిశెట్టి పూర్ణచందర్, బిజెపి సీనియర్ నాయకులు బొద్దుల మొగిలి, సోమ దామోదర్, బిజెపి మండల నాయకులు మండల రాజు, చెల్లుమల్ల ప్రవీణ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రైస్తవుల ఐక్యతతోనే సమాజాభివృద్ధి సాధ్యం

## క్రైస్తవ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ దీపక్ జాన్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలోని వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవులంతా ఐక్యతను చాటుతూ క్రైస్తవుల అభ్యున్నతికి కృషి చేయాలని క్రైస్తవ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. సీఎస్ఐ తెలంగాణ అధిపతి మోడరేటర్ రూబెన్ మార్క్ దక్షిణ భారత అధిపతిగా నియమితులైన సందర్భంగా సికింద్రాబాద్ వెస్లీ చర్చిలో సత్కార సభఏర్పాటు చేశారు. సత్కార సభకు సీఎస్ఐ, క్యాథలిక్, ప్రొటెస్టెంట్, పెంథకోస్ట్ తదితర క్రైస్తవ సంస్థల ప్రముఖులను, క్రైస్తవ మత పెద్దలు ఆయనను ఘనంగా సన్మానించారు. వారంతా కలిసి కట్టుగా మోడరేటర్ రూబెన్ మార్క్ ను పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ యావత్ క్రైస్తవ లోకం తెలంగాణ రాష్ట్రాభివృద్ధిని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుపరిపాలనను కోరుకుంటున్నదని, రాష్ట్రాభివృద్ధి. రేవంత్ రెడ్డి సమర్థవంత పాలన కోసం అండగా ఉందని చెప్పారు. ఎన్నికలకు ముందే రేవంత్ రెడ్డి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చెప్పిన మాట నిజమైందని వెల్లడించారు. క్రైస్తవుల్లోని పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతికి, సమాజాభివృద్ధికి పాటు పడే అవకాశం క్రైస్తవ నాయకులకు కూడా కల్పించాలని, క్రైస్తవ నాయకులకు మంచి పదవులు దక్కాలని కూడా ప్రార్ధనలు చేయాలని మత పెద్దలను ఆయన కోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి





**అక్షర విజేత,గణపురం:** గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎక్కటి సంజీవరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వారి నివాసానికి చేరుకొని ఆరోగ్య పరిస్థితి పైఆరాతీశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కీ.శే మొగిలి కోమల మృతిచెందగా వారికుటుంబసభ్యులనుపరామర్శించి, కర్కపల్లి గ్రామానికి చెందిన కీ.శేతాంపునరసింగంగుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సాని లక్ష్మీ నరసింహారావు,పిఏసిఎస్ మాజీ చైర్మన్పోరెడ్డిపూర్ణచంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్,ఐలోని రామచంద్ర రెడ్డి,నాయకులు రవీందర్ రెడ్డి, కేటీఆర్ సేనా జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి, రాజిరెడ్డి,మల్లారెడ్డి, కొమురయ్య, శ్రీనివాస్, యాకయ్య, రఘు, తదితరులు ఉన్నారు.

# కంఠమహేశ్వర కల మండలి ఆధ్వర్యంలో మహా అన్నదానం

ముఖ్య అతిథులుగా కమలాపూర్ సిఐ హరికృష్ణ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి







**అక్షర విజేత, కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో గల కంఠమహేశ్వర కళామండలి వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కమలాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి హాజరై భక్తులకు భోజనం వడ్డించారు కంఠ మహేశ్వర కళామండలి వారు అనేక సంవత్సరాలుగా భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వినాయక నవరాత్రి ఉత్సవాలు చేపడుతూ భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారని అభినందించారు రానున్న కాలంలో ఇంకా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రేరణగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర కళామండలి అధ్యక్షులు మార్కా అశోక్, ఉపాధ్యక్షులు పబ్బు, రామన్న,పచ్చిమట్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి పెరుమళ్ళ పరశురాములు, కోశాధికారి మార్క రవి, డైరెక్టర్లు పెరుమల్ల గోపాల్, బాలసాని లక్ష్మణ్, దూలము తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

# కార్మిక హక్కులపై సిఐటియు సమరశీల పోరాటాలు.

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్




**అక్షర విజేత, చేవెళ్ల :** ఈరోజు సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు జె. రుద్రకుమార్ అధ్యక్షతన స్థానిక కాటేదాన్ సిఐటియు కార్యాలయంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ జిల్లా గైడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాన్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మికుల హక్కులను హరించడమే అని అన్నారు నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటలకు పెరిగిందని రంగారెడ్డి జిల్లాలో అనేక పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులతో కంపెనీ యాజమాన్యాలు వెట్టి చాకిరి చేయిస్తున్నారు అని అన్నారు. పారిశ్రామిక ప్రాంతంలోని కంపెనీలలో అనేక ప్రమాదాల వల్ల కార్మికుల పిట్టల రాలిపోతున్నారని అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అయినా కార్మిక శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు మొన్న సౌత్ క్లాస్ ఇండస్ట్రీలో ప్రమాదం, నిన్న పాశమైలారం సిగాచి పరిశ్రమలో ప్రమాదం రేపు ఏ పరిశ్రమలో ఏ ప్రమాదం జరిగి ఏ కార్మికుడు చనిపోతాడు తెలియని అయోమయంలో వలస కార్మికులు ఉన్నారు. 1979 అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టాన్ని రంగారెడ్డి జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కార్మిక శాఖ అధికారులను డిమాండ్ చేశారు అలాగే స్కీం వర్కర్లు అయిన అంగనవాడి ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు వెంటనే స్కీం వర్కర్లను పర్మనెంట్ చేయాలని పరిశ్రమంలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాల జీవోలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గెజిట్ చేయాలని 26 వేల వేతనం ఉండేటట్లు చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం చంద్రమోహన్, కోశాధికారి కవిత సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ డి జగదీష్ నర్సిరెడ్డి అల్లి దేవేందర్ చేవెళ్ల, జిల్లా సహాయ కార్యదర్శిలు రామ్మోహన్ స్వప్న వీరయ్య జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని లడ్డు వేలంపాటలో భక్తి వెలుగు

అంబేద్కర్ నగర్ కాలనీలో లడ్డు కైవసం చేసుకున్న గజ్జల ప్రశాంత్



**అక్షర విజేత,చేవెళ్ళ :** అంబేద్కర్ నగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. నాలుగవ రోజు గణపతి దివ్య ప్రసాదం (లడ్డు) వేలం లో రూ.3,500కు గజ్జల ప్రశాంత్ కైవసం చేసుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ చేతుల మీదుగా ప్రసాదం అందజేయబడింది. ఈ పవిత్ర లడ్డు భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రేపు (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అందరూ పాల్గొని విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా కోరారు.

# రైతు బజార్ లో కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారులకు మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలి

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి డిమాండ్



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మండల కేంద్రంలోని రైతు బజార్ ను సందర్శించిన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి అక్కడ ఉన్న చిరు వ్యాపారులతో వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని బస్టాండ్ దగ్గర హైదరాబాద్ బీజాపూర్ రహదారికి ఇరువైపులా చిన్నచిన్న షాపులు వేసుకొని కూరగాయలు పండ్లు పువ్వులు రోజువారీగా కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారులను ట్రాఫిక్ సమస్య కారణంగా మున్సిపల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చిరు వ్యాపారస్తుల డబ్బాలను షాపులను తొలగించి రైతు బజార్ కు తరలించారు కానీ రైతుబజార్ లో మంచినీటి సౌకర్యం బాత్రూమ్స్ కరెంటు వీధిలైట్లు ఎలాంటి మౌలిక సదుపాయాలు లేక చిరు వ్యాపారులు ప్రతిరోజు చాలా ఇబ్బంది పడుతున్నారని సాయంత్రం ఆరు దాటితే కారు చీకట్లో వ్యాపారం ఎలా సాగుతుందని కూరగాయలు పూలు పండ్లు కొనుక్కోవడానికి అక్కడికి రావడానికి చీకటిలో ప్రజలు భయపడుతున్నారని ప్రభుత్వము అధికారులు వెంటనే స్పందించి రైతు బజార్లో ఉన్నటువంటి చిరు వ్యాపారులకు వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనిచో చిరు వ్యాపారులతో రైతులతో పార్టీ శ్రేణులతో కలిసి హైదరాబాద్ బీజాపూర్ హైవే పైన పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని ప్రభుత్వానికి అధికారులకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**అక్షర విజేత నర్సింహులపేట :** మండలంలోని జయపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల శాఖ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 6 గ్యారంటీలను అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని సన్న చిన్న కారు రైతులు పండించిన పంటకు మద్దతు ధర, బోనస్ ప్రకటించి రైతుల పాలిట పక్షపాతని, నిరూపించుకుందని, రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పతరువు అని రాష్ట్రంలోని అర్హులైన ప్రతివారికి సన్న బియ్యం, మరియు రెండు పడక గదుల ఇండ్లను నిర్మిస్తుందని, రాష్ట్రంలోని ప్రతి మండలంలో గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ముందు చూపుతో ఉందని, ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంనర కాలంలోనే లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని రాబోయే మూడున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నో అద్భుతాలు చేయనుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు, గ్రామ గ్రామాన గడపగడపకు చేరవేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా ముందుకు సాగాలని, పార్టీ శ్రేణులకు సూచించారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ విజయదుందబి మోగించి, గ్రామ పంచాయితీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని తెలియజేశారు , ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి మండల సమన్వయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి యాకన్న, ఉపేందర్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ బేతమల్ల వెంకన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలకుర్తి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు నెలకుర్తి అశోక్ రెడ్డి,నేలకుర్తి రామచంద్రారెడ్డి, సీతారాములు, భద్రయ్య,చుక్క వెంకన్న చుక్క వెంకన్న, మందుల వెంకన్న, రాస మల్ల వెంకన్న, బొల్లం శ్రీనివాస్ నకిరేకంటి నాగరాజు, గండి వెంకన్న యకయ్య, మల్లారెడ్డి, బిక్షం రెడ్డి, గోపాల్ రెడ్డి మురళి మధు తదితరులు పాల్గొన్నారు..

# హాల్లో గొల్ల కురుమ సెప్టెంబర్ 5న చలో మహబూబాబాద్

**అక్షర విజేత :** నర్సింహులపేట రాజకీయ పదవులు, విద్య, ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్ల సాధనకై గొల్లకురుమలు యాదవులు ఐక్యమత్యంతో పోరాటాలకు సిద్ధం కావాలని టీ పీసీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్నయాదవ్, నర్సింహులపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున జరిగిన గొర్రెల మేకల పెంపకందారుల సదస్సు మండలాధ్యక్షుడు భారీ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గొల్లకురుమ యాదవు సదస్సులో పాల్గొని మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లోనూ స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఉన్నాయని, అలాగే బిసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టసభల్లో , స్థానిక సంస్థల్లో కల్పించాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని యశోద గార్డెన్ లో సెప్టెంబరు 5న ఉదయం 11గంటలకు నిర్వహించనున్న సదస్సును, జిల్లా లోని గొల్లకురుమ యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలన్నారు. ఈ సదస్సుకు కులసర్వే అధ్యయన ప్రత్యేక కమిటీ వైస్ ఛైర్మన్ కంచ అయిలయ్య యాదవ్, ప్రభుత్వ ఛీఫ్ విఫ్ బీర్ల అయిలయ్య యాదవ్, యం.పి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, భారతీయ యువజన చైతన్య పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్రుయాదవ్, జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ , జాతీయ బిసీ నాయకుడు చిన్న శ్రీశైలం యాదవ్,ఏపీ ఇన్ ఛార్జ్ అంబర్ పేట్ శ్రీనివాస్ యాదవ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, డిప్యూటీ స్పీకర్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, పాల్గొన్న నున్నట్లు తెలిపారు. అనంతరం గొల్లకురుమల యాదవుల సదస్సు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీ పీసీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్, యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, జిల్లా నాయకులు కట్టయ్య, నర్సింహులపేట యాదవ సంఘం కుల పెద్దలు రేఖ అయిలయ్య, సూరబోయిన మల్లయ్య, రేఖ శ్రీను, రాసమల్ల యాకయ్య, పున్నపుర్తి అయిలయ్య, నన్నే బోయిన ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలి... పజలతో పోలీసులు మమేకం.... రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ.... జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేందర్ నాయక్...













**అక్షర విజేత:రఘునాథపల్లిటీ :** వినాయక నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని వినాయక మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలని జనగామ వెస్ట్ జోన్ డిసిపి రాజమహేందర్ నాయక్ సూచించారు. ఆదివారం రఘునాథపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయం వార్షికోత్సవాల భాగంగా తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించి సిబ్బందికి పాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణేష్ నిమర్జనన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తుందని అన్నారు.ప్రతిరోజు రాత్రి నలుగురు పోలీసులతో జిల్లా వ్యాప్తంగా భద్రత తిరుగుతున్నారని అన్నారు. వినాయక మండపాలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటించాలన్నారు. విద్యుత్తు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యలు ఉంటే హండ్రెడ్ డాయల్ కు సమాచారం ఇవ్వాలి అన్నారు. వినాయక నిమజ్జనం రోజు తీసుకోవలసిన నిబంధనలు పాటించాలని ఎలాంటి గొడవలు అవంచానియా సంఘటనలు ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభాయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. బందోబస్తు పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నామని.. మండపాల వద్ద ఏర్పాటుచేసిన పాయింట్ బుక్కును చెక్ చేయాలని సూచించారు.పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని కోరారు ప్రతి పౌరుడు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు.పోలీసులు పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు పట్ల మర్యాదగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని కోరారు.. నిత్యం పోలీసులు ప్రజలతో మమేకం అవుతున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ ఏసిపి భీమ్ శర్మ, రఘునాథపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్లు నరేష్ యాదవ్,శ్రావణ్ కుమార్, నవీన్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రవక్త బోధనలకు అనుగుణంగా జీవితం గడపాలి

జె ఐ హెచ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అజాహరుద్దిన్.







**అక్షర విజేత ఖమ్మం:-** ప్రవక్త మొహమ్మద్( సల్లల్లాహు సల్లం) ప్రవచనాలను అనుసరించి మనిషి వ్యక్తిగత , సామాజిక జీవితాలను చక్కదిద్దుకోవాలని జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ అజాహరుద్దిన్ అన్నారు. జమాఅతె ఇస్లామి హింద్ సెప్టెంబర్ 1 నుండి 15 వరకు మొహమ్మద్ ప్రవక్త (సఅసం) అందరు కోసం ప్రచార ఉద్యమంలో బాగంగా జమాఅతె ఇస్లామి హింద్ ఆదివారం కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మనిషి ప్రాపంచిక జీవితం ఒక పరీక్షా వ్యవస్థ ఇక్కడ చేసే ప్రతి పనిని దైవం వద్ద జవాబు చెప్పుకోవాల్సి ఉంది ఎవరైతే ప్రవక్త బోధనలకు అనుగుణంగా జీవిస్తాడో శాశ్వత స్వర్గానికి వాటికి భిన్నంగా జీవించిన వ్యక్తి నరకానికి పాత్రుడవుతాడు అన్నారు. మనిషి ఎల్లప్పుడు దైవనికి భయపడుతూ జీవితం గడిపినపుడే. ఇహపరలోకాల్లో సాఫల్యం పొందుతాడన్నారు. ఈ జీవితం అశాశ్వతమైనదని , అసలు జీవితం పరలోక జీవితమని అక్కడ సాఫల్యమే నిజమైన సాపల్యమన్నారు. ఇహపర లోకాల్లో సుఖశాంతులు సంతృప్తి. సాఫల్యాలు పొందాలంటే మనిషి యొక్క సామాజిక జీవితం, కుటుంబం జీవితం ఆచార వ్యవహారాలు, ప్రవర్తన, ఆర్థిక లావాదేవీలు ప్రతి ఒక్కటి ఖుర్ఆన్ ఆదేశాలు మరియు అంతిమ దైవ ప్రవక్త మొహమ్మద్. (సఅసం) బోధనలకు అనుగుణంగా జీవితం గడపాలన్నారు. ఉత్తమ సమాజం సామాజిక రుగ్మతులను రూపుమామటానికి ఇహ పరలోకాల సాఫల్యం కోసం ప్రవక్త మొహమ్మద్. (సఅసం) బోధనలు ఎంతో దోహదపడతాయని చెప్పారు ఆయన అందరివాడు అని కేవలం ఒక వర్గానికే కాకుండా సమస్త మానవాళికి మార్గదర్శకంగా పంపబడ్డారని అన్నారు అనంతరం జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ మానవులందరూ ఒకే చోట జీవిన మనుగడ సాగించినప్పుడు ఒకరికొకరు సోదర సోదరీమణులు పరస్పరం గౌరవించుకున్నప్పుడు సమాజంలో శాంతి సామరస్యాలు పెంపొందుతాయన్నారు. పోస్టర్ విడుదల అనంతరం జమాతే ఇస్లామీ హింద్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే మొహమ్మద్ ప్రవక్త (సఅసం) అందరు కోసం ప్రచార ఉద్యమం పోస్టర్ ను జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ అజాహరుద్దిన్, రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యాక్రమములో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్ , నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్,ఉపాధ్యక్షురాలు సమీనా, సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ , నార్త్ అధ్యక్షురాలు హుస్నేన్ బి , సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం ,వెస్ట్ అధ్యక్షురాలు ఫర్హానా , ఐట రీజినల్ సెక్రెటరీ మొహమ్మద్ ముజీబ్, జిల్లా మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్, యంపీజే జిల్లా అధ్యక్షులు ఖాసిం సభ్యులు షెక్ లతీఫ్ ,అక్బర్ మూసా ,ఖలిల్ అహ్మద్ ఖాన్ , జమీల్ అహ్మద్ ఖాన్, అబ్దుల్ రహీం, మదార్, సఫ్దర్ ఖాన్, గౌస్, అబ్దుల్ రజాక్, ఫయాజ్.షేక్ హసన్ మియా ,షెక్ ఇలియాస్,షెక్ మలిక్, హాది,షెక్ లతీఫ్ , ఏజాస్, జహిరా , నస్రీన్ , నసీమున్నిసా , ఫైజా ఇరమ్ , రాఫిఖా, ఉమ్మె హబీబా, అఫ్రోజ్, హాజిరా, నూరీ అఫ్షా ,షాజియా, ఫర్హానా, సీమా , సల్మ అఫ్రోజ్, అర్షియ ,నూర్జహన్, షభానా తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ విద్రోహ దినం నిరసనలో పాల్గొనండి

పెన్షనర్లకు ఎస్ జిపిఏటి విజ్ఞప్తి

**అక్షర విజేత ఖమ్మం:-** టిజిఇజెఏసి పిలుపు మేరకు సెప్టెంబర్ 1న ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే పెన్షన్ విద్రోహ నరసన కార్యక్రమం లో పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి)ఖమ్మం జిల్లా శాఖ కోరింది. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి), పెన్షనర్ల జెఏసి ఎంతోకాలంగా పెన్షనర్లకు పాత పెన్షను విధానం అమలు చేయాలని కోరుతున్నదని, దానిలో భాగంగా జరుగుతున్న పెన్షన్ విద్రోహ నిరసన కార్యక్రమంలో పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎస్జిపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ కోరారు.

# బురద రాజకీయాలు మానుకోవాలి



రాష్ట్ర వైస్ ఎంపీపీ ల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్

**అక్షర విజేత గజ్వేల్:** గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర వైస్ ఎంపీపీ ల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, బెండే మధు,ఉప్పల మెట్టయ్య, మరికంటి కనకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. గజ్వేల్ లో కాంగ్రెస్ బిజెపి నాయకుల పరిస్థితి ఎలా ఉందంటే గణపతి పూజ జపం చేస్తున్నారో లేదో తెలువదు కానీ ప్రతిరోజు గజ్వేల్ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి జపం చేస్తున్నారన్నారు. గత కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ మున్సిపాలిటీ యొక్క రూపురేఖలే మారిపోయాయి అన్నారు. స్వతంత్రం వచ్చిన 75 సంవత్సరాల కాంగ్రెస్ బిజెపి పరిపాలన కాలంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి శూన్యం శూన్యమన్నారు.గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన 180 కోట్ల రూపాయలను అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నిధులను తీసుకెళ్లి గజ్వేల్ పెండింగ్ లో ఉన్న పనులకు నిధులను మంజూరూ చేయడం లేదని మండిపడ్డారు.అవి తీసుకురావడం చేతకాక వంటేరు ప్రతాప్ రెడ్డి జపం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని తెలిపారు. గజ్వేల్ పట్టణంలో పెండింగ్లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణం కోసం 12 కోట్ల రూపాయలు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసింది దానిమీద కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులు ఎందుకు మాట్లాడాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఏదైనా అంశాన్ని మాట్లాడేటప్పుడు నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడాలి లేదంటే చట్టాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, అహ్మద్,స్వామి చారి,హనుమంత్ రెడ్డి మద్ది నరేందర్ తదితరులున్నారు.

# రాష్ట్రం లో యూరియా కోసం రైతులు పడిగాపులు

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:** యూరియా కోసం రైతన్నలు తిప్పలు పడుతున్నారని మండల బి అర్ ఎస్ పార్టీ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి అన్నారు.శుక్రవారం జగదేవపూర్ మండలంలోని హెచ్ ఏ సి ఏ సర్వీసింగ్ సెంటర్ ,( శివాలయం రోడ్డు పిండి గిర్ని ఎదురుగా ) వద్ద రైతులు పెద్ద ఎత్తున చేరుకొని క్యూలో పట్టా పాస్ పుస్తకాలు పెట్టి పడి కాపులు కాస్తున్నారు. యూరియా కోసం బారులు తీరిన రైతులతో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి మాట్లాడారు కొన్ని రోజులుగా యూరియా కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని, ఒక ఆధార్ కార్డుకు ఒక బస్తా మాత్రమే ఇస్తున్నారని మధుసూదన్ రెడ్డి తో వాపోయిన రైతులు ఈ ప్రభుత్వం వచ్చాక తమ బతుకులు ఆగం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు.. ఈ సందర్భంగా మండల బి అర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అధైర్య పడవద్దని, రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు,వ్యవసాయ అధికారులతో మాట్లాడి, యూరియా బ్యాగుల సరఫరా పెంచాలని డిమాండ్ చేశారు, తెల్లవారుజామున నుండి సుమారు 200 మందికి పైగా రైతులు కేంద్రానికి చేరుకొని బారులు తీరారు అన్నదాతల అవసరాలకు సరిపడా యురియా సరఫరా చేయాలని కోరారు, బీఆర్ఎస్ పదేళ్ల పానాలలో రైతులకు ఎలాంటి యూరియాకు ఇబ్బందులు ఎదుర్కోలేదు కాంగ్రెస్ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని చేస్తుందని భావించినప్పటికీ ఒరిగిందేమీ లేదు ఉదయం నుంచి 300 మంది రైతుల వరకు లైన్లో ఉన్నారు అని. తెల్లవారుజామున కొద్ది మంది రైతులకు మాత్రమే యూరియా దొరికిందని అర్హులైన రైతులకు దొరకలేదు. ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# గిరిజనల మధ్య చిచ్చు పెడుతున్నా మాజీ ఎంపీ సోయం బాబురావు

# భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ గిరిజన శక్తి హుజూర్నగర్ అధ్యక్షులు అంజి నాయక్ డిమాండ్ చేశారు

**అక్షర విజేత గరిడేపల్లి :** మాజీ ఎంపీ సోయం బాబూరావు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలి అంటూ గిరిజన శక్తి హుజూర్నగర్ అధ్యక్షులు అంజి నాయక్ డిమాండ్ చేశారు గతంలో లంబాడీలను ఎస్సీ జాబితాల నుంచి తొలగించాలని సుప్రీంకోర్టులో వారు పిటిషన్ చేశారు ఆ పిటిషన్ పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విచారణ చేయమని ఆదేశాలు జారీ చేసింది సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ గిరిజన శక్తి హుజూర్నగర్ నియోజవర్గ అధ్యక్షులు అంజి నాయక్ విలేకరుల సమావేశం నిర్మించి మాట్లాడారు దివంగత నేత ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలను 1976 పార్లమెంటు చట్టం ద్వారా గిరిజన జాబితాలలో చేర్చామన్నారు ఉమ్మడి రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒకే భాషకు సంస్కృతి జీవన విధానం ఉన్న తెగలను ఒకే కేటగిరీలో చేర్చాలని 108/1976 పార్లమెంట్ చట్ట ద్వారా రాష్ట్రపతి గెజిటెడ్ ద్వారా లంబాడి బంజారా. సుగాలి లను గిరిజనుల జాబితాలో చేర్చాలని గుర్తించారు వాస్తవాలు తెలియకుండా కొంతమంది హ సామర్థ పూరిత ఆలోచనలను కుట్రలు చేస్తున్నారని వెంకట్రావు లాంటి వారు కుట్రలను మానుకోవాలి హెచ్చరించారు రాజకీ ప్రయోజనాల కొరకు అసమర్థతగా భావిస్తున్న గిరిజన తెగల మధ్య విదేశాలు రెచ్చగొట్టారని సూచించారు రానున్న రోజులలో లంబాడీల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ మీనాక్షి నటరాజన్ స్పందించి వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు



# అనారోగ్యం నుండి కోలుకున్న

## క్యాద్గిరా మాజీ,ఎంపీటీసీ నాగేంద్రయ్య ను

## పరామర్శించిన హనుమాన్, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ బృందం

## ఫోన్ ద్వారా మాట్లాడిన మాజీ, ఎమ్మెల్యే నారాయణరావు



**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలం క్యాద్గిరా మాజీ,ఎంపీటీసీ మడపతి నాగేంద్రయ్య అనారోగ్యం నుండి కోలుకున్న అనంతరం,బషీరాబాద్ లోని ఆయన నివాసంలోహనుమాన్ దేవాలయ కమిటీ బృందం సభ్యులు. అదేవిధంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు సాయిలు గౌడ్, అదేవిధంగా మాజీ, ఎంపిటిసి మరియు ఏఎంసి డైరెక్టర్, జగన్నాథరావుకుల్కర్ణి మాజీ, ఎంపిటిసి పవన్ ఠాకూర్,మాజీ, వార్డ్ మెంబర్ రాజు,మండల బిజెపి మాజీ, మండల అధ్యక్షులు రాజకుమార్,ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. నాగేంద్రయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ, ఎమ్మెల్యే నారాయణరావుత్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.నాగేంద్రయ్య కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల లోపే నిరుద్యోగ నోటిఫికేషన్ వేయాలి

## సిపిఎం డిమాండ్

**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కేంద్రంలో కీతవారిగూడెం గ్రామంలో సుందరి భిక్షమయ్య భవన్లో జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల లోపే నిరుద్యోగ నోటిఫికేషన్ వేయాలని యాకూబ్ డిమాండ్ చేశారు నిధులు నియామకాల పేరుతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కానీ గత టిఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగాల విషయంలో ఉపాధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు ఇచ్చిన నోటిఫికేషన్ కూడా పేపర్ లీకేజీలు పరీక్షలు వాయిదా వేయటం కోర్టు వివాదాలు సృష్టించేలా ఉండడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళనకు గురి అయ్యారని అన్నారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ క్యాలెండర్ ఆవిష్కరణ చేసి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు యూత్ డిక్లరేషన్ ఇవ్వలేదని అన్నారు నిరుద్యోగులంతా కాంగ్రెస్ పార్టీని అధికారులకు తీసుకొచ్చారని గుర్తు చేశారు గత ప్రభుత్వం మాదిరిగానే నోటిఫికేషన్ల విషయంలో ఉదాసీనత సరైన కాదని అన్నారు ప్రభుత్వ రైతులు పొందుతున్న ప్రైవేట్ కంపెనీలో యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దీన్ని విస్మరించారని



ఆకుపన్నారు వెంటనే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ హెల్త్ డిపార్ట్మెంట్లో ఉన్న ఆర్ఎన్పి ప్రభుత్వంలో ఖాళీ ఉన్న అన్నిటిని కూడా బస్తీ చేయాలని డిమాండ్ చేశారు వితంతు పెన్షన్లు కూడా వృద్ధాప్య పెన్షన్లు 17 నెలల నుండి కొత్త పెన్షన్లు ఇంతవరకు ఈయకపోవడం బాధాకరమని అన్నారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇవ్వలేదు మీరు 17 నెలలు మూడు సంవత్సరాలుగా భర్తను కోల్పోయిన మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కొత్త పెన్షన్లు శాంక్షన్ చేయాలని డిమాండ్ చేశారు కమ్యూనిస్టులు ఎప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తారని అన్నారు ఈ కార్యక్రమం అంబటి భిక్షం అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య మండల కమిటీ సభ్యులు బి అర్జున్ మండవ సైదులు దోసపాటి భిక్షం బీ శ్రీనివాస్ జుట్టు కొండ కలమ్మ ఏనాల సోమయ్య పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవ కమిటీ పదో వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

## విద్యానగర్ కాలనీ 23వ డివిజన్.







**అక్షర విజేత ఖమ్మం:-** 23 వ డివిజన్ పరిధిలో గల విద్యా నగర్ కాలనీ వాసులు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 10 వ వార్షికోత్సవం సందర్బంగా అన్నదానం కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు రామిరెడ్డి , శ్రీనివాసరెడ్డి , ఫణిరాజ్ కుమార్ ల తో కలిసి అన్నదాన కార్యక్రమం లో 23 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి వి వి నరసింహారావు , దొడ్డా రామారావు , తిరుమలశెట్టి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు . అదేవిధంగా ఈ కార్యక్రమం లో గణేష్ ఉత్సవ కమిటీ మహిళలు కూడా పాల్గొని భక్తి శ్రద్ధ ల తో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . భక్తుల కు కమిటీ వారందరూ కలిసి వడ్డించడం జరిగింది . గణేష్ మహరాజ్ కి జై .

# ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంఈఓ హెచ్ఎం ఛత్రు నాయక్ అన్నారు



**అక్షర విజేత గరిడేపల్లి :** ఆదివారం గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో పనిచేస్తున్న ఎడవెల్లి బుచ్చిరెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో హెచ్ఎం శత్రునాయక్ పాల్గొని మాట్లాడుతూ బుచ్చిరెడ్డి చక్కని విద్యాబోధన అందించేవాడని పిల్లలతో మమేకమై విద్యాబుద్ధులు నేర్పే వాడని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారం అందించేవాడని ప్రభుత్వ నియమాల ప్రకారం ఏ ఉద్యోగికి అయినా రిటైర్మెంట్ తప్పదని అన్నారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరారు.. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎంఈఓ సత్యనారాయణరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు. వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు స్నేహితులు బంధువులు పాల్గొన్నారు..

# 48వ డివిజన్లో అల్లే సాయికిరణ్ సహకారంతో అన్నదాన



**అక్షర విజేత ఖమ్మం 3 టౌన్:-** అల్లే సాయి కిరణ్ సహకారంతో అన్నదానం చేపించడం జరిగింది స్థానిక 48 వ డివిజన్ లోని గణేష్ నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో పాల్గొనీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి మార్కెట్ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు అల్లే సాయికిరణ్ బోజెడ్ల సత్యనారాయణ సింగం అంజయ్య శ్రీనివాస్ నాయక్ వార శివ శాసనాల తరుణ్ సారంగపాణి హరీష్ జోగుపర్తి ఉపేందర్ కొయ్య బాలాజీ మల్సూర్ మరియు వారితో పాటు పాల్గొన్న డివిజన్ నాయకులు ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# సికింద్రాబాద్ కాంటోన్మెంట్ లో అనేక గణేశ్ మండపాలను సందర్శించిన నేతలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కాంటోన్మెంట్ నియోజకవర్గంలోని 2వ వార్డు కస్తూర్బా గాంధీ స్కూల్, పోలీస్ లైన్ యూత్ అసోసియేషన్, సిల్వర్ కంపౌండ్, డబుల్ బెడ్ రూమ్ హౌసెస్ సహా అనేక గణేశ్ మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాల్గొన్నారు. అలాగే, అనేక మండపాల నుంచి వచ్చిన ఆహ్వానాలను స్వీకరించి, అన్నదాన కార్యక్రమాలలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమార్ ముదిరాజ్, దేవెల్లపల్లి శ్రీనివాస్, శామ్ రెడ్డి, దేవరాజ్ సాగర్, ప్రవీణ్ కుమార్ గౌడ్, పార్టీ జీఎస్ ధనరాజ్, చంద్రకాంత్, శ్రవణ్ బాబు సర్, సుశీల్, విశాల్, నితీశ్, సూరజ్, అక్షయ్, దుర్గా గణేష్, నవీన్, జైహింద్ మల్లేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్స్ ముందస్తు అరెస్ట్





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** తమకు రావాల్సిన జీతాల గురించి హైదరాబాదులో జరుగుతున్న అసెంబ్లీ ముట్టడి కొరకు బయలుదేరుతున్న ఆశా వర్కర్స్ ను మల్యాల అంగడి బజార్ వద్ద ఆదివారం ఉదయం 7 గంటలకు ముందస్తు చర్యలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అరెస్టు చేసి మల్యాల పోలీస్ స్టేషన్ కితరలించినట్లు ఎస్సై నరేష్ తెలిపాడు.

# సింగపూర్ తెలుగు సమాజం గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో మల్లారెడ్డి

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు సమాజం ఏకతా భావం, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగాలని కోరుతూ అభినందనలు తెలిపారు.



# వాసిరెడ్డి శ్రీనివాసుని ఘనంగా సన్మానించిన జేఏసీ నాయకులు



**అక్షర విజేత ముదిగొండ:-** టీజీవో జిల్లా నాయకులు మరియు ముదిగొండ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వాసిరెడ్డి శ్రీనివాస్ ని ఘనంగా సత్కరించిసన్మానించిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టీ ఈ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ పెద్దలు ఏలూరి శ్రీనివాసరావు టీఎన్జీవోఎస్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జైపాల్ టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదేనదేనా శ్రీనివాసరావు పంచాయతి రాజ్ ఎంప్లాయిస్ మాజీ రాష్ట్ర నాయకులు వెంకటపతి రాజు మల్లెల రాజేంద్రప్రసాద్ టీఎన్జీవోఎస్ జిల్లా నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్ ఎర్ర రమేష్ ఎర్ర మల్ల శ్రీనివాసరావు సెర్పు ఉద్యోగ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు జంగా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభ విజయవంతం

## ముదిగొండ మండల ఎంఆర్పిఎస్ ఎంఎస్పి ఇన్చార్జ్ ఎల్ భద్రం మాదిగ.

## పడిశాల నాగేశ్వరరావు మాదిగ ఎమ్మెస్పి మండల అధ్యక్షులు



**అక్షర విజేత ముదిగొండ:-** వికలాంగులు వృద్ధులు ఆసరా మొదలగు వారి పింఛన్ అదనంగా 2000 రూపాయలు పెంచుటకై ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పెట్టిన హామీని నెరవేర్చకపోవడం చేత మరియు పింఛన్ తెంపునకు నీరుగార్చి దొంగలు తొక్కిన తీరుపై 30వ తారీఖున నేలకొండపల్లి శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన సభకు ముదిగొండ మండలం నుండి అత్యధిక సంఖ్యలో అన్ని వర్గాల వారు పాల్గొని అట్టి సమాజ ఉపయోగకరమైన సభను చేయడం జరిగింది ఈ సభలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ వికలాంగులు వృద్ధులు ఆసరా పింఛన్ మొదలగు పింఛన్లను తక్షణమే పెంచి వారి వారి ఖాతాల్లో వేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం సీత కన్ను వేసి ధీమా వ్యక్తం చేసినట్లయితే రాబోయే రోజుల్లో పింఛన్ కరమైన భారీ కార్యక్రమాన్ని చేపట్టవలసి వస్తుందని ప్రభుత్వాన్ని సునిశితంగా హెచ్చరించారు ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేసిన వికలాంగులు వృద్ధులు వితంతువులుఆస్తరాపించినదారులు ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాలవారు ప్రజలు కుల సంఘాల వారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపినారు.

# బిలీఫ్ హాస్పిటల్స్ అధినేత్రికి జన్మదిన శుభాకాంక్షలు

## జి వి వి ఎల్ నరసింహారావు 23 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోని బిలీఫ్ హాస్పిటల్స్ అధినేత్రి , ప్రముఖ పారిశ్రామికవేత్త మేడెంపూడి రమాజ్యోతి ని ఈరోజు మర్యాద పూర్వకంగా కలిసి వారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం మున్నూరు కాపు సంఘం నాయకులు 23 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవివి.ఎల్ నర్సింహా రావు , తిరుమలశెట్టి జయ ప్రకాష్ .

## పేకాట స్థావరంపై కృష్ణ పోలీసుల దాడి



**అక్షర విజేత:** కృష్ణ మండలకేంద్రంలోని కృష్ణ ఎస్సై నవీద్ మరియు పోలీస్ సిబ్బంది తో కలిసి చేగుంట గ్రామ శివారు విశ్వనాథ పాటిల్ వ్యవసాయ భూమిలో పేకాట ఆడుతున్న తెలుగు వెంకటేష్ తండ్రి శరణప్ప గ్రామం మక్తల్ , విజయ్ కుమార్ తండ్రి మల్లారెడ్డి,గ్రామం రాయచూరు షేక్ అహ్మద్ తండ్రి షేక్ హమీమ్ సాబ్ గ్రామం రాయచూరు ఫిరంగి తిప్పాన్నా తండ్రి తిమ్మప్ప,గ్రామం రాయచూరు శివప్ప తండ్రి తిక్కన,గ్రామం రాయచూరు వ్యక్తులు పేకాట ఆడుతుండగా దాడి చేసి వారి నుండి పేక ముక్కలు మరియు 14,200రూపాయలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్ ఐ నవీద్ తెలిపారు జూదాం పేకాట మట్కా ఎవరైనా అడినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కృష్ణ పోలీస్ ఎస్ ఐ నవీద్ తెలిపారు

## అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మల్లి బాబు యాదవ్





**అక్షర విజేత కామేపల్లి:-** మహాగణపతి నవరాత్రుల ఉత్సవం సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని రామాలయంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. వందలాది మంది పాల్గొన్న అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి న తదనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దాదాపు 130 సంవత్సరముల క్రితం ప్రారంభించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశ ప్రజల సమైక్యతకు స్వాతంత్ర ఉద్యమకాంక్షకు ప్రతీకగా నిలిచిపోయాయని, నాటినుండి నేటి వరకు ఏటేటా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రతి పల్లెలో నగరాలలో భారీ మండపాలతో, భారీ విగ్రహాల సెట్టింగులతో యువకులు అత్యుత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. గణపతి నవరాత్రుల కార్యక్రమాలను శాంతియుతంగా సుకృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆ గణనాథుని ఆశీర్వాదాలు కలిగాలని, గ్రామాలలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలతో పచ్చని పైర్లతో కళకళలాడాలని, భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో గుంటుపల్లి వెంకట్రావు, దిండిగల శబరి నాథ్, భూక్య నాగేంద్రబాబు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, జన్నారపు లింగయ్య, తోటకూర నరసింహారావు, పగిడిపల్లి రాములు దొడ్డ శ్రీను ఎర్రగడ్డ చంద్రయ్య, కత్రోజ్ రామయ్య,దేరంగుల తిరపయ్య, కె. నరసింహారావు, నాగండ్ల పిచ్చయ్య చింతల వెంకటేశ్వర్లు, దుద్దుకూరి ఉపేందర్, గంట శ్రీను పబ్బతి నరసింహారావు, మరియు భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పదవి విరమణ సత్కార మహోత్సవం



**అక్షర విజేత ఎర్రుపాలెం:** దైవికమైన సేవలో గత 20 సంవత్సరాల నుండి వివిధ పదవులు నిర్వహిస్తూ నేడు ఆలయ పర్యవేక్షకురాలు హోదాలో పదవి విరమణ పొందుతున్న కే విజయ కుమారికి ఆలయ ప్రాంగణంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్రావు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది ఘన సత్కార మహోత్సవం నిర్వహించారు. ఎర్రుపాలెం మండలం పరిధిలోని జమలాపురం తెలంగాణ రాష్ట్ర చిన్న తిరుపతిగా పేరు ప్రఖ్యాతులు గడించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కే విజయ కుమారి ఆలయ పర్యవేక్షకురాలుగా సేవలు కొనసాగిస్తూ, అనేక సంవత్సరాల నుంచి స్వామివారి సన్నిధిలో సేవ చేస్తూ తమ విధులకు వన్నెతెస్తూ దైవిక ఆచార సంప్రదాయాలను భక్తి ప్రభత్తులతో నిర్వహించి 2025 ఆగస్టు 31ఆదివారం రోజున పదవీ విరమణ పొందారు. పదవి విరమణ పొందిన కే విజయ్ కుమార్ కి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, ఆలయ అర్చకులు, దేవస్థానం సిబ్బంది శేష వస్త్రములు అందించి పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ, ఖమ్మం జిల్లా అర్చకుల సంఘం అధ్యక్షులు వీరభద్ర శర్మ,ఖమ్మం జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తోటకూర వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఎస్వీ కృష్ణచార్యులు,రామశర్మ, వంశి, దేవస్థాన అర్చకులు,సిబ్బంది, గ్రామస్తులు ఈ సత్కార మహోత్సవంలో పాల్గొని శుభాభినందనలు తెలిపారు

## గూడ్స్ రైలు కింద పడి వృద్ధురాలు మృతి



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఆర్థిక ఇబ్బందులు తాళలేక మనస్థాపన చెంది మిద్దె మేరమ్మ అనే వృద్ధురాలు గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు సమాచారం మేరకు ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన మిద్దె మేరమ్మ(70) తమ ఆర్థిక ఇబ్బందులు వల్ల ఎర్రుపాలెం రైల్వే నిలయంలో ఆదివారం ఉదయం పది గంటల సమయంలో గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు వారు తెలిపారు. ఇటి కేసును ఖమ్మం ఎస్ హెచ్ ఓ కె శ్రీనివాసరావు రిజిస్టర్ చేయగా మధిర అవుట్ పోస్ట్ రైల్వే ఇన్చార్జి వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసి మధిర ప్రభుత్వ ఆసుపత్రి శవగరానికి ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ సహకారంతో తరలించడం జరిగింది. బంధువులకు సమాచారం తెలిపి పోస్టుమార్టం అనంతరం బాడీని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు

## శివాజీ యూత్ గణేష్ మండపంలో అన్నదాని కార్యక్రమం

### పూజా కార్యక్రమంలో అన్నదాన ప్రభు జగదీష్. ప్రేమ్ లాల్





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపంలో ఐదవ రోజు జగదీష్. ప్రేమ్ లాల్ దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు అలాగే అన్నదన్న కార్యక్రమం నిర్వహించారు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళ గణనాధుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మునగపాటి నవీన్. ములగాషా సత్తయ్య ముదిరాజ్. సన్నీల శివ ముదిరాజ్. బలచారి. శ్రీకాంత్ ముదిరాజ్. శీను ముదిరాజ్. దూసకంటి ప్రభాకర్. దూసకంటి శీను. నాగేష్. మనీ ముదిరాజ్. గణేష్ ముదిరాజ్. నరేష్ తోట బాయ్ . తేజ ముదిరాజ్. శ్రీకాంత్ ముదిరాజ్. జస్వంత్ ముదిరాజ్. శ్రావణ్. శివాజీ యూత్ భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# బలహీన వర్గాల విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధిలోకి రావాలి

















### 100 సంవత్సరాల దేశ స్వరాజ్యంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయ ఉత్సవాలు నిర్వహించాలి

### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

### వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్ గుర్తి గ్రామంలో ఉన్న ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సందీపని గురుకుల నూతన భవన ప్రారంభించిన మంత్రి

**అక్షర విజేత: తాండూరు :** దేశం అభివృద్ధి చెందాలంటే దేశ వ్యవస్థ ఇతరులపై ఆధారపడకుండా దేశంలోనే సమృద్ధి అయ్యేలా స్వరాజ్యం ఏర్పాటు చేసుకోవాలని అప్పుడే మన పరిపాలనలో మనం అభివృద్ధి చెందగలుగుతామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్ గుర్తి గ్రామంలో ఉన్న ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సందీపని గురుకుల నూతన భవన ప్రారంభానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎటువంటి మార్పుకైనా గ్రామీణ ప్రాంతాల నుంచి ఉద్యమం ఉండాలన్నారు. మన దేశం స్వరాజ్య దేశంగా ఎదగాలని, ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలవాలంటే అందుకు ఏకలవ్య గురుకులాల ద్వారానే సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. వికారాబాద్ జిల్లా విద్యాపరంగా అభివృద్ధిలో వెనకబడి ఉందని మంత్రి అన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. రాబోయే 100 సంవత్సరాల దేశ స్వరాజ్యంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయ ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. పాఠశాలల్లో యోగాను అమలు చేయాలని, దీనివల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో జీవించవచ్చని మంత్రి తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మనసుపెట్టి పనిచేస్తే ఏదైనా సాధ్యం అవుతుందన్నారు. సమాజ మార్పులో భాగంగా ఎన్నో సంస్కరణలు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమాజ మార్పులో భాగంగా మారుమూల ప్రాంతాల్లో గురుకులాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యను వ్యాపార సంస్థలు గా కాకుండా జ్ఞానాన్ని పెంపొందించే దిశగా ఉండాలని. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలను పూర్వవైభవానికి తీసుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకుగాను ఉద్యోగ భరోసా నిమిత్తం ఏటీసీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కులాలకు అతీతంగా విద్యను అభ్యసించాలన్న సదుద్దేశంతో 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అదేవిధంగా ప్రజలకు నాణ్యమైన జానీ అందించేందుకు పెద్ద మొత్తంలో ఆసుపత్రులను నిర్మించేందుకు అధిక నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ముందుగా సందీపని గురుకుల ఆవరణలో మంత్రి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో , విశ్రాంత ఐఏఎస్ అధికారి, రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్(జమ్మూ అండ్ కాశ్మీర్) సతీష్ చంద్ర , జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగయ్య, చైర్మన్ పి. వెంకటేశ్వరరావు, సందీపని గురుకులం చైర్మన్ మల్లారెడ్డి, ఎస్బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్, వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన ప్రొఫెసర్స్, డాక్టర్లు లు పాల్గొన్నారు.

## కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి నాయకులు

### దేశ ప్రధాని నరేంద్ర మోడీ తన తల్లి పైన అణిచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ తన అనుచరులు..





**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం మున్సిపాలిటీ పరిధిలో మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పైన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఆయన అనుచరులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు చర్లపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగిందిఈ సందర్భంగా సీనియర్ నాయకులు డి. నాదం, ఎం. లక్ష్మణ్ గౌడ్,టీ.ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచం దేశాలలో అత్యంత ప్రజాధరణ కలిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి అని, గతం లో కూడా ఇదే మాదిరిగా ఇష్టానుసారం తెలివి లేకుండా ,అవగాహన లేకుండా మాట్లాడితే సుప్రీంకోర్టు కూడా తీవ్రంగా మందలించడంతో పాటు క్షమాపణ చెప్పాలని తీర్పు ఇచ్చింది .అయినా రాహుల్ గాంధీకి బుద్ధి రాలేదు,ఇక ఇలాంటివి సహించబోమని బీజేపీ నాయకులు తీవ్రంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఇస్లావత్ హరినాయక్ డివిజన్ జి.ఎస్ పవన్కుమార్, సీనియర్ నాయకులు బ్రహ్మచారి వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ రామకృష్ణ గౌడ్ , న.జనార్ధన్ ,యువ మోర్చా అధ్యక్షులు వీ రాంబాబు , ఎస్సీ మోర్చా అధ్యక్షులు దయానంద్, యాదయ్య ,అప్పి శ్రీకాంత్ , వివేక్, అనిల్, మొదలగు వారు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకు ఘన సన్మానం









**అక్షర విజేత ఖమ్మం కలెక్టరేట్:-** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, డిప్యూటీ డైరెక్టర్ మరియు తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఖమ్మం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం తొలి పలుకులు తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు , కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మధిర నియోజకవర్గం, పి శ్రీనివాసరెడ్డి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ), టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మరియు ఇతర అధికారులు అదేవిధంగా టీఈజేఏసీ, టి జి ఓ, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన కస్తాల సత్యనారాయణ 1991 సెప్టెంబర్ 7న వాజేడు గ్రామంలో గ్రూప్ 2 వార్డెన్ గా ఉద్యోగ నియామకం జరిగింది ఉద్యోగ ప్రస్థానంలో అనేక పదోన్నతులు పొంది డిడి సోషల్ వెల్ఫేర్ గా పదవి విరమణ చేశారు విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకున్న కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారుల చేత మనన్లు పొందారు తన ఉద్యోగ జీవితంలో వివిధ హోదాలలో అధికార బాధ్యతలు స్వీకరించి నిబద్ధత గల ప్రభుత్వాధికారిగా ప్రజలతో మమేకమై తోటి ఉద్యోగస్తులతో అభిమానంతో వ్యవహరిస్తూ సోషల్ వెల్ఫేర్ శాఖను ప్రజలకు చేరువచేయుటలో కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించటానికి అహర్నిశలు కృషి చేశారని అభినందించారు సంఘాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారని అభినందించారు రైతు కుటుంబం నుంచి వచ్చిన సత్యనారాయణ వ్యవసాయం పట్ల కుటుంబ బంధాలకు ఎక్కువగా విలువలు ఇచ్చే వారిని అభినందించారు. అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారిగా విశేషమైన సేవలు అందించారని విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దటంలో ఘననీయమైన పాత్ర వహించారని భవిష్యత్తులో ఇదే సేవా గుణాన్ని కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్నిదేశించి కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమకు సహకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ కి షెడ్యూల్ క్యాస్ట్ జిల్లా కార్యాలయ సిబ్బందికి, వసతి గృహ సంక్షేమ అధికారులకు, తమ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఉద్యోగ విధి నిర్వహణలో తన కుటుంబ సభ్యుల యొక్క సహకారం మరువలేనిదని అర్ధాంగి శ్రీమతి వసంత ని తమ కుమారులను కోడళ్లను తమ అన్న వదినలను బావ కొండబాల కోటేశ్వరరావు సహకారం వారి బావమరిది సహకారం ఎప్పటికీ గుర్తుంచుకుంటానని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంఘం వెంకట పుల్లయ్య, మహేష్, టీఎన్జీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదేన శ్రీనివాసరావు, రాష్ట్ర బాధ్యులు జయపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, కస్తాల వెంకటేశ్వరరావు, టీజీవో జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేష ప్రసాద్, టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్, టి సి ఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్, టీజీవో అసోసియేటర్ ప్రెసిడెంట్ భానోతు దస్రు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు అమర్నేని రామారావు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధిపతి రవిబాబు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గుడికందుల జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ విజయలక్ష్మి, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా ఖజానా ఉపసంచాలకులు వెంటపల్లి సత్యనారాయణ డిఎం సివిల్ సప్లై అధికారిని శ్రీలత జిల్లా డి సి ఐ ఎస్ కనపర్తి వెంకటేశ్వర్లు మైనార్టీ డిపార్ట్మెంట్ ఆర్ సి ఓ అరుణ కుమారి కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి టిజిఓ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి జి ఉషాశ్రీ కార్యదర్శి పి సుధారాణి రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటపతి రాజు ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రాజేష్ తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి పి ఆర్ టి ఓ జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు టీపీటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుబ్బయ్య స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ఆల్ పెన్షనర్ యూనియన్ జిల్లా బాధ్యులు యుగంధర్ పి ఆర్ టి యు పెన్షనర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మధుగారు వై.వి జి జి ఎల్ ఏ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల రాణి కార్యదర్శి నాగేశ్వరరావు,టైగలా రాష్ట్ర అధ్యక్షులు నయం పాషా జిల్లా బాధ్యతలు గణేష్ శంకర్ తెలంగాణ జూనియర్ లెక్చరర్ లెక్చరర్స్ అసోసియేషన్-711 మోదుగు వెంకటేశ్వర్లు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా కృష్ణార్జునరావ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్ డి ఎల్ పి ఓ రాంబాబు సూరంపల్లి రాంబాబు రమేష్ డాక్టర్ హరీష్ మంజుల శారద అరుణకుమారి బాలాజీ వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు తాజుద్దీన్ నాగేంద్ర కుమారి, వెక్కిరాల శ్రీనివాస్, నెల్లూరి నాగేశ్వరరావు కంభం తిరుపతిరావు, విజయ, కోమలి, వెంకటరెడ్డి, అస్లాం, రాకేష్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు హాస్టల్ వెల్ఫేర్ సిబ్బంది విద్యార్థి సంఘ నాయకులు మీడియా మిత్రులు కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** జాతీయ ఆరోగ్య మిషన్లో పనిచేస్తున్న వివిధ రకాల సిబ్బందిని ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ అన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అసిఫాబాద్లోని మోడల్ స్కూల్లో జిల్లా మహాసభ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగా రామ రాజేష్ ఖన్నా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్న ప్రభుత్వ సంస్థలో పనిచేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు సవరించి పెంచకుండా గత ప్రభుత్వం లాగే దాట వేస్తుందని వెంటనే కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు అనేక పోరాటాల వల్ల సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఎన్డీయే ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసి కార్మిక హక్కులను లేబర్ లను తీసుకొచ్చి కార్పొరేట్ పెట్టుబ డిదారులకు మేలు చేస్తున్న కోడ్లను రాష్ట్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్లను అమలు చేస్తామని ప్రకటించటం ఎన్డీయే ప్రభుత్వ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు ఈ




కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ అల్ క్యాడర్స్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్.సురేష్ నాయక్ మధుకర్ నాయకులు చిరంజీవి ముస్తక్ శ్రీనివాస్ తోపాటు పాల్గొన్నారు నూతన కమిటీ ఎన్నికజాతీయ ఆరోగ్య మిషన్ నూతన కమిటీని రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు ఎన్ హెచ్ ఎం జిల్లా




అధ్యక్షుడుగా బోగే ఉపేందర్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుగా జి.గణేష్, ఎండె షకీల్ ఉపాధ్యక్షులుగా ఏ. చిరంజీవి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుడి పెల్లి మధుకర్ సహాయ కార్యదర్శిగా ముస్తాక్ కోశాధికారి సీహెచ్ నాగేష్ ఏకగ్రీవ రిగా ఎన్నికయ్యారు.

# సుల్తాన్ పూర్ గ్రామ సమస్యలు పరిష్కరించాలి



మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని కోరిన గ్రామస్తులు

సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా పోరాడుతాం



అందేలా శ్రీరాములు యాదవ్

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కారం చేయాలని ఈరోజు గ్రామస్తులు అందరూ కలిసి బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు,ని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తో మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న సుల్తాన్ పూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని మహిళలందరూ కాలినడకన మల్లాపూర్ గ్రామానికి చేరుకుని బస్సు ఎక్కుతున్నామని తెలిపారు. సరైన బస్తీ దవఖానాలు, అంగన్వాడి కేంద్రాలు లేక సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇట్టి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం శ్రీరాములు, మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ప్రభుత్వంతో పోరాడుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, కార్యదర్శులు చైతన్య ప్రవీణ్ గౌడ్, బీజేవైఎం నాయకులు వరికుప్పల కిరణ్ రాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గృహ హింస చేస్తున్న సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్...

## భార్య కూతురును రోడ్డున పడేసిన కానిస్టేబుల్ శ్రీహరి

**అక్షర విజేత:చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలోనే ఆదివారం పెందోట శ్రీహరి అనే సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ తన భార్య పెందోట స్రవంతిని కూతురును కనికరం లేకుండా నిర్దాక్షిణ్యంగా రోడ్డున పడేసిన ఘటన పలువురిని కన్నీరు పెట్టించింది.ఇక వివరాల్లోకి వెళితే బాధితురాలు పెందోట స్రవంతి స్వగ్రామం చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం శ్రీహరిది అదే మండలం సుందరగిరి కాగా శ్రీహరికి స్రవంతికి 2011వ సంవత్సరంలో పెద్దలు కుదిర్చిన వివాహం జరిగింది,వారికి 12 సంవత్సరాల కూతురు కూడా ఉంది.శ్రీహరి సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా హైదరాబాదులోని ఓ కేంద్ర ప్రభుత్వ సంస్థలో విధులు నిర్వహిస్తున్నాడు.అప్పటి నుండి శ్రీహరిలో మార్పులు వచ్చింది.తన భార్య స్రవంతిని గృహ హింసకు గురిచేస్తున్నాడు,స్రవంతి సుందరగిరిలో తన అత్తగారింట్లో జీవనోపాధి నిమిత్తం బట్టలు కుట్టుకుంటూ కూతురుతో కలిసి జీవనం సాగిస్తుంది.శ్రీహరి ఇంటికి వస్తూ పదే పదే గొడవలు పెడుతూ స్రవంతిని ఇంట్లో నుండి వెళ్లగొడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.దీనిపై స్రవంతి చిగురుమామిడి పోలీస్ స్టేషన్ లో, కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది,అయినప్పటికి సమస్య పరిష్కారం కావడం లేదు.శ్రీహరి చిగురుమామిడికి ఎప్పుడు కొత్త ఎస్ఐ బాధ్యతలు స్వీకరిస్తారో అప్పుడు శ్రీహరి గొడవ చేస్తున్నాడు.కేశపట్నంకి చెందిన ఓ జర్నలిస్ట్ సహకారంతో పైరవీలు చేస్తూ సమస్య పరిష్కారం కాకుండా దాటవేస్తున్నాడు.ఈ మధ్యకాలంలో తిమ్మాపూర్ సీఐ కూడా వారిని పిలిపించి కౌన్సింగ్ చేసినప్పటికి ఆదివారం శ్రీహరి నిర్దాక్షిణ్యంగా భార్య కూతురుని చిగురుమామిడి పోలీస్ స్టేషన్ కు సమీపంలో ఇంట్లో సామాగ్రితో రోడ్డున పడేసి వెళ్ళాడు.అక్కడ స్థానికులు చూసుకుంటూ ఉన్నారు తప్ప వారికి సహకరించే వారు లేరు.బాధిత మహిళకు న్యాయం చేయాలని కోరుతుంది.



# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న అందేలా శ్రీరాములు యాదవ్







**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు కాలనీలలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసినటువంటి విఘ్నేశ్వరుడి మండపాలను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, సందర్శించి బొజ్జ గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తుక్కుగూడ మున్సిపాలిటీలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్, రామిడి వీరకర్ణ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నియోజకవర్గ అధ్యక్షులు కీసర గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కోడూరు సోమేశ్వర్, విశ్వహిందూ పరిషత్ నాయకులు కళ్లెం రాజేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, చిల్లంపల్లి రాజశేఖర్, జిల్లా కౌన్సిల్



సభ్యులు శివారెడ్డి, విక్కీ సాగర్, బిట్టు, లక్ష్మీనారాయణ యాదవ్, శ్రీనివాస్ చారి, బీజేవైఎం నాయకులు ప్రదీప్, మనీష్ ముదిరాజ్,



జెడి పవన్, సతీష్ నంద, రాంబాబు గౌడ్, కుమార్ చారి, జంగా చారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ఇంటి వద్దకే సీఎంర్ఫ్ చెక్కులు



## పేదలందరికీ మంచి ఆరోగ్యం, ఆహారం, ఇందిరమ్మ ఇళ్లు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

## ప్రజా సమస్యలు తెలుసుకుంటూనే విఘ్నేశ్వర దైవదర్శనం కేఎల్ఆర్

**అక్షర విజేత మహేశ్వరం :** సేవకుడే నాయకుడు అన్న సిద్ధాంతాన్నిఆచరించి చూపే జనసేనాని కిచ్చెన్న.ఎంత బిజీగా ఉన్నా... పేద ప్రజలు తన వద్దకు వచ్చారంటే ముందుగా వారి సమస్యలు తెలుసుకునే గుణం. మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథులను లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు.ఆ సందర్భంగా సరూర్ నగర్ భగత్ సింగ్ నగర్ లో ఏకదంతుడికి పూజ చేసిన అనంతరం... మహేశ్వరి అనే మహిళకు సీఎంర్ఫ్ రూ.60వేల చెక్కును అందజేశారు. చెక్కుల కోసం కార్యాలయం చుట్టూ తిప్పించుకునే బిఆర్ఎస్ పాలన కంటే... ప్రజాపాలనలో ప్రజల వద్దకే సీఎంర్ఫ్ చెక్కులు తీసుకొచ్చిన కేఎల్ఆర్,కు ధన్యవాదలు తెలిపారు భగత్ సింగ్ నగర్ వాసులు.అంతకు ముందు మహేశ్వరం పట్టణంలో ఇళ్లు లేవని గతంలో చెప్పిన పేద మహిళలు... కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,ని కలిసి ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన విషయాన్ని తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా మంజూరు కాని వారికి త్వరలోనే ఇండ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. గూడు (ఇందిరమ్మ ఇళ్లు), కడుపునిండా అన్నం (సన్నబియ్యం) పేదలకు అందించటమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యం అన్నారు,



# సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం

## ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మండలం లో ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జెండా ఆవిష్కరించిన టి యు ఎఫ్ ఐ డి సి కార్పొరేషన్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు: చల్లా నర్సింహారెడ్డి,,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%౿% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, జెండా ఆవిష్కరించిన జరిగినది మరియు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జితేందర్, మహేశ్వరం కాంసెన్సీ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్ ,ఈ యొక్క కార్యక్రమంలో,కాకిశ్వర్ ముదిరాజ్, ఏ,మోహన్ రెడ్డి ,అవుల యాదయ్య,మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుబాన్ యాదవ్ మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ ప్రెడెంట్ గొల్లూరి రాజు,అల్లె కుమార్ మహేశ్వరం శివగంగ టెంపుల్ చైర్మన్ జిల్లా నాయకులు, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారు గల లాజర్ , యూత్ అధ్యక్షుడు సన్నగంటి ఆకాష్ ,,బొర్రా దయాకర్, దబ్బుగూడ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు , దేవేందర్, చందు, దర్శన్, చెన్నయ్య,మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, డైరెక్టర్లు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీహెచ్సీ కార్మికులకు జీతాలు ఇవ్వాలి సిర్పూర్ ఎమ్మెల్యే



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు ఆదివారం అసెంబ్లీలో మాట్లాడుతూ, క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010ను తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయడాన్ని సమర్థించారు. ఈ చట్టం ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులలో అవకతవకలను తగ్గిస్తుందని ఆయన అన్నారు. అయితే, కాగజ్ నగర్ సీహెచ్ సీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గత 6-8 నెలలుగా జీతాలు, ఈఎస్ఐ, పీఎఫ్ పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, ఏజెన్సీ దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని, నెలకు 10-12 వేల రూపాయల వేతనంతో కుటుంబాన్ని పోషించుకుంంటున్న ఉద్యోగులకు ప్రతి నెల మొదటి వారంలోపు జీతాలు అందేలా ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన అసెంబ్లీలో కోరారు.

# విషాదం.. డ్యాములో స్నానానికి వెళ్లి ఒక యువకుడు గల్లంతు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమరంభీం జిల్లా కాగజ్ నగర్ మండలం కొసిని డ్యాములో స్నానానికి వెళ్లిన ముగ్గురు యువకులలో ఒకరు గల్లంతయ్యారు. కాగజ్ నగర్ బాలాజీనగర్కు చెందిన అంకిత్ రాథొడ్ అనే పదవ తరగతి విద్యార్థి నీటిలో కొట్టుకుపోయాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయాలి సిర్పూర్ ఎమ్మెల్యే



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** హైదరాబాద్లో ఆదివారం అసెంబ్లీలో సిర్పూర్ శాసనసభ్యుడు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలోని మున్సిపాలిటీలు నిధుల కొరతతో కుదేలవుతున్నాయని విమర్శించారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీకి గత 22 నెలలుగా నిధులు విడుదల కాలేదని, శానిటేషన్ కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు మరమ్మతులకు నోచుకోలేదని, వెంటనే నిధులు విడుదల చేసి మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## అమ్మాయీ ఈ రెక్కలున్నాయా..?!



మహిళంటే ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం.. ఇవన్నీ పాత ముచ్చట్లు! నేటి మహిళ అంటే ఓ గేమ్‌చేంజర్. పాలసీ డిసైడర్. అమ్మగా లాలించడమూ తెలుసు.. అమ్మోరులా చెండాడటమూ తెలుసు! ఆమె సమర్థతకు అధికారం తోడైతే.. అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయని నిరూపిస్తున్న వారెందరో! అటువంటి మహిళామూర్తులకు 'జిందగీ' తరఫున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ప్రజారక్షణ విభాగంలో పనిచేసిన కొందరి విజయ వీరగాథలు మీకోసం. గువ్వలా ఎగరాలనీ నింగిని తాకాలనీ ఆశపడే ఆడపిల్లలెందరో. చదువులో ర్యాంకులు, కళాశాలలో పట్టాలు మొట్టమొదట ఒడిసి పట్టేదీ వాళ్లే. ముద్దార నేర్పిస్తే ముదితలు నేర్వలేని విద్య లేదని కవీంద్రులు చెప్పిన మాట అక్షర సత్యమే. అయితే జీవితం అన్నిటినీ ముద్దుగా నేర్పదు. పడేశాకే పరుగెలా పెట్టాలో చెబుతుంది. చిన్ననాటి ఆ విషయాన్ని పెద్దయ్యాక కూడా గుర్తుంచుకోవాలి. మనకెదురయ్యే సవాళ్లను ఒడుపుగా అధిగమించడం తెలుసుకోవాలి. విద్యాలయం బయటికొచ్చాక కావాల్సిన నైపుణ్యాలు వేరు. అవే బతుకు పోటీలో ర్యాంకుల్ని కట్టబెడతాయి. ఆకాశపుటంచులు అందుకొనేందుకు రెక్కలవుతాయి. ఎదగాలన్న కోరిక ఉన్న ఆడపిల్లగా, మరి మీకున్నాయా ఆ రెక్కలు!

### ధైర్యమే ఆభరణం

ఉద్యోగం, వ్యాపారం మనం ఎంచుకున్న వృత్తి ఏదైనా సరే పని చేసేటప్పుడు కాన్ఫిడెంట్‌గా కనిపించడం చాలా ముఖ్యం. అప్పుడే ఎదుటివారు మనల్ని నమ్మగలుగుతారు. మనం ఎంత సమర్థులమైనా సరే, అది మన మాటలో, హావభావాల్లో సుస్పష్టంగా కనిపించకపోతే మనం ఆ పనిలో విజయాన్ని సాధించడం కష్టమవుతుంది. ముఖ్యంగా ఆఫీసుల్లో పెద్ద ప్రాజెక్టులు, వ్యాపారాల్లో పెద్దమొత్తంలో సొమ్ములు మనచేతిలో పెట్టాలంటే మనం అందుకు తగ్గ మనిషిలా అనిపించాలి, అలాగే కనిపించాలి. అందుకు ముందుగా మనల్ని మనం నమ్మడం ముఖ్యం. మన సమర్థతకు మనమే కొన్ని పరీక్షలు పెట్టుకుంటూ వాటిని దాటుతూ వెళితే మన మీద మనకు భరోసా వస్తుంది. ఎన్ని పరీక్షలు ఎదుర్కొంటే అంత గట్టిపడతాం. అదే మనల్ని మరోమెట్టు ఎక్కేలా చేస్తుంది. అందుకే గడపదాటే ముందు తప్పనిసరిగా ధరించాల్సిన ఆభరణాల్లో ధైర్యాన్నీ చేర్చుకోవాలి.

### సామర్థ్యాలు పెంచుకోండి

పుస్తకం చదవాలంటే ముందు మనం అక్షరం నేర్వాలి. అలాగే వృత్తిలో రాణించాలంటే కొన్ని నైపుణ్యాలు పెంచుకోవాలి. ఇంగ్లిష్ అవసరం అయినచోట దాన్ని స్పష్టంగా ఆత్మవిశ్వాసంతో మాట్లాడగలిగేలా సాధన చేయాలి. దానిమీద పట్టు సాధించాలి. మనమేంటో ఎదుటివాళ్లకు తెలియజేసేది మన మాటే. అందులో తడబడ్డామంటే ఎంత సబ్జెక్ట్ ఉన్నా అవతలి మనుషులకు అది తెలిసే అవకాశం లేదు. అలాగే చదువు పూర్తయ్యాక ఆఫీసులో పనిచేయడానికి కొన్ని కంప్యూటర్ లాంగ్వేజ్‌లు అవసరం అవుతాయి. కొన్ని ప్రాజెక్టులు పూర్తిచేయాల్సి ఉంటుంది. వాటిని ప్రాక్టికల్ పద్ధతిలో పూర్తిచేసి బయటికి వస్తే సులభంగా ఉద్యోగ వ్యాపారాల్లో రాణించవచ్చు. అక్కడి యుద్ధానికి ఇవే ప్రధానమైన ఆయుధాలు మరి!

### మార్పునకు సిద్ధంగా

ఎవరైనా కంఫర్ట్‌జోన్ నుంచి బయటికి రావడానికి అంతగా ఇష్టపడరు. కానీ దాన్నుంచి బయటపడి కాస్త రిస్క్ తీసుకోగలిగిన వాళ్లే విజయం సాధించిన వాళ్లలో ముందు ఉంటారన్నది తిరుగులేని నిజం. ఆడపిల్లలమంటూ అనవసరమైన అడ్డుగోడలు పెట్టుకోకుండా, కాస్త ముందుకువచ్చి పనుల్లో భాగస్వాములు కాగలిగితే ముఖ్యమైన వ్యక్తులుగా మీకు తప్పకుండా గుర్తింపు లభిస్తుంది. మనకు చేతగాని విషయాన్ని చూసి నేర్చుకోవడం, చేతనైన పనిని చొరవగా తీసుకోవడం రెండూ ఇక్కడ ముఖ్యమే. అలా కాకుండా, మనకు తెలిసిన పనిని కాస్త అలవాటైన చోటే ఉండి చేయాలనుకుంటే మనల్ని మనం ఎదుగుదలకు దూరం చేసుకున్నట్టే. ఇప్పుడు మీరు కూర్చున్న చోటు కూడా అంతకుముందు మీకు కొత్తదే అన్న విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

### గాసిప్ ఓ నెగెటివ్

గాసిపింగ్ అన్నది ఓ నెగెటివ్ వైబ్రేషన్ అంటాడు 'గుడ్ వైబ్స్' పుస్తక రచయిత వెక్స్ కింగ్. ఒక మనిషిని చూస్తే లేదా వాళ్ల చుట్టుపక్కల ఉంటే ఎలాంటి అనుభూతి కలుగుతుంది అనేదే వైబ్ అన్నమాట. అక్కడ మంచి వైబ్ ఉంది బ్రో అని కొన్ని ప్రదేశాల గురించి చెప్పినా అదే అర్థం. మనం తినే ఆహారానికీ, మన ఆలోచనలకూ కూడా ఈ వైబ్ ఉంటుందంటాడు రచయిత. అందులో, గాసిప్.. అంటే ఒకరి గురించి లేనిపోనివి మాట్లాడుతూ ఉండటం, ప్రచారం చేయడంలాంటివి బ్యాడ్ వైబ్ లేదా నెగెటివ్ వైబ్ కిందికి వస్తుందంటాడు. నిజంగానే కూడా గాసిపింగ్ చేయడం అన్నది అస్సలు మంచి విషయం కాదు. వ్యక్తుల పరోక్షంలో వారి గురించి మాట్లాడటం ఆఫీసుల్లో ఒక్కొక్కసారి మనకు ఇబ్బందుల్నీ తెచ్చిపెట్టే అవకాశం ఉంది. నలుగురిలో మెదిలేటప్పుడు హుందాగా మన పని మనం చేసుకుపోవడమే తప్ప ఇలాంటి ప్రచారాల్లో తలదూర్చకపోవడమే మంచిది. ఒకవేళ అలాంటి సందర్భం ఎదురైనా తప్పించుకునే ప్రయత్నం చేయాలి. మన పై అధికారి లేదా సహచరులు మనల్ని ఇబ్బంది పెట్టేలా మాట్లాడితే నేరుగా వారితోనే దాన్ని చర్చించండి. అలా ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందో కనుక్కొనే ప్రయత్నం చేయండి. మీ అభిప్రాయమూ చెప్పండి. అలా కాకుండా మీ ఫీలింగ్స్ ఇతరులతో పంచుకుంటే అది వక్రమార్గంలో వారికి చేరి, అపార్థం మరింత పెరిగే ప్రమాదం ఏర్పడుతుంది.

## ఈ చిట్కాలను పాటిస్తే.. ఎంతటి గార పట్టిన దంతాలు అయినా తెల్లగా మారాల్సిందే..!

దంతాలు తెల్లగా మెరిసిపోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ కొందరికి దురదృష్టవశాత్తూ చిన్నతనం నుంచే ఫ్లోరోసిస్ సమస్య ఉంటుంది. కొందరికి మాత్రం సరిగ్గా దంతాలను తోమకపోవడం వల్ల, పలు ఇతర కారణాల వల్ల దంతాలు పసుపు రంగులోకి మారుతుంటాయి. అయితే నిత్యం పలు చిట్కాలను పాటించడం ద్వారా ఎంతటి పసుపు రంగులో ఉండే దంతాలను అయినా సరే తెల్లగా మార్చుకోవచ్చు. తెల్లగా ఉండే దంతాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు, నలుగురిలోనూ ఎలాంటి జంకు లేకుండా నవ్వేలా చేస్తాయి. దంతాలు తెల్లగా మారాలంటే పాటించాల్సిన ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆయిల్ పుల్లింగ్..

పూర్వకాలంలో మన పెద్దలు రోజూ ఆయిల్ పుల్లింగ్ చేసేవారు. ఇప్పుడు ఈ పద్ధతిని ఎవరూ పాటించడం లేదు. కానీ దంతాలు, నోరు, చిగుళ్ల ఆరోగ్యానికి ఆయిల్ పుల్లింగ్ ఎంతగానో దోహదం చేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ కొబ్బరినూనెను నోట్లో పోసుకుని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆయిల్ పుల్లింగ్ చేయాలి. నోట్లో అణువణువూ ఆ నూనెను తిప్పుతూ పుక్కిలించాలి. ఈ విధంగా రోజూ చేయాలి. కొబ్బరినూనెలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే ఇన్‌ఫెక్షన్లను, క్రిములను తొలగిస్తాయి. దీంతో నోటి దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తొలగిపోతుంది. అలాగే దంతాలపై పేరుకుపోయి ఉండే పాచి, గార పోయి దంతాలు తెల్లగా మారి మెరుస్తాయి. చిగుళ్లు కూడా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

### బేకింగ్ సోడా, నిమ్మరసం..


బేకింగ్ సోడా, నిమ్మరసం కలిపి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంతో దంతాలను తోముకోవాలి. ఇది సహజసిద్ధమైన పేస్ట్‌లా పనిచేస్తుంది. దీంతో నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన నుంచి విముక్తి లభిస్తుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. దంతాలపై ఉండే పాచి, గార పోయి దంతాలు తెల్లగా మారుతాయి. యాక్టివేటెడ్ చార్ కోల్‌ను ఉపయోగించి కూడా దంతాలను తెల్లగా మార్చుకోవచ్చు. ఇందుకు గాను మార్కెట్‌లో లభించే యాక్టివేటెడ్ చార్ కోల్‌ను వాడాలి. మనం కర్రను మండించగా వచ్చే బొగ్గును వాడకూడదు. మార్కెట్‌లో మనకు ప్రత్యేకంగా యాక్టివేటెడ్ చార్ కోల్ లభిస్తుంది. దీన్ని పొడిలా చేసి నీటితో కలిపి పేస్ట్‌లా చేసి దాంతో దంతాలను తోముకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే దంతాలు తెల్లగా మారుతాయి. నోరు ఆరోగ్యంగా ఉంటుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది.

### పసుపు, ఉప్పు, ఆవనూనె..



పసుపు, ఉప్పు, ఆవనూనెలను సమాన బాగాల్లో తీసుకుని పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంతో దంతాలను తోముకోవచ్చు. ఈ మిశ్రమంలో శక్తివంతమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నోటి దుర్వాసన నుంచి విముక్తిని అందిస్తాయి. దంతాలపై ఉండే పాచి, గారను తొలగించి దంతాలు తెల్లగా మారేలా చేస్తాయి. ఈ మిశ్రమాన్ని ఉపయోగించాక శుభ్రంగా నోటిని కడుక్కోవాలి. లోపలికి మింగకూడదు. అలాగే దంతాలను తెల్లగా చేయడంలో స్ట్రాబెర్రీ, బేకింగ్ సోడా మిశ్రమం కూడా బాగానే పనిచేస్తుంది. ఒక స్ట్రాబెర్రీని బాగా నలిపి పేస్ట్‌లా చేసి అందులో కాస్త బేకింగ్ సోడా వేసి కలపాలి. ఈ మిశ్రమంతో దంతాలను తోముతూ ఉంటే కొద్ది రోజుల్లోనే దంతాలు తెల్లగా మారుతాయి. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల దంతాలను తెల్లగా మార్చుకోవచ్చు. నోరు, చిగుళ్లు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.

## సరైన సమయమిదే రాజీనామా చేయండి!



తెలంగాణలో గత ఏడాదిగా ప్రజల్లో, పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో, న్యాయస్థానాల్లో నలుగుతున్న 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు వివాదం ఇంకా సాగదీయకుండా గౌరవప్రదంగా ముగించాలంటే ఆ పది మంది ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయాలి. వెంటనే స్పీకర్ వాటిని ఆమోదించాలి. లేదా వారి సభ్యత్వాలను ఫిరాయింపు చట్టం కింద రద్దు చేయాలి. భారతదేశ చట్టసభల్లో ఫిరాయింపుల చరిత్రలో అత్యున్నత న్యాయస్థానం ఒక అసెంబ్లీ స్పీకర్ కాలాతీత నిర్ణయాధికారంపై ఇంతగా పదే పదే అసహనం వ్యక్తం చేయడం ఇదే తొలిసారి. రేవంత్ రెడ్డి పరిపాలన పట్ల పెల్లుబుకుతున్న ప్రజా వ్యతిరేకత నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి ప్రజల ముందుకు వచ్చి ఉప ఎన్నికల్లో గెలిచే సాహసం చేయలేని దీనస్థితి దాపురించింది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వారిని మరింత నిరాశకు గురిచేశాయి. మరోవైపు నెత్తిపై అనర్హత కత్తి వేలాడుతూనే ఉన్నది. వారి పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి. భవిష్యత్తు అగమ్య గోచరమైన నేపథ్యంలో కొందరు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుకోవడానికి రాయబారాలు నడుపుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి తగిన సమయం అంటే ఎంతకాలం? దానికో పరిమితి, పద్ధతి లేదా? అని సర్వోన్నత న్యాయస్థానం పలుమార్లు ప్రశ్నిస్తున్నా బాధ్యులైన అసెంబ్లీ అధికారులు, వారి తరఫున వాదిస్తున్న దిగ్గజ న్యాయవాదులు రకరకాల సాంకేతిక అభ్యంతరాలను ముందుకుతెచ్చి కాలయాపన చేయడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. శిరస్సు వంచి దేశం నమస్కరించవలసిన అత్యున్నత న్యాయస్థానంతో దోబూచులాడుతున్న వారి జిత్తులమారితనం అవగతమవుతున్నది. ఈ కేసు ద్వారా అత్యున్నత న్యాయస్థానం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, సత్సంప్రదాయాన్ని నెలకొల్పే దిశగా ఒక చారిత్రాత్మకమైన తీర్పునిస్తుందన్న ఆశాభావం ప్రజల్లో ప్రజాస్వామికవాదుల్లో వ్యక్తమవుతున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులుగా పోటీచేసి పార్టీ కార్యకర్తల కష్టంతో ప్రజల ఆమోదంతో గెలిచి వేలికంటించిన నల్ల సిరాచుక్క ఆరకముందే పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, దానం నాగేందర్, ఎం.సంజయ్‌కుమార్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, టి.ప్రకాశ్ గౌడ్, బండ్ల కృష్ణ మోహనరెడ్డి, తెల్లం వెంకట్రావు, కాలె యాదయ్య అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం, కండువాలు కప్పుకోవడం ప్రజలంతా చూశారు. స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారణ వేగం పుంజుకొన్న తరుణంలో న్యాయస్థానం కళ్లు కప్పడం కోసం నేనింకా బీఆర్ఎస్ అని ఒకరు, కప్పింది కాంగ్రెస్ కండువా కాదు దేవాలయ శేష వస్త్రమని మరొకరు, అనుమతి లేకుండానే తన ఫొటోలు కాంగ్రెస్ ఫ్లెక్సీలలో ముద్రిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినదొకరు, ఎక్కడ వీడియోలో దొరికిపోతామోనన్న భయంతో గాంధీభవన్ సీఎల్పీ సమావేశాలకు దూరంగా ఉండేది ఒకరు, ఏకంగా కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి కూడా అంతా ఉత్తిదే అంటున్నది ఇంకొకరు. ప్రభుత్వ సలహాదారునైనా పార్టీ మారలేదని వేరొకరు ఇలా ఒకటా, రెండా? ఫిరాయింపు ఎమ్మెల్యేలు వేయని పిల్లి మొగ్గలు లేవు. గతంలో ఎన్నో పార్టీ ఫిరాయింపులు జరిగాయి. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు వెళ్లినా కండువాలు కప్పుకోలేదు. పదవులు తీసుకోలేదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చట్ట ప్రకారమే టీడీపీ, కాంగ్రెస్ శాసనసభాపక్షాలు బీఆర్ఎస్‌లో విలీనమయ్యాయి. కానీ, ఇంత నిస్సిగ్గుగా ఫిరాయింపు నాటకాలకు తెర తీసిన సందర్భం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 39 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో 26 మంది కాంగ్రెస్‌లో చేరి ఉంటే అది ఫిరాయింపు అయ్యేది కాదు. చట్ట ప్రకారం బీఆర్ఎస్ సభ్యులు కాంగ్రెస్‌లో విలీనమైనట్టుగా భావించేవారు. వివాదానికి ఆస్కారం ఉండేది కాదు. గేట్లు తెరిస్తే అది సాధ్యమేనని కాంగ్రెస్ కాకి లెక్కలు వేసుకున్నది. కానీ అతి కష్టం మీద చేరింది పదిమంది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ బోనులో నిలబడింది. 'బీఆర్ఎస్ పనైపోయింది. మిగిలింది మేమే' అని జబ్బలు చరుచుకుంటున్న కాంగ్రెస్, ప్రకటించిన పథకాలన్నీ తమ రాష్ట్రంలో అమలుపరుస్తున్నామంటూ పక్క రాష్ట్రాలలో ప్రవచనాలు వల్లిస్తున్న కాంగ్రెస్ పది మందితో రాజీనామా చేయించి ఎన్నికలకు పోయి ప్రజల తీర్పు కోరవచ్చు కదా? గెలిచి చూపించి ప్రభుత్వం పట్ల ప్రజామోదానికి అదే నిదర్శనమని ఢంకా బజాయించుకోవచ్చు కదా. ఒకవేళ పదిమందీ ఓడిపోయినా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు. న్యాయస్థానం ముందు తలవంచే పరిస్థితి రాదు. భయమెందుకు? ప్రధానిగా రాజీవ్‌గాంధీ తెచ్చిన పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టానికి ఈ 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అనుగుణంగానే ఉన్నదని ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రకటించగలరా? ఐదేండ్ల కిందట చట్టబద్ధంగానే బీఆర్ఎస్‌లో చేరిన 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనీయనని భీషణ ప్రతిజ్ఞ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు చట్ట విరుద్ధంగా కాంగ్రెస్‌లో చేరిన ఈ 10 మందికి స్వాగత ద్వారాలు ఎలా తెరిచినట్టు? ఫిరాయింపులు మరింత విచ్చలవిడిగా జడలు విప్పకుండా కళ్లెం వేసే శక్తి ఒక న్యాయస్థానాలకే ఉన్నది. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఓడిపోయిన అభ్యర్థి న్యాయస్థానాలను ఆశ్రయిస్తే అవును నిజమే అనే లోపు గెలిచిన అభ్యర్థి పదవీకాలం పూర్తయిన సందర్భాలున్నాయి. అలాగే స్పీకర్ కాలయాపన వల్ల ఫిరాయింపుదారులు పబ్బం గడుపుకొంటున్న సందర్భాలు చూస్తూ ఉన్నాం. స్పీకర్‌కు ఉన్న నిరపేక్షమైన విచక్షణాధికారాలపై మరింత చర్చ జరగాలి. స్పీకర్ నిర్ణయానికి తగిన సమయం కాదు, నిర్ణీత సమయం ఉండాలి. ఈ ద్రవిడ ప్రాణాయామాలు, డొంక తిరుగుడు వ్యవహారాలు వద్దనుకుంటే చట్టసభల సభ్యుడు ఫిరాయించిన రోజే సభ్యత్వం రద్దు కావాలి. అందుకు కేంద్రం చొరవ చూపాలి. ముక్తాయింపు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ టికెట్ ఆశించిన పొన్నాల లక్ష్మయ్యను ఉద్దేశించి నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చాలా పరుషంగా మాట్లాడారు. 'ముసలితనానికి ఇదేం పో యేకాలం. పార్టీ నీకేం తక్కువ చేసింది. సిగ్గుండాలి' అంటూ తిట్టిపోశారు. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన వయోధిక నాయకత్రయాన్ని అట్లాగే తిట్టిపోసి వెనక్కి పంపిస్తే రేవంత్ రెడ్డికి ఎంతో గౌరవం దక్కేది కదా.

## తెలంగాణ గెలువాలె.. మనం నిలువాలె



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఇటీవల జరిగిన భేటీ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ భేటీ సందర్భంగా ఉక్రెయిన్‌ను లొంగదీసుకుని బేషరతుగా యుద్ధ విరమణకు జెలెన్స్కీని ట్రంప్‌తో పాటు అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఒప్పించాలనుకున్నారు. కానీ, శాంతి చర్చలు అంటే యుద్ధం ఆపడం మాత్రమే కాదని జెలెన్స్కీ ఈ సందర్భంగా వారికి స్పష్టం చేశారు. యుద్ధం ఆపడం అంటే తమ హక్కులను కాపాడటమని, తమకు న్యాయం చేయడమని, తమ దేశ ప్రజలు సంతోషంగా ఉండటమని, అలాంటి శాంతిని తాము కోరుకుంటున్నామని ఆయన చెప్పారు. అంతేకాదు, ఆత్మగౌరవాన్ని చంపుకొని శాంతి చర్చలు జరపలేమని తెగేసి చెప్పారు. జెలెన్స్కీ మాటలు విన్న నాకు నాడు తెలంగాణ జరిపిన ఆత్మగౌరవ పోరు స్ఫురణకు వచ్చింది. తెలంగాణ అస్తిత్వంతో పాటు, జాతి ఆత్మగౌరవం కాపాడుకునేందుకు కేసీఆర్ చేసిన ఉద్యమం యాదికి వచ్చింది. అనేక సందర్భాలలో తెలంగాణ ఉద్యమం విడనాడాలని ఆనాటి ఆంధ్ర పాలక వర్గా లు, జెలెన్స్కీని అమెరికా అధ్యక్షుడు ట్రం ప్ తదితరులు బెదిరించినట్టుగా.. కేసీఆర్ పైనా అనేక ఒత్తిళ్లు, బెదిరింపులకు, వెన్నుపోట్లకు పాల్పడినప్పటికీ, అదరక బెదరక మొక్కవోని ధైర్యంతో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి వారందరినీ రాష్ట్రసాధనకై ఏకం చేసి మడమ తిప్పని ప్రజాస్వామిక యుద్ధం చేసి, ఢిల్లీ పాలక వర్గాల మెడలు వంచి తెలంగాణ సాధించిన ఆత్మ గౌరవ పోరాట యోధుడు కేసీఆర్. అయి తే, తెలంగాణ సాధనతోనే తన లక్ష్యం పూర్తయిందని అక్కడితో కేసీఆర్ ఆగిపోలేదు. సాధించిన తెలంగాణను అగ్రపథాన నిలబెట్టాలని సంకల్పించారు. అనుకున్నట్టే నిలబెట్టారు కూడా. తెలంగాణ వాళ్లకు పాలన చేతకాదని ఎవరైతే అవమానించా రో, వారి ముందే తెలంగాణను సగర్వంగా నిలబెట్టారు. ఈ గడ్డ మీద ప్రేమ ఉన్నప్పుడే ఇవన్నీ సాధ్యమవుతాయి. ఇటీవల తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్.. ఏప్రిల్ చివర్లో జరగనున్న పార్టీ రజతోత్సవాలకు సంబంధించి నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం తాత్కాలికమైనదని, తెలంగాణ ప్రగతి, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి శాశ్వతమని.. అదే బీఆర్ఎస్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం మనం అధికారంలో ఉండాలే గాని, పదవుల కోసం, అధికారాన్ని అనుభవించడం కోసం కాదని ఉద్బోధించారు. ముఖ్యంగా తెలంగాణను గెలిపించడం కోసం, తెలంగాణ ప్రజలను విజయతీరాలకు చేర్చడం కోసమే అధికారంలో ఉండాలని ఘంటాపథంగా తేల్చిచెప్పారు. తెలంగాణ ఆషామాషీగా ఏర్పడలేదు. తెలంగాణ ఏర్పాటు వెనుక బలమైన ప్రజా పోరాటం, విద్యార్థి ఉద్యమం, అమరవీరుల త్యాగాలు, ఆత్మ బలిదానాలు, వీటన్నింటి కంటే ముఖ్యంగా అందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన కేసీఆర్ కృషి ఉన్నది. నాడు ఆయన మొండిగా నిలబడకపోయి ఉంటే ఇప్పటికీ తెలంగాణ కల సాకారం అయ్యేది కాదు. అనేక కష్టనష్టాలకోర్చిన తర్వాత స్వరాష్ట్రం ఏర్పడింది. అందుకే పోట్లాడి సాధించుకున్న తెలంగాణను పట్టుదలతో కేసీఆర్ 10 ఏండ్ల పాటు అభివృద్ధి పథంలో నడిపించారు. తెలంగాణ సిద్ధించక ముందే స్వరాష్ట్రంలో సాధించాల్సిన ప్రగతి గురించి కేసీఆర్ మార్గదర్శకాలు రూపొందించారు. 2012లోనే కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు గురించి ప్రస్తావించడమే అందుకు తార్కాణం. గురుకుల విద్యాలయాల విధివిధానాలకు సంబంధించి అప్పట్లో కేసీఆర్ చెప్పిన విషయాలు, ఆయన మదిలోని ఆలోచనలను నేనే స్వయంగా వందల పేజీల వరకు గ్రంథస్తం చేశాను. తెలంగాణ వస్తే పారిశ్రామిక విధానం ఎలా ఉంటుందనే విషయంపై 2011లోనే ఇండియా సీఈవో ఫోరం వాళ్లకు కేసీఆర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ వస్తే పారిశ్రామికంగా ఏ విధంగా ఎదుగుతుందనే విషయమై దేశంలోనే టాప్ కంపెనీల సీఈవోలకు సమగ్రంగా వివరించారు. తద్వారా తెలంగాణ ఏర్పడితే పరిశ్రమలు రావనే అనుమానాలను పటాపంచలు చేశారు. నాడు చెప్పినట్టే అధికారంలోకి వచ్చాక తెలంగాణను అభివృద్ధి చేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన పథకాల వెనుక ఒక లోతైన ఆలోచన, ఆర్ద్రత, ఒక అధ్యయనం, ఒక విజన్ ఉంటాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి, ధూంధాం, బతుకమ్మ, నమస్తే తెలంగాణ, టీ న్యూస్ లాంటి ఐదు పాశుపతాస్త్రాలను కేసీఆర్ తయారు చేసుకున్నారు. నాడు భారత స్వాతంత్ర్యోద్యమంలో చరఖా, ఖాదీని గాంధీజీ ఆయుధాలుగా చేసుకున్నట్టే.. వీటిని కేసీఆర్ ఆయుధాలుగా మలుచుకున్నారు. బతుకమ్మ పండుగను ఉద్యమ పండుగగా, మన అస్తిత్వ చిహ్నంగా మార్చేశారు. తెలంగాణ తల్లిని రూపుదిద్ది పల్లె పల్లెన ప్రతిష్ఠించి ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. ఊరూరా ధూంధాం కార్యక్రమాలు ఏర్పా టు చేసి ప్రజల గుండెల్లో తెలంగాణ ఆకాంక్షను రగిలింపజేశారు. నమస్తే తెలంగాణ, టీ న్యూస్ మధ్యమాల ద్వారా తెలంగాణ వాణిని వినిపించారు. నాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన వీటన్నింటిపై నేడు రేవంత్ రెడ్డి కక్ష కట్టారు. గొంతు నులిమి చంపాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ అస్తిత్వ పతాకగా నిలిచే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేశారు. బతుకమ్మను కనుమరుగు చేయాలనే కుట్రతో కొత్త తెలంగాణ తల్లి చేతుల నుంచి తొలగించేశారు. ఈ నేపథ్యంలో మన అస్తిత్వాన్ని సంస్కృతిని కాపాడుకోవాలంటే రజతోత్సవాల వేదికగా వీటిని పునశ్చరణ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈన కాచి నక్కల పాలైనట్టు.. అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణ.. విధ్వంసకారుడైన రేవంత్‌రెడ్డి చేతిలో పడి ఇబ్బందులు పడుతున్నది. రేవంత్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ అస్తిత్వంపై, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై, ఆత్మాభిమానంపై, చిహ్నాలపై దాడి చేస్తున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో 10 ఏండ్ల పాటు కడుపున పెట్టుకొని, కష్టనష్టాలకోర్చి సాధించుకున్న ప్రగతిని వెనక్కి నెడుతున్నారు. ఆకాశమే హద్దుగా నింగిలోకి దూసుకెళ్తున్న అభివృద్ధిని రేవంత్‌రెడ్డి అధఃపాతాళంలోకి తొ క్కుతున్నారు. మతిభ్రమించి కేసీఆర్‌ను నిందిస్తున్నారు. గురుకులాలు నెలకొల్పి పేదింటి బిడ్డల భవిష్యత్తును హిమాలయ శిఖరాలకు చేర్చిన కేసీఆర్ పై మంచి, మానవత్వం మరిచిన రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగకుతున్నారు. పారిశ్రామికీకరణ ద్వారా తె లంగాణను తీర్చిదిద్ది లక్షల మంది యువతకు ఉపాధి చూపిన కేసీఆర్ గురించి నోటికొచ్చినట్టు వాగుతున్నారు. ఈ ప్రాంతం పడ్డ కష్టాలను, ఈ గడ్డపై మమకారంతో కేసీఆర్ చేసిన కృషిని తలచుకోవాల్సిన సమయం ఇది. రేవంత్‌రెడ్డి చేతిలో ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకునేందుకు మరో పోరాటానికి సమాజాన్ని సమాయత్తపర్చే అవసరమున్నది. అందుకు సరైన వేదిక రజతోత్సవాలు. తెలంగాణ విజయాల వెనుక ఉన్న కృషి, ఆర్ద్రత, విజన్, ఆలోచనలను రజతోత్సవాల వేదికగా తెలంగాణ సమాజానికి చెప్పుకోవాల్సిన అవసరం ఉన్నది. ప్రజల పోరాటం, తెలంగాణ కోసం పడ్డ కష్టనష్టాలు, అందర్నీ సమీకృతం చేసిన కేసీఆర్ కృషి, రాష్ట్రం సాధించాక జరిగిన అభివృద్ధి, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు తదితర అంశాలకు రజతోత్సవాలు ప్రతిబింబం కావాల్సిన అవసరం ఉన్నది. పరాయి పాలకుల చెర నుంచి తెలంగాణ తల్లిని రక్షించేందుకు కేసీఆర్ సలిపిన పోరాటాన్ని రజతోత్సవాల వేదికగా యాది చేసుకోవాలి. రేవంత్‌రెడ్డి పాలనలో కూలిపోతున్న మన తెలంగాణ కలల సౌధాన్ని అక్కడి నుంచే మళ్లీ నిర్మించుకోవాలి. తెలంగాణను మళ్లీ గెలిపించుకొని, మనమూ గెలవాలి.



## వీసా కావాలంటే సోషల్ మీడియా వివరాలు వెల్లడించాల్సిందే

### అమెరికా కొత్త నిబంధన

అమెరికా వీసా, గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే భారతీయులు ఇమ్మిగ్రేషన్ దరఖాస్తులతోపాటు తమ సోషల్ మీడియా ఖాతాల సమాచారాన్ని కూడా ఇప్పుడు అందచేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్(డీహెచ్‌ఎస్) మార్చి 5న ఓ నోటీసులో వెల్లడించింది. గ్రీన్ కార్డులు, పౌరసత్వం, ఇతర ప్రయోజనాలు కోరుతూ దరఖాస్తు చేసుకునే భారతీయులు సహా ఏటా 35 లక్షల మందికిపైగా విదేశీయుల నుంచి ఈ సమాచారాన్ని కోరనున్నట్టు డీహెచ్‌ఎస్ ప్రకటించింది. ఇమ్మిగ్రేషన్ స్క్రీనింగ్‌ను కట్టుదిట్టం చేయాలన్న ఉద్దేశంతో ఈ ఏడాది జనవరిలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన 14161 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భాగంగా ఈ ప్రతిపాదన ఉంది. కొత్త నిబంధన మేరకు దరఖాస్తుదారులు తొమ్మిది ప్రధాన ఇమ్మిగ్రేషన్ ఫారాలలో తమ సోషల్ మీడియా ఖాతాల వివరాలను అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌కు అందచేయవలసి ఉంటుంది. పాస్‌వర్డ్ తెలియచేయవలసిన అవసరం లేదు. ఈ సమాచారాన్ని దరఖాస్తుల గుర్తింపును తనిఖీ చేసేందుకు, జాతీయ భద్రతా ముప్పులను అంచనా వేసేందుకు ఉపయోగిస్తారు. భారతీయ ఇమ్మిగ్రెంట్లు ముఖ్యంగా స్టెమ్ ప్రొఫెషనల్స్, హెచ్-1బీ ఆశావహులు, ఈబీ-5 పెట్టుబడిదారులకు ఈ కొత్త నిబంధనతో నిఘా మరింత అధికమవుతుంది. సాధారణ ఆన్‌లైన్ సంభాషణలు కూడా సమీక్షకు గురవుతాయని ఇమ్మిగ్రేషన్ నిపుణులు హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో వ్యక్తుల ప్రవర్తనపై నిఘా ఉంటుందని, పోస్టులు, కామెంట్లు, చాటింగ్‌లపై సమీక్ష ఉండే అవకాశం ఉందని వారు తెలిపారు.

## పసిడి రుణాలకు కళ్లెం.. నిబంధనలను
# కఠినతరం చేయనున్న రిజర్వుబ్యాంక్!



పసిడి రుణాలకు కళ్లెం వేయడానికి రిజర్వుబ్యాంక్ సిద్ధమవుతున్నది. ఇబ్బడిముబ్బడిగా తీసుకుంటున్న గోల్డ్ లోన్లకు చెక్ పెట్టడానికి త్వరలో కఠిన నిబంధనలను అమలులేకి తేవాలని చూస్తున్నది. ఇందుకు సంబంధించి బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవల సంస్థలు జారీ చేస్తున్న గోల్డ్ లోన్లపై నిఘా పెట్టాలని సూచించింది. గోల్డ్ లోన్ తీసుకున్నవారు ఈ నిధులను దేనికి వినియోగిస్తున్నారు.. అసలు బంగారం వారిదేనన్న దానిపై పూర్తి వివరాలు సేకరించాలని బ్యాంకులకు సూచించింది. గడిచిన ఆరు నెలల్లో దేశవ్యాప్తంగా బంగారం తాకట్టుపై రుణాలు 50 శాతానికి పైగా పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసిన సెంట్రల్ బ్యాంక్.. దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం వల్లనే రుణాలు అత్యధికంగా తీసుకుంటున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తీసుకున్న రుణాలు వారు దేనికి వినియోగిస్తున్నారన్న విషయంపై మానిటర్ చేయాలని సూచించింది. రుణాలు తీసుకున్నవారి కుటుంబ వివరాలు, పసిడి వారిదేనా లేకపోతే ఇతరవారు వీరిపై తీసుకుంటున్నారా అనేదానిపై సమాచారం సేకరించాలని పేర్కొంది. ఇటీవలకాలంలో తమవద్ద ఉన్న బంగారాన్ని వేరేవారి పేరుమీద తీసుకొని ఇతర పెట్టుబడులు పెడుతున్నారనే సమాచారం ఆధారంగా ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. ఒకవేళ తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించనియెడల ఈ బంగారాన్ని వేలం వేసే అవకాశం ఉంటుంది.

**ఆరు నెలల్లో 50 శాతం వృద్ధి....**

పసిడి తాకట్టుపై రుణాలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పెరగడంతో సెంట్రల్ బ్యాంక్ ఆందోళన వ్యక్తంచేసింది. గతేడాది సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు పసిడి రుణాలు 50 శాతం పెరిగాయి. పసిడి వినిమయంలో రెండో అతిపెద్ద దేశమైన భారత్‌లో గోల్డ్ లోన్లకు అత్యధిక మంది ఆకర్షితులవుతున్నారు. గతేడాది సెప్టెంబర్‌లో ఎన్‌బీఎఫ్‌సీల గోల్డ్ లోన్లపై పరిమితులు విధించిన విషయం తెలిసిందే. గడిచిన 12 నుంచి 16 నెలల మధ్యకాలంలో నాన్-బ్యాంకింగ్ సంస్థలు జారీ చేసిన గోల్డ్ లోన్లపై ఆర్బీఐ ఆడిటింగ్ నిర్వహించగా, దీంట్లో ఎన్నో అనుమానాలు తలెత్తాయని, తీసుకున్నవారిలో సగానికి పైగా మంది వేరే అవసరాలకు వినియోగించారనే అనుమానం వ్యక్తంచేసింది.

# మహిళలకు ఎస్బీఐ చౌక రుణాలు

## 'నారీ శక్తి' డెబిట్ కార్డు పరిచయం



ఔత్సాహిక మహిళా వ్యాపార, పారిశ్రామికవేత్తలకు తక్కువ వడ్డీరేటుకే పూచీకత్తు లేకుండా రుణాలు మంజూరు చేస్తామని శుక్రవారం ఎస్బీఐ ప్రకటించింది. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కావడంతో 'అస్మిత' పేరిట ఈ ప్రత్యేక లోన్లకు ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం శ్రీకారం చుట్టింది. బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి మాట్లాడుతూ.. మహిళల ఆధ్వర్యంలో నడిచే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలకు వేగంగా, సులభంగా ఈ రుణాలను అందజేస్తామన్నారు. ఇదిలావుంటే 'నారీ శక్తి' ప్లాటినమ్ రూపే డెబిట్ కార్డునూ ఎస్బీఐ ఈ సందర్భంగా తీసుకొచ్చింది.

**బీవోబీ నయా అకౌంట్స్...**

ప్రవాస భారతీయ మహిళల కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా శుక్రవారం 'బోవోబీ గ్లోబల్ వుమెన్ ఎన్ఆర్ఈ, ఎన్ఆర్వో సేవింగ్స్ అకౌంట్'ను అందుబాటులోకి తెచ్చింది. గృహ, వాహన రుణాలపై చౌక వడ్డీ, తక్కువ ప్రాసెసింగ్ చార్జీలు, లాకర్ అద్దెపై 100 శాతం రాయితీ, ఎయిర్‌పోర్టుల్లో ఉచితంగా దేశీయ, అంతర్జాతీయ లాంజ్ సౌకర్యం పొందేలా కస్టమైజ్డ్ డెబిట్ కార్డు వంటి ప్రయోజనాలు ఈ ఖాతాదారులకుంటాయి.

# ఐఐటీ హైదరాబాద్‌తో కోలిండియా జట్టు



పర్యావరణహిత, ఉద్గార రహిత బొగ్గు, ఇంధనాలపై పరిశోధనలకోసం ఐఐటీ హైదరాబాద్‌తో కోల్ ఇండియా కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రూ.98 కోట్ల గ్రాంట్‌తో సెంటర్ ఆఫ్ క్లీన్ కోల్ ఎనర్జీ అండ్ నెట్ జీరో(క్లీన్జ్) సంస్థను ఐఐటీహెచ్‌లో నెలకొల్పేందుకు ఇరు సంస్థలు జట్టుకట్టాయి. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర బొగ్గుశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి సమక్షంలో కోలిండియా సీఎండీ పీఎం ప్రసాద్, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర బీఎస్ మూర్తిలు పరస్పర ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

**ఖర్చు తగ్గాలి: సింగరేణి సీఎండీ...**

బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే సంక్షేమం సాధ్యమని, ఉద్యోగుల పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిన అవసరముందని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణిభవన్‌లో 38వ స్ట్రక్చర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సింగరేణి బొగ్గు విక్రయ ధరలు కోల్ ఇండియా, విదేశీ బొగ్గు కన్నా అధికంగా ఉన్నాయని, దీంతో ఈ బొగ్గుకు డిమాండ్ క్రమంగా పడిపోతున్నదని, ఇది ఆందోళనకరమన్నారు.

## ట్రేడ్ వార్‌తో రెండ్రోజుల లాభాలకు
# బ్రేక్ ఫ్లాట్‌గా ముగిసిన ఈక్విటీ మార్కెట్‌లు

వివిధ దేశాలపై అమెరికా టారిఫ్‌లతో అంతర్జాతీయంగా భారీ స్థాయిలో అనిశ్చితి కొనసాగుతుండటంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీన పడింది. ఫలితంగా దేశీయ స్టాక్ మార్కెట్లలో శుక్రవారం ప్రారంభ లాభాలు ఆవిరయ్యాయి. ఈక్విటీ మార్కెట్లలో వరుసగా రెండు రోజుల లాభాలకు బ్రేక్ పడింది. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 7.51 పాయింట్ల పతనంతో 74,332.58 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో మిడ్ సెషన్‌లో 246.34 పాయింట్లు లాభ పడి 74,586.43 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లింది. మరోవైపు, ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 7.80 పాయింట్లు వృద్ధి చెంది 22,552.50 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో నిఫ్టీ 89 పాయింట్ల వృద్ధితో 22,633.80 పాయింట్ల గరిష్ట స్థాయికి చేరుకుంది. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్‌లో జొమాటో, ఇండస్ఇండ్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టైటాన్, పవర్ గ్రిడ్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), టెక్ మహీంద్రా, ఐటీసీ తదితర స్టాక్స్ లాభ పడ్డాయి. మరోవైపు, రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్ తదితర స్టాక్స్ నష్టాలతో ముగిశాయి. ఏషియన్ మార్కెట్‌లలో టోక్యో, షాంఘై, హాంకాంగ్, సియోల్ మార్కెట్లు, యూరోపియన్ మార్కెట్‌లు నష్టాలతో స్థిర పడ్డాయి. వాల్ స్ట్రీట్ గురువారం నష్టాలతో ముగిసింది. దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి గురువారం వరకూ విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ. 2,377.32 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. మరోవైపు దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.1,617.80 కోట్ల విలువైన షేర్లు కొనుగోలు చేశారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.32 శాతం వృద్ధి చెంది 70.38 డాలర్లు పలికింది.

# కొలువుల కుంపటి ఉద్యోగుల ఉసురు తీసేలా అమెరికా అధ్యక్షుడి పోకడ







| సుంకాలతో ఇబ్బందులు | ప్రభావిత రంగాలు | ఉపశమనం ఎలా? |
|---|---|---|
| భారంగా ఎగుమతుల ఖర్చులు | రత్నాలు, ఆభరణాలు | తయారీకి ప్రభుత్వ ప్రోత్సాహకాలు |
| పడిపోనున్న మార్కెట్ వాటా | ఫార్మా ఇండస్ట్రీ | పరిశ్రమలకు పన్ను మినహాయింపులు |
| తయారీ రంగం కుదేలు | ఉక్కు, అల్యూమినియం | సులభంగా రుణ లభ్యత |
| ఉద్యోగుల తొలగింపులు | టెక్స్‌టైల్స్ పరిశ్రమ | విదేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు |
| ఆర్థిక వ్యవస్థలో మందగమనం | ఎలక్ట్రానిక్స్ | వినియోగదారుల కొనుగోలు శక్తి బలోపేతం |

## అన్ని రంగాలకూ ట్రంప్ సుంకాల సెగ ఆందోళనలో ఉద్యోగుల భవిష్యత్తు

అమెరికా అధ్యక్షుడి పోకడ.. ఆయా దేశాల్లో పెద్ద ఎత్తునే ఉద్యోగుల ఉసురు తీసేలా ఉన్నది. ఆ జాబితాలో భారత్ కూడా కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తున్న అంశం. అవును.. ఇప్పటికే ద్రవ్యోల్బణం, తయారీసహా కీలక రంగాల్లో నిస్తేజం, జీడీపీ వృద్ధిరేటు మందగమనం, అధిక వడ్డీరేట్ల వంటి సమస్యలతో సతమతమవుతున్న దేశీయ వ్యాపార, పారిశ్రామిక రంగాన్ని ఇప్పుడు అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికలు భయపెడుతున్నాయి. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై సుంకాలుంటాయంటున్న ట్రంప్ ప్రకటనలు నిజమైతే.. ఇండస్ట్రీ కుదేలవడం ఖాయమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. ముఖ్యంగా భారతీయ తయారీ, ఎగుమతుల రంగాలకు గట్టి ఎదురుదెబ్బేనంటున్నారు.

**ఇదీ సంగతి..**

'ఈ ఇంటికి ఆ ఇల్లు ఎంత దూరమో.. ఆ ఇంటికి ఈ ఇల్లూ అంతే దూరం' అంటున్నారు యూఎస్ బాస్ ట్రంప్. దీంతో ఆయా రంగాల్లో ఇప్పుడు అమెరికా వస్తూత్పత్తులపై భారత్ విధిస్తున్న సుంకాలకు తగ్గట్టుగా భారతీయ వస్తూత్పత్తులపై అమెరికా సుంకాలను వేయనున్నది. భారతీయ రత్నాలు, ఆభరణాల పరిశ్రమ విషయానికే వస్తే.. ట్రంప్ సుంకాల ప్రభావం దీనిపై భారీగానే ఉండే వీలున్నది. ప్రస్తుతం భారతీయ నగలకు అమెరికాలో మంచి డిమాండ్ ఉన్నది. దీంతో అక్కడికి మన ఎగుమతులు భారీగానే జరుగుతున్నాయి. అయితే సుంకాలు పెంచితే వీటి ధరలు అమాంతం పెరిగిపోతాయి. దాంతో వ్యాపారాలకు దెబ్బే. అమెరికా నుంచి భారత్‌కు వస్తున్న జ్యుయెల్లరీపై వాటి విలువలో కేంద్ర ప్రభుత్వం 20 శాతాన్ని సుంకాలుగా వసూలు చేస్తున్నది. కానీ భారత్ నుంచి అమెరికాకు చేరుతున్న నగలపై అక్కడ పడుతున్నది గరిష్ఠంగా 5.5-7 శాతమే. ఇక సానబెట్టిన వజ్రాలపై ఇక్కడ 5 శాతం సుంకం పడితే.. అమెరికాలో ఏమీ లేదు. ఈ లెక్కన ట్రంప్ హెచ్చరించినట్టుగా సుంకాలు పడితే జెమ్స్ అండ్ జ్యుయెల్లరీ ఇండస్ట్రీ కుదేలైనట్టే. దేశంలో 2 లక్షలకుపైగా జనాభా ఈ రంగం ద్వారా ఉపాధి పొందుతున్నది. వీరిలో మహిళలే ఎక్కువ. ఇప్పుడు టారిఫ్‌ల సెగ వీరందరికీ తగులుతున్నట్టే. ఇలాగే అనేక రంగాల పరిస్థితి నెలకొన్నది.

**ఐటీ రంగానికీ తిప్పలే...**

భారతీయ ఐటీ రంగానికున్న ప్రధాన మార్కెట్లలో అమెరికా ఒకటి. అయితే తొలిసారి అగ్రరాజ్య అధ్యక్షుడైనప్పుడే దేశీయ ఐటీ రంగాన్ని ట్రంప్ తీవ్రంగా దెబ్బతీశారు. వీసా నిబంధనలు కఠినతరం, ప్రాజెక్టుల్ని దూరం చేయడం, అమెరికాలో అమెరికన్లతోనే పనిచేయించాలనడం వంటివి ఇండియన్ ఐటీ ఇండస్ట్రీకి ఇబ్బందుల్ని తెచ్చిపెట్టాయి. ఇక్కడి ఐటీ ఉద్యోగ నియామకాలనూ ప్రభావితం చేశాయి. అమెరికాలోనూ భారతీయులకు ఉద్యోగాలు తగ్గిపోయాయి. మళ్లీ ఇప్పుడు ట్రంప్ రావడంతో ఐటీ రంగంలోనూ ప్రకంపనలు మొదలవుతున్నాయి. ఇప్పటికే ఏఐ దెబ్బకు రిక్రూట్‌మెంట్లు మందగించిన విషయం తెలిసిందే. మొత్తానికి ట్రంప్.. ప్రధాని మోదీకి మధ్య సత్సంబంధాలే ఉన్నప్పటికీ.. దేశ ప్రయోజనాలే ముందు అంటున్నారు ట్రంప్. నిజానికి అమెరికా మోటర్‌సైకిళ్లు, విస్కీలపై 20 నుంచి 50 శాతం మేర సుంకాలను కేంద్రం తగ్గించింది. మరికొన్నింటిపైనా సమీక్ష జరుపుతున్నది. మరోవైపు వాణిజ్య మంత్రి గోయల్ అమెరికాలో చర్చల కోసం వెళ్లారు. ఇవన్నీ ఏ మేరకు ఫలిస్తాయో చూడాల్సిందే.

**జాబ్ మార్కెట్ మటాష్!**

ఇటీవలికాలంలో జాబ్‌మార్కెట్ అల్లకల్లోలంగానే తయారైంది. కృత్రిమ మేధస్సు (ఏఐ) దెబ్బకు ఉద్యోగావకాశాలు భారీగానే కోల్పోవాల్సి వస్తున్నది. దీనికితోడు దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులతో కంపెనీల ఆదాయాలు, లాభాలు తగ్గుముఖం పట్టాయి. ఫలితంగా కొత్త నియామకాలు అంతంతమాత్రంగానే తయారయ్యాయి. ఈ నేపథ్యంలో అమెరికా సుంకాలను పెంచితే.. ఆ ప్రభావం అక్కడి మార్కెట్‌లో మన వస్తువులకున్న డిమాండ్‌ను తప్పక ప్రభావితం చేయగలదు. ఇదే జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి ఎగుమతులు పడిపోయి.. ఉత్పత్తి మందగిస్తుంది. దాంతో అంతిమంగా నష్టపోయేది ఉద్యోగులేనన్నది మార్కెట్ నిపుణుల విశ్లేషణ. నిజానికి కరోనా ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే మార్కెట్ కోలుకుంటున్నది. ఈ సమయంలో ట్రంప్ సుంకాల పిడుగు అంగట్లో గట్టిగానే అలజడులను సృష్టిస్తున్నదని చెప్పవచ్చు.

**టారిఫ్‌ల దెబ్బకు వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో అమెరికాకు భారతీయ ఎగుమతులు 2 నుంచి 7 బిలియన్ డాలర్ల మేర పడిపోయే అవకాశం ఉందంటున్న ఇండియా రేటింగ్స్.**

**ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్-డిసెంబర్‌లో అమెరికాకు భారత ఎగుమతులు గతంతో పోల్చితే 5.57 శాతం పెరిగి 59.93 బిలియన్ డాలర్లుగా నమోదు. అమెరికా నుంచి దిగుమతులు కూడా 1.91 శాతం పెరిగి 33.4 బిలియన్ డాలర్లకు చేరిక.**

**అమెరికా పెంచే సుంకాలతో భారత జీడీపీ వృద్ధిరేటు 5 నుంచి 10 బేసిస్ పాయింట్లు క్షీణించే వీలుందంటున్న ఇండియా రేటింగ్స్ ప్రధాన ఆర్థికవేత్త దేవేంద్ర కుమార్ పంత్.**

# ఔషధానికి ట్రంప్ సుస్తీ

## భారతీయ ఫార్మాకు అమెరికా టారిఫ్ భయాలు పరిశ్రమపై రూ.లక్ష కోట్లదాకా ప్రభావం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి కాలుదువ్వుతుండటం.. ఇప్పుడు భారత్‌సహా అన్ని దేశాల్లో గుబులు పుట్టిస్తున్నది. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌పై ఆధారపడ్డ భారతీయ ఔషధ పరిశ్రమకు పెద్ద దెబ్బేనన్న అభిప్రాయాలు రోజురోజుకూ పెరుగుతుండటం గమనార్హం. సుంకాలు పెంచితే లక్ష కోట్ల రూపాయలపైనే దేశీయ ఫార్మా ఇండస్ట్రీ ప్రభావితం కావచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయిప్పుడు. తొలి దశలో 25 శాతం చొప్పున భారతీయ ఫార్మా దిగుమతులపై ట్రంప్ సర్కారు సుంకాలు వేయవచ్చని తెలుస్తున్నది. క్రమేణా దీన్ని పెంచుతూపోయే వీలున్నట్టు సమాచారం.

**మేకిన్ అమెరికా..**

అమెరికాలో మళ్లీ తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి, అక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచడానికి దేశంలోకి వస్తున్న విదేశీ వస్తువులపై దిగుమతి సుంకాలను పెంచడమే మార్గమని ట్రంప్ భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆటో, సెమీకండక్టర్స్‌తోపాటు ఫార్మా దిగుమతులపైనా హై టారిఫ్‌లను పరిశీలిస్తున్నట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తున్నది. అమెరికాలో తయారు చేయండి.. లేకపోతే అధిక టారిఫ్‌లను ఎదుర్కోవాల్సి వస్తుందని ఇప్పటికే ఆయా కంపెనీలకు ట్రంప్ సర్కారు తేల్చిచెప్పినట్టు కూడా తెలియవస్తున్నది. ఇక ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఫార్మా ఉత్పత్తులపై అమెరికా ఎలాంటి సుంకాలు వేయడం లేదు. కానీ అమెరికా నుంచి దిగుమతి అవుతున్న ఔషధాలపై భారత్ 10 శాతం సుంకాలను వేస్తున్నది. ఇది కూడా ట్రంప్ ఆగ్రహానికి దారితీస్తున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**మన ఫార్మాతో లాభమే..**

అమెరికాకు భారతీయ ఫార్మా దిగుమతులతో లాభమే ఎక్కువగా జరుగుతున్నది. అగ్రరాజ్య ఆరోగ్య సంరక్షణ రంగాన్ని 2022లో దాదాపు 408 బిలియన్ డాలర్ల మేర చౌక జనరిక్ ఔషధాలు ఆదుకున్నాయి. ఇవన్నీ భారత్, చైనా నుంచి వస్తున్నవే. దీంతో ఇప్పుడు వీటిపై సుంకాలు వేస్తే అమెరికా ప్రజలపైనే భారం మోపినట్టు అవుతుందన్న వాదనలూ తెరపైకి వస్తున్నాయి. దీంతో ఇప్పటికైతే ఫార్మా ఇండస్ట్రీకి సుంకాల నుంచి మినహాయింపు దక్కే అవకాశాలూ లేకపోలేదని అంటున్నారు. ప్రధానంగా భారతీయ ఔషధ కంపెనీలు తక్కువ లాభాలకే అమెరికా మార్కెట్‌లో తమ మందులను విక్రయిస్తున్నాయని మార్కెట్ నిపుణులూ గుర్తుచేస్తున్నారు.




**ఏటా రూ.లక్షల కోట్లలో నష్టం?**

ట్రంప్ హెచ్చరిస్తున్నట్టుగా ఏప్రిల్ 2 నుంచి అమెరికాకు ఎగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తే.. ఏటా లక్షల కోట్ల రూపాయల్లో నష్టం వాటిల్లుతుందని అంచనా. రసాయనాలు, లోహ వస్తువులు, నగలు, ఆటోమొబైల్స్, ఔషధాలు, వ్యవసాయం-ఆహారోత్పత్తి రంగాల కంపెనీలకు ఈ సుంకాల సెగ అధికంగా తగలనున్నది. అమెరికాకు భారత్ నుంచి వ్యవసాయ ఉత్పత్తులు పెద్ద ఎత్తున ఎగుమతి అవుతున్నాయి. 2021-22లో 5.7 బిలియన్ డాలర్ల మేర జరిగాయి. ఈ క్రమంలో భారతీయ అగ్రీ ఎక్స్‌పోర్ట్స్‌పై 100 శాతం సుంకాలకు వీలున్నట్టు చెప్తున్నారు. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులకూ ఇబ్బందేనంటున్నారు. ఈ ఏడాదికి ఐఫోన్ల ఎగుమతి భారత్ నుంచి అమెరికాకు 8 బిలియన్ డాలర్ల వరకు ఉండొచ్చని అంచనా. దీంతో వీటిపై ట్రంప్ సుంకాల ప్రభావం పడనున్నది. అలాగే ఆభరణాలు, విలువైన రత్నాల ఎగుమతులు 7.6 బిలియన్ డాలర్లదాకా, యంత్ర పరికరాల ఎగుమతులు 6.1 బిలియన్ డాలర్ల వరకు ప్రభావితం కావచ్చని వినిపిస్తున్నది. 2023-24లో అమెరికాకు భారతీయ ఎగుమతులు 77.51 బిలియన్ డాలర్లుగా.. అమెరికా నుంచి దిగుమతులు 42.2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

**ఇదీ సంగతి..**

గత ఏడాది అమెరికాకు భారత వ్యాపార ఎగుమతులు సుమారు 74 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ముత్యాలు, రత్నాలు, ఆభరణాల వాటానే 8.5 బిలియన్ డాలర్లు. ఔషధాల వాటా మరో 8 బిలియన్ డాలర్లుండగా, పెట్రోకెమికల్స్ ఎగుమతులు దాదాపు 4 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక 2023లో అమెరికా నుంచి భారత్‌కు దిగుమతైన వస్తూత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం సగటున సుమారు 11 శాతం సుంకాలను వేసింది. భారత్ నుంచి అమెరికాకు దిగుమతైన వాటిపై అక్కడి ప్రభుత్వం వేసిన సుంకాలతో పోల్చితే ఇది దాదాపు 8.2 శాతం అధికం. మోటర్‌సైకిళ్లు, యాపిల్స్, క్రాన్‌బెర్రీస్, బాదాం, చిక్‌పీస్, వ్యాధి నిర్ధారణ వైద్య పరికరాల వంటి భారత్‌కు వస్తున్న కొన్ని ప్రధాన అమెరికా ఉత్పత్తులపై రెండంకెల స్థాయిలో దిగుమతి సుంకాలను మోదీ సర్కారు మోపుతున్నది. నిజానికి అంతకుముందు ఇంకా ఎక్కువే ఉండేవి. బడ్జెట్‌లో తగ్గించినప్పటికీ మోటర్‌సైకిళ్లపై 30 శాతం, బాదాంపై 42-120 శాతం, యాపిల్స్‌పై 50 శాతం, డయాగ్నోస్టిక్ పరికరాలపై 35 శాతం సుంకాలు వర్తిస్తున్నాయి. అయితే ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్ దేశాల నుంచి వస్తున్న దిగుమతుల కంటే అమెరికా నుంచి వస్తున్న దిగుమతులపైనే సుంకాలు ఎక్కువగా ఉంటున్నాయి. మినరల్స్‌పై సగటున 9.2 శాతం, పాదరక్షలపై 26.1 శాతం, టెక్స్‌టైల్స్‌పై 24.8 శాతం సుంకాలు పడుతున్నాయి. ఈ తీరే ఇప్పుడు ట్రంప్ ఆగ్రహానికి కారణమవుతున్నది. ఈ క్రమంలోనే తమపై ఎంత సుంకం వేస్తే.. అంతే సుంకం తిరిగి వేస్తామని తెగేసి చెప్తున్నారు. వచ్చే నెల 2 నుంచి టారిఫ్‌లుంటాయని ప్రకటించారు. ఫలితంగా భారత్‌పై ఇప్పుడు ఒత్తిడి పెరుగుతున్నది. వీలున్నంత వరకు ఆయా అమెరికా వస్తూత్పత్తులపై దిగుమతి సుంకాలకు కోత పెట్టింది. మరికొన్నింటిని సమీక్షిస్తున్నది. అమెరికా టారిఫ్‌ల పెంపు భారతీయ జనరిక్ ఔషధాల తయారీ సంస్థలను పెద్ద ఎత్తున ప్రభావితం చేయగలదు. అయితే అమెరికా అవసరాల దృష్ట్యా ఫార్మాస్యూటికల్స్, జనరిక్ డ్రగ్స్‌పై ఈ సుంకాల నుంచి మినహాయింపు లభించగలదని ఆశిస్తున్నాను. అలాకాకపోతే అమెరికాలో తయారీపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

**వినితా గుప్తా, లుపిన్ ఫార్మా సీఈవో**

అమెరికా టారిఫ్‌లను పెంచితే భారతీయ ఎగుమతులకు తప్పక విఘాతం కలుగుతుంది. అందుకే ఏప్రిల్‌లోగా అమెరికా సర్కారును భారత ప్రభుత్వం మెప్పించగలగాలి. అప్పుడే సుంకాల పెంపు ప్రభావం నుంచి బయటపడగలం. ఇక సుంకాల పెంపు ఎంత? అనేది ప్రస్తుతం అమెరికా వస్తూత్పత్తులపై భారత్ విధిస్తున్నదానిపైనే ఆధారపడి ఉంటుంది.

**అజయ్ శ్రీవాత్సవ, జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు**

ప్రపంచవ్యాప్తంగా జనరిక్ ఔషధాల సరఫరాలో భారతే అగ్రగామి. ఎగుమతులపరంగా మూడో స్థానం. మొత్తం అవసరాల్లో దాదాపు 20 శాతం భారత్ నుంచే తీరుతున్నది. సుమారు 200 దేశాలకు భారతీయ ఔషధ ఎగుమతులు జరుగుతున్నాయి.

అమెరికా ప్రజలకు సరసమైన ధరలకే నాణ్యమైన ఔషధాలు అందడంలో భారతీయ ఫార్మా కంపెనీలది కీలకపాత్ర. అమెరికాలో లభించే జనరిక్ ఔషధాల్లో దాదాపు 70 శాతం దిగుమతి అయినవే. ఇందులో సుమారు 50 శాతం భారత్ నుంచి వచ్చినవే.

సిప్లా, లుపిన్, సన్ ఫార్మా వంటి సంస్థలతో పోల్చితే జనరిక్ ఔషధాలను భారీగా ఉత్పత్తి చేస్తున్న జైడస్, అరబిందో, డాక్టర్ రెడ్డీస్ తదితర కంపెనీలపైనే అమెరికా టారిఫ్ పెంపు ప్రభావం ఎక్కువగా ఉంటుందన్న అంచనాలున్నాయి.

అమెరికా ఆరోగ్య సంరక్షణ రంగం వ్యయభారాన్ని 2022లో 219 బిలియన్ డాలర్లు తగ్గించిన భారతీయ ఫార్మా ఇండస్ట్రీ. 2022-23లో అమెరికాలోని హైపర్‌టెన్షన్ రోగుల చికిత్సకు వాడిన జనరిక్ ఔషధాల్లో 60 శాతం భారత్‌వే. దీనివల్ల అక్కడ 25.3 బిలియన్ డాలర్లు ఆదా అయ్యింది.

అమెరికాకు భారత్ నుంచి 9 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అవుతున్నాయి. భారత్ చేసుకుంటున్న దిగుమతులతో పోల్చితే ఇది 10 రెట్లు అధికం.

ట్రంప్ సర్కారు టారిఫ్‌లను పెంచడం ఖాయమని ఫార్మా కంపెనీలు భావిస్తే.. అమెరికా మార్కెట్ నుంచి ఐరోపా, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్ల వైపునకు వెళ్లడమే ఉత్తమమని ఔషధ రంగ నిపుణులు చెప్తున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com